


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక




Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ 02 సోమవారం జూన్,2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 258
Navabhoomi daily fallows..
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur

## తెలంగాణ ఆతిథ్యానికి రుణపడి ఉంటా

- ప్రభాస్ బాహుబలి మూవీకి రివ్యూస్తా
- తెలంగాణలో కూడా సోషల్ సర్వీసు చేస్తా
- టూరిజాన్ని ప్రమోట్ చేయడం ఆనందాన్నిచ్చింది
- మిస్ వరల్డ్ ఓపల్ సుచాత చువాంగ్‌శ్రీ పోటీలలో మెరిసిన చిరంజీవి, రానా, నమ్రత

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణలో ఆతిథ్యానికి రుణపడి ఉంటానని మిస్ వరల్డ్ ఓపల్ సుచాత చువాంగ్‌శ్రీ పేర్కొన్నారు. హైదరాబాద్ వేదికగా జరిగిన మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని హైదరాబాద్ హైటెక్స్ వేదికగా శనివారం జరిగిన పోటీల్లో థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత చువాంగ్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. 72వ మిస్ వరల్డ్ గెలిచిన ఈ థాయ్ సుందరి మాట్లాడుతూ.. ఈ విజయం తనకు ఎంతో సంతోషం కలిగించిందని చెప్పింది. బ్యూటీ విత్ పర్పస్‌ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొంది. తెలంగాణలో సోషల్ సర్వీస్ చేయనున్నట్లు పేర్కొంది. మిస్ వరల్డ్ కిరీటం అందుకునే సమయంలో భావోద్వేగానికి గురయ్యానని.. అదే సమయంలో షాక్‌కు గురయ్యానని చెప్పింది. పోటీల్లో తాను మాత్రమే విజేతను కానని.. పోటీదారులంతా తన దృష్టిలో విజేతలేనని చెప్పింది. ఇక్కడ మొదలైన తన ప్రయాణం చాలా అద్భుతమని.. ఈ జర్నీలో చాలా విషయాలు నేర్చుకున్నానని చెప్పింది. తెలంగాణ ప్రజలు గౌరవ ఆతిథ్యం ఇచ్చారని.. వారిని మరిచిపోలేనని చెప్పింది. తెలంగాణ

## కరోనా పంజా

- దేశంలో కరోనా మళ్లీ కలకలం
- వేలల్లో కేసులు నమోదు
- ఒక్క వారం వ్యవధిలో కేసుల భారీ పెరుగుదల
- ఒక్క వారంలోనే 1,200 శాతం పెరుగుదల
- కరోనా కేసులు అధికంగా పెరుగుతున్న రాష్ట్రాల్లో కేరళ మొదటి స్థానం



న్యూఢిల్లీ-నవభూమి ప్రతినిధి

దేశంలో కరోనా మహమ్మారి మరోసారి తన పంజా విసురుతోంది. ముఖ్యంగా గత వారం రోజులుగా నమోదైన కేసుల పెరుగుదల తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. జూన్ 1 (శనివారం) నాటికి దేశంలో 3,395 యాక్టివ్ కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ఈ సంఖ్య మే 22న కేవలం 257 ఉండగా, మే 26 నాటికి 1,010కి పెరిగింది. అంటే, కేవలం ఒక్క వారం లోనే కేసుల సంఖ్యలో 1,200 శాతానికి పైగా పెరుగుదల కనిపించడం గమనించదగ్గ విషయం. ముఖ్యంగా ప్రభావితమవుతున్న రాష్ట్రాలు: వైద్యాధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. కరోనా కేసులు అధికంగా పెరుగుతున్న రాష్ట్రాల్లో కేరళ మొదటి స్థానంలో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాలు అత్యంత ప్రభావితం అవుతున్నాయి. 189 కొత్త కేసులు, మొత్తం యాక్టివ్ కేసులు - 1,336 మహారాష్ట్ర: 467 యాక్టివ్ కేసులు ఢిల్లీ: 375 యాక్టివ్ కేసులు గుజరాత్: 265 యాక్టివ్ కేసులు కర్ణాటక: 234 యాక్టివ్ కేసులు పశ్చిమ బెంగాల్: 205 యాక్టివ్ కేసులు తమిళనాడు: 185 యాక్టివ్ కేసులు ఉత్తరప్రదేశ్: 117 యాక్టివ్ కేసులు ఇతర రాష్ట్రాలు: రాజస్థాన్ (60), పుదుచ్చేరి (41), హర్యానా (26), ఆంధ్రప్రదేశ్ (17), మధ్యప్రదేశ్ (16) లలోనూ కోవిడ్ కేసులు మళ్లీ పెరుగుతున్నట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. మరణాలు, కొత్త వేరియంట్లు: శుక్రవారం నుండి శనివారం మధ్యలో దేశవ్యాప్తంగా 685 కొత్త కేసులు నమోదు కాగా, నాలుగు మరణాలు సంభవించాయి. 2024 సంవత్స రంలో ఇప్పటివరకు 26 మంది కరోనా వల్ల మరణించారు. " ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడి కల్ రీసెర్చ్ తెలిపిన ప్రకారం, వెస్ట్, సౌత్ ఇండియాలో సేకరించిన నమూనాల జీనోమ్ సీక్వెన్సింగ్‌లో కొత్త వేరియంట్లు బయట పడ్డాయి. ఇవన్నీ ఒమిక్రాన్ ఉప-వేరియంట్లే అని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎల్ఎఫ్ 7, ఎక్స్ ఎఫ్ జీ, జేఎన్.వన్, ఎన్ బీ.వన్.బి.వన్ అనే వేరియంట్లు ఎక్కువగా వ్యాపిస్తున్నట్లు గుర్తించారు.

## పోలీసులకు పురస్కారం

- పోలీసులకు పురస్కారం.. సేవా పతకాలను ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం
- మహోన్నత సేవా పతకం - 16 మందికి ఉత్తమ సేవా పతకం - 92 మందికి
- కఠిన సేవా పతకం - 47 మందికి సేవా పతకం - 461 మందికి ప్రకటన
- మొత్తంగా 683 మంది పోలీసు ఉద్యోగులకు వివిధ రకాల సేవా పతకాలు

2




హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు హోం శాఖ పోలీసు శాఖలో విశేష సేవలందించిన అధికారులకు పతకాలను ప్రకటించింది. ఈ మేరకు హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అంతే కాకుండా తెలంగాణలో మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషించే గ్రేహౌండ్స్ విభాగానికి చెందిన 9 మంది పోలీసులకు శౌర్య పతకాలు లభించాయి. వీరు విధి నిర్వహణలో ప్రాణాలకే సవాల్ గా మారే ప్రమాదకర ఆపరేషన్లలో చూపిన ధైర్యసాహసాలకు గుర్తింపుగా ఈ గౌరవం దక్కింది. పోలీసు శాఖలో వివిధ రకాల సేవా పతకాలు.. మహోన్నత సేవా పతకం - 16 మందికి ఉత్తమ సేవా పతకం - 92 మందికి కఠిన సేవా పతకం - 47 మందికి సేవా పతకం - 461 మందికి అలానే అవినీతి నివారణలో కీలకమైన ఏసీబీ విభాగంలో పనిచేసే ఒకరికి మహోన్నత సేవా పతకం, నలుగురికి ఉత్తమ సేవా పతకాలు, 17 మందికి సాధారణ సేవా పతకాలు లభించాయి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సేవలకూ గుర్తింపు లభించింది. ఉత్తమ సేవా పతకం - 1, సాధారణ సేవా పతకాలు - 5 ఈ విభాగంలోని అధికారులు పొందారు. డిజాస్టర్

## రేషన్ షాపుల పునఃప్రారంభం

- ఏపీలో మళ్లీ మొదలైన రేషన్ షాపులు..!
- నాలుగేళ్ల విరామం తర్వాత పాత వ్యవస్థకు పునరాగమనం
- ఇంటింటికీ పంపిణీ విఫలం.. రేషన్ వాహనాల రద్దు
- 15వ తేదీ లోపు సరుకుల పంపిణీ పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం
- పిఠాపురంలో రేషన్ షాపు ప్రారంభించిన పవన్ కళ్యాణ్
- 29,761 రేషన్ షాపుల ద్వారా 1.46 కోట్ల కుటుంబాలకు పంపిణీ

2



అమరావతి--నవభూమిబ్యూరో

ఏపీలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేదలకు రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీకి దశాబ్దాల చరిత్ర ఉంది. అయితే నాలుగేళ్ల క్రితం వైసీపీ ప్రభుత్వం వీటికి చరమగీతం పాడి వాటిస్థానంలో రేషన్ వాహనాలను తీసుకొచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 9 వేలకు పైగా వాహనాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వాటి ద్వారా ఇంటింటికీ రేషన్ పంపిణీ చేస్తామని చెప్పింది. అయితే ఇంటింటికీ రేషన్ పంపిణీ సాధ్యం కాలేదు. దీంతో రోడ్డు పక్కనే వాహనాలు ఆపి అక్కడ జనంతో క్యూలు కట్టించేవారు. ఈ వ్యవస్థకు తాజాగా కూటమి ప్రభుత్వం మంగళం పాడింది. వీటి స్థానంలో తిరిగి రేషన్ షాపుల్ని ఇవాళ ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ఇవాళ ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రారంభిస్తున్నారు. రేషన్ షాపుల ద్వారా మాత్రమే రేషన్ పంపిణీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా వీటిని ఇవాళ తిరిగి ప్రారంభించారు. ఈ నిర్ణయంతో రేషన్ లబ్దిదారులకు మేలు కలుగుతుందని ప్రభుత్వం చెబుతోంది. రేషన్ షాపుల వ్యవస్థ తిరిగి ప్రారంభం కావడంతో లబ్దిదారులకు పాత రోజులు గుర్తుకొస్తున్నాయి. నాలుగున్నరేళ్ల క్రితం 2021 జనవరి 21న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్

## కవిత మరో లేఖాస్త్రం

- మరో లేఖ విడుదల చేసిన కవిత..
- ఈసారి సీఎం రేవంత్‌కు ..?
- జీహెచ్ఎంసీలో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ ఇన్‌స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లను రద్దు చేయాలని కవిత డిమాండ్

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. ఇప్పటికే ఆమె తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు రాసిన లేఖ సంచలనంగా మారిన తరుణంలో ఈసారి ఆమె సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసినట్టు తెలుస్తోంది. ఈ మేరకు ఆ లేఖలో.. జీహెచ్ఎంసీలో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్‌స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వర్షాకాలంలో చేపట్టాల్సిన ఎమర్జెన్సీ పనుల టెండర్లలో కొందరు అధికారులు తమకు అనుకూలంగా ఉన్న సంస్థలకు లాభం చేకూర్చేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయని ఆమె లేఖలో పేర్కొన్నారు. తెలంగాణకు చెందిన బీసీ కాంట్రాక్టర్లకు నష్టం చేసేలా జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఒక విదేశీ సంస్థకు చెందిన వాహనాలు మాత్రమే ఈ పనుల కోసం వినియోగించేలా నిబంధనలు రూపొందించారని కవిత ఆరోపించారు. ఆ సంస్థకు హైదరాబాద్ లో రెండు షోరూములు మాత్రమే ఉన్నాయని అన్నారు. ఆ షోరూంల నిర్వాహకులు తెలంగాణకు చెందిన కాంట్రాక్టర్లతో ఎంఓయూ చేసుకునేందుకు ససేమిరా అంటున్నారని లేఖలో ప్రస్తావించారు. తెలంగాణ కాంట్రాక్టర్లు కర్ణాటక షోరూంల డీలర్ల నుంచి ఎంవోయూలు తెచ్చుకున్నా వాటి ఫిజికల్ కాపీలు తక్కువ వ్యవధిలో తెచ్చి ఇవ్వాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటివరకు జీహెచ్ఎంసీలోని 150 వార్డులకు వేర్వేరుగా

## జూన్ 10న మావోయిస్టుల భారత్ బంద్

- ఆపరేషన్ కగార్‌కు ప్రతిస్పందనగా బంద్ పిలుపు
- మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ ప్రకటన
- కీలక నేతలపై ఎన్కౌంటర్లు - కేశవరావు సహా పలువురు మృతి
- శాంతి చర్చలకు ప్రయత్నించినా ప్రభుత్వం స్పందించలేదు
- జూన్ 11 - ఆగస్టు 3 వరకు ప్రత్యేక కార్యక్రమాలు
- 540 మంది మావోయిస్టుల మృతి - పార్టీ ప్రకటన

2



న్యూఢిల్లీ-నవభూమి ప్రతినిధి

ఆపరేషన్ కగార్, ఆపరేషన్ గ్రీన్ హంట్, ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పేరుతో మావోయిస్టు లను తుడిచి పెట్టే పనిలో పడింది కేంద్ర ప్రభు త్వం. ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాదంపై పోరాటం చేసిన భారత్, ఆపరేషన్ కగార్ పేరు తో నక్సలిజం పైన అంతర్గత పోరు చేస్తుంది. ఇందులో భాగంగా మావోయిస్టు పార్టీ కీలక నేత లను మట్టు పెడుతోంది. భారత్ బంద్ కు మావోయిస్టుల పిలుపు మావోయిస్టు పార్టీ కీలక నేత నంబాల కేశవరావుతో పాటు పలువురు అగ్రనేతలను ఇప్పటికే భద్రతా బలగాలు ఎన్కౌంటర్ చేశాయి. అయితే ఈ క్రమంలో మావోయిస్టు పార్టీ నేతలు శాంతి చర్చలు జరపాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రష్యాను చావుదెబ్బ కొట్టిన ఉక్రెయిన్

- డ్రోన్ల దాడితో దెబ్బతిన్న 40 యుద్ధవిమానాలు..!
- ఉక్రెయిన్ వందల సంఖ్యలో డ్రోన్ల ప్రయోగం
- శత్రు బాంబర్లను నాశనం చేయడమే
- ఈ దాడి లక్ష్యమని ఉక్రెయిన్ అధ్యక్షులు

2

మాస్కో-నవభూమిబ్యూరో

దాదాపు మూడేళ్లుగా సాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో కీలక మలుపు చోటు చేసుకుంది. ఇప్పటివరకూ ఉక్రెయిన్‌పై నిరంతర దాడులతో తీవ్రంగా దెబ్బతీస్తున్న రష్యాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఉక్రెయిన్ జరిపిన డ్రోన్ దాడుల్లో ఏకంగా 40కి పైగా యుద్ధ విమానాలు దెబ్బతిన్నాయి. ఉక్రెయిన్ రష్యా ఎయిర్ బేస్‌పై జరిపిన దాడిలో భారీ నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని రష్యా కూడా నిర్ధారించింది. రష్యా ప్రయోగిస్తున్న మిస్సైళ్ల దాడులకు డ్రోన్లతో జవాబు చెప్తూ వస్తున్న ఉక్రెయిన్ ఇవాళ ఉన్నట్లుండి వందల సంఖ్యలో

## జాతీయ తైక్వాండో క్రీడాకారిణిపై సామూహిక అత్యాచారం

- కాన్పూర్ ఆశ్రమంలో ఘోరం
- మత్తుమందు కలిపిన లడ్డూ తినిపించి అఘాయిత్యానికి పాల్పడ్డారని బాధితురాలి ఫిర్యాదు
- నిందితుల్లో ఆలయ పూజారులు కూడా ఉన్నారని వెల్లడి
- అశ్లీల వీడియో తీసి వైరల్ చేస్తామని బెదిరించినట్లు ఆరోపణ
- ఘటనపై పోలీసుల ఎఫ్ఐఆర్ నమోదు, దర్యాప్తు ముమ్మరం

2



కాన్పూర్-నవభూమిబ్యూరో

ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో అత్యంత దారుణమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. గోవింద్ నగర్ ప్రాంతంలోని ఒక ఆశ్రమంలో 30 ఏళ్ల జాతీయ స్థాయి టేక్వాండో క్రీడాకారిణిపై సామూహిక అత్యాచారం జరిగిన విషయం ఆలస్యంగా వెల్లడైంది. ఈ దారుణం జనవరి నెలలో జరగ్గా, బాధితురాలు గురువారం నాడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం బయటపడింది. నిందితుల్లో ఆలయ పూజారులు కూడా ఉన్నారని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొనడం తీవ్ర కలకలం రేపుతోంది. బాధితురాలి కథనం ప్రకారం... ఆశ్రమం వద్ద దుకాణం ఏర్పాటు కోసం సహాయం చేస్తానని ఆ ప్రాంతానికి చెందిన ఒక వృద్ధుడు యువతితో

## నైజీరియా రోడ్డు ప్రమాదంలో 21 మంది క్రీడాకారుల మృతి

- జాతీయ క్రీడల నుంచి తిరిగొస్తుండగా బ్రిడ్జి పైనుంచి పడ్డ బస్సు
- డ్రైవర్ నిద్రమత్తు, అతివేగమే కారణమంటున్న అధికారులు
- నైజీరియాలో తరచూ రోడ్డు ప్రమాదాలు, గత ఏడాది 5,421 మంది మృతి

**ఒగున్-నవభూమి:**నైజీరియాలో శనివారం మధ్యాహ్నం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఓ బస్సు అదుపుతప్పి బ్రిడ్జి పై నుంచి పడిపోయింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న 21 మంది క్రీడాకారులు ప్రాణాలు కోల్పోయారు. జాతీయ క్రీడా పోటీలలో పాల్గొని తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. డ్రైవర్ అలసట లేదా అతివేగం కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఫెడరల్ రోడ్ సేఫ్టీ కార్ప్స్ (ఎఫ్ఆర్ఎస్‌సి) వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ ప్రమాదంతో ఏ వాహనానికీ సంబంధం లేదు. క్రీడాకారులు ప్రయాణిస్తున్న బస్సు మాత్రమే ప్రమాదానికి గురైంది. రాత్రిపూట సుదీర్ఘ ప్రయాణం కారణంగా డ్రైవర్ అలసిపోవడం లేదా అతివేగం కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని ఎఫ్ఆర్ఎస్‌సి ప్రతినిధులు తెలిపారు. సుమారు 1,000 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒగున్ రాష్ట్రంలో జరిగిన 22వ జాతీయ క్రీడా ఉత్సవాల నుంచి అథ్లెట్లు ఉత్తర నైజీరియాలోని కానో నగరానికి తిరిగి వస్తున్నారు. వీల్‌చైర్ బాస్కెట్‌బాల్ నుంచి పశ్చిమ ఆఫ్రికా సంప్రదాయ కుస్తీ వరకు అనేక క్రీడలు జరిగిన ఈ పోటీలు దేశ ఐక్యత, బలం, స్థితిస్థాపకతకు నిదర్శనమని అధ్యక్షుడు బోలా టినుబు ఇటీవల వ్యాఖ్యానించారు. నైజీరియాలో రహదారుల నిర్వహణ సరిగా లేకపోవడం, వాహనాల అతివేగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన తదితర కారణాల వల్ల తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 హైదరాబాద్
సోమవారం
02 । జూన్ । 2025

నవ వార్త



## వేములవాడ రాజన్న కోడెలకు దరఖాస్తులు..

**వేములవాడ-నవభూమి:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి భక్తుల సమర్పించిన కోడెలను పంపిణీ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఆదివారం నుంచి కోడెలను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఇప్పటికే ప్రకటన విడుదల చేశారు. మొదటి విడతలో 300 కోడెలను చిన్నవాటిని పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. జియో ట్యాగింగ్ కలిగి ఉన్న వాటిని రైతులకు అందజేస్తామన్నారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నారు.రైతులు తప్పనిసరిగా పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డుతో అధికారులు సూచించిన



%https://rajannasircilla.telangana.gov.in%/ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. రాజన్న ఆలయ గోశాలలో ప్రస్తుతం 1250 పైగా కోడెలు ఉండగా ఇకపై పకడ్బందీగా పంపిణీ చేసేందుకు సిద్ధమవుతున్నారు.ఇటీవల గోశాలలో కోడెలు మృతిచెందిన విషయం తెలిసిందే. శుక్ర, శనివారాల్లో 13 కోడెలు మృత్యువాతపడ్డాయి. ఈ నేపథ్యంలో తిప్పాపురంలోని గోశాలలో కోడెల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధచూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన గోశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కోడెలకు అందిస్తున్న మేత, ఇతర పదార్థాల నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. అకాల వర్షాలు, అనారోగ్య కారణాలతో 8 కోడెలు మృత్యువాతపడినట్లు తెలిపారు. కోడెల సంరక్షణను మరింత బాధ్యతగా చూసుకోవాలని, సరిపడా దాణా, పచ్చగడ్డి పెట్టాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

## జాతీయ తైక్వాండో క్రీడాకారిణిపై సామూహిక అత్యాచారం

**(1వపేజీ తరువాయి)**నమ్మబలికాడు. ఇందుకోసం నాలుగు వేల రూపాయలు డిమాండ్ చేసి, ఆశ్రమంలోని కొందరు పలుకుబడిగల వ్యక్తులతో సమావేశం ఏర్పాటు చేస్తానని, వారు దుకాణానికి స్థలం ఇప్పిస్తారని చెప్పాడు. అతని మాటలు నమ్మిన బాధితురాలు, జనవరి 28న ఆ వృద్ధుడితో కలిసి ఆశ్రమానికి వెళ్లింది.

అక్కడ తనకు మత్తుమందు కలిపిన లడ్డూను తినడానికి ఇచ్చారని, అది తిన్న తర్వాత స్పృహ కోల్పోయానని బాధితురాలు తెలిపింది. ఆ తర్వాత ఆ వృద్ధుడు, ఆశ్రమానికి చెందిన ప్రధాన పూజారి, మరో ఇద్దరు వ్యక్తులు తనపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని ఆమె ఆరోపించింది. అంతేకాకుండా, ఈ దారుణాన్ని వారు అశ్లీల వీడియో తీసి, దానిని బయటపెడతామని బెదిరించినట్లు కూడా బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. తీవ్ర భయాందోళనకు గురైన ఆమె, చివరకు ధైర్యం చేసి గురువారం డీసీపీ సౌత్ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేసింది.ఈ ఘటనపై గోవింద్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఏడీసీపీ సౌత్ మహేష్ కుమార్ తెలిపారు. "బాధితురాలు ఒక వీడియోను కూడా సమర్పించారు. ఆ వీడియోలో కనిపిస్తున్న ఆశ్రమ గదిని శనివారం మేము పరిశీలించాం. అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నాం, తదుపరి చర్యలు తీసుకుంటాం" అని ఆయన వెల్లడించారు.మరోవైపు, ఈ ఆరోపణలపై ఆశ్రమ పూజారులు స్పందించారు. ఘటన జరిగిన సమయంలో తాము ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన కుంభమేళాలో ఉన్నామని వారు పోలీసులకు తెలిపినట్లు సమాచారం. ఇందుకు సాక్ష్యంగా ఫోటోలు, వీడియోలను కూడా వారు సమర్పించినట్లు దర్యాప్తు అధికారి ఒకరు తెలిపారు. పోలీసులు ఈ వాదనలను కూడా పరిశీలిస్తున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు లైంగిక దాడి కేసులలో బాధితురాలి గోప్యతను కాపాడటం కోసం ఆమె వివరాలు వెల్లడించడం లేదు. పోలీసులు ప్రస్తుతం ఈ కేసులో అన్ని ఆధారాలను సేకరించి, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా దర్యాప్తు ముమ్మరం చేశారు.

## తెలంగాణలో తగ్గుముఖం పట్టిన సైబర్ నేరాలు

**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణ రాష్ట్రంలో సైబర్ నేరాల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టింది. 2025 సంవత్సరం మొదటి నాలుగు నెలల్లో సైబర్ క్రైమ్ ఫిర్యాదులు 11 శాతం తగ్గినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) వెల్లడించింది. ప్రజల్లో పెరిగిన అవగాహన, డేటా ఆధారితంగా పటిష్టమైన నిఘా, తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవడం వంటి కారణాల వల్లే ఇది సాధ్యమైందని పోలీస్ శాఖ అధికారులు తెలిపారు.టీజీసీఎస్‌బీ అందించిన వివరాల ప్రకారం, 2024లోని మొదటి నాలుగు నెలలతో పోలిస్తే, 2025 జనవరి నుంచి ఏప్రిల్ మధ్య కాలంలో సైబర్ నేరాల ఫిర్యాదులతో పాటు వాటి ద్వారా జరిగే ఆర్థిక నష్టాలు కూడా గణనీయంగా తగ్గాయి. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేపట్టిన కార్యక్రమాలు, చురుకైన దర్యాప్తు, డేటా విశ్లేషణ ఆధారంగా అమలు చేసిన వ్యూహాత్మక కార్యకలాపాలు, వివిధ ఏజెన్సీల మధ్య సమన్వయం వంటి అంశాలు ఈ సానుకూల మార్పునకు దోహదపడ్డాయని బ్యూరో పేర్కొంది.

ఈ విషయంపై టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖా గోయల్ మాట్లాడుతూ, "2024 జనవరి-ఏప్రిల్ మధ్య కాలంతో పోలిస్తే, 2025 ఇదే కాలంలో రాష్ట్రంలో ఆర్థిక సైబర్ నేరాల ఫిర్యాదులు 11 శాతం తగ్గాయి. అంతకుముందు త్రైమాసికం (2024 సెప్టెంబర్-డిసెంబర్)తో పోల్చినా కూడా 5.5 శాతం తగ్గుదల కనిపించింది. ఇదే సమయంలో, దేశవ్యాప్తంగా సైబర్ క్రైమ్ ఫిర్యాదులు 28 శాతం పెరగడం గమనార్హం" అని వివరించారు.ఆర్థిక నష్టాల గురించి ఆమె ప్రస్తావిస్తూ, "తెలంగాణలో సైబర్ నేరాల ద్వారా ప్రజలు కోల్పోయిన మొత్తం సొమ్ము 2024 జనవరి-ఏప్రిల్ కాలంతో పోల్చినప్పుడు 2025లో 19 శాతం తగ్గింది. ఇది అంతకు ముందు త్రైమాసికంతో (2024 సెప్టెంబర్-డిసెంబర్) పోలిస్తే 30 శాతానికి పైగా తక్కువ. జాతీయ స్థాయిలో ఇదే కాలంలో సైబర్ నేరాల వల్ల ఆర్థిక నష్టాలు 12 శాతం పెరిగాయి" అని తెలిపారు. పోగొట్టుకున్న డబ్బును రికవరీ చేసే విషయంలో కూడా తెలంగాణ మెరుగైన పనితీరు కనబరిచిందని, 2024లో 13 శాతంగా ఉన్న రికవరీ రేటు 2025లో 16 శాతానికి పెరిగిందని టీజీసీఎస్‌బీ డైరెక్టర్ వెల్లడించారు. ఫిర్యాదుల పరిష్కారంలో సమర్థత, బ్యాంకులు మరియు ఇతర వేదికలతో మెరుగైన సమన్వయం ఇందుకు కారణమని ఆమె పేర్కొన్నారు.

## కేబినెట్‌లోకి రాములమ్మ

**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధమైంది. ఏడాది కాలంగా మంత్రివర్గ విస్తరణ పైన ఢిల్లీ వేదికగా అనేక తర్జన భర్జనలు జరిగాయి. ఇక ఆలస్యం చేయకుండా కేబినెట్ విస్తరణతో పాటుగా టీపీసీసీ కమిటీ నియామకాల పైన తుది నిర్ణయానికి వచ్చారు. సామాజిక సమీకరణాలకు ప్రాధాన్య త ఇస్తూ తుది రూపు ఇస్తున్నారు. ప్రస్తుత మంత్రివర్గంలో ఇద్దరి పైన వేటు ఖాయమని పార్టీ నేతల సమాచారం. కొత్తగా అయిదుగురు పేర్లు ఖరారు చేసారు. ఇక, విజయ శాంతికి మంత్రిగా అవకాశం ఖాయమని తెలుస్తోంది. ఢిల్లీ ఫైనల్ లిస్టు ఆసక్తి కరంగా మారుతోంది.తెలంగాణ మంత్రివర్గ విస్తరణ దాదాపు కొలిక్కి వచ్చింది. వచ్చే వారం మంత్రివర్గ విస్తరణతో పాటు.. పీసీసీ పదవుల భర్తీకి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. ఏఐసీసీ ముఖ్య నేతలు తెలంగాణ మంత్రివర్గంలో ఐదుగురికి చోటు కల్పించడంపై నిర్ణయం తీసుకున్నారు. కుల గణన, బీసీ రిజర్వేషన్లకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీ, అదే బాటలో మంత్రివర్గ విస్తరణలోనూ సామాజిక న్యాయాన్ని పాటించాలని నిర్ణయించినట్లు సమా చారం. ఐదు మంత్రి పదవుల్లో రెడ్డి సామాజిక వర్గానికి ఒకటి ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయించగా, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అవకాశం కల్పించాలనే నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది. కాగా, ఓ సామాజిక వర్గానికి సంబంధించిన పదవిపై మాత్రం సందిగ్ధత నెలకోగా. .ఈ రోజు సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు.

ఓసీ కేటగిరీలో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరికి అవకాశం కల్పించే అంశంపైనా చర్చించినట్లు తెలిసింది. ఇక.. మంత్రివర్గంలో ఒకరిద్దరికి స్థానచలనం తప్పదనే చర్చ వినిపిస్తోంది. మంత్రులు గా తెలిగించిన వారికి పార్టీలో బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం. ఇప్పటికే వివాదాస్పద వ్యాఖ్యలతో విమర్శలకు గురైన మంత్రితో పాటుగా.. మరో మంత్రి పేరు తెర మీదకు వస్తోంది. కాగా, సామాజిక సమీకరణాల ఆధారంగా తుది నిర్ణయం తీసుకోనున్నారు. కాగా, తాజాగా ఎమ్మెల్సీ పదవి దక్కించుకున్న విజయశాంతికి మంత్రి పదవి ఖాయమని తెలుస్తోంది. నల్గొండ జిల్లాకు చెందిన రేవంత్ సన్నిహిత నేత అద్దంకి దయాకర్ ను మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశం కనిపిస్తోంది. నల్గొండ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు రేసులో ఉండగా.. ఇప్పుడు దయాకర్ పేరు తెర మీదకు వచ్చింది. దీంతో, ఈ ఇద్దరిలో ఎవరికి చివరికి అవకాశం దక్కుతుందనేది కీలకంగా మారుతోంది.

# చికెన్ షాపులకు క్యూ కడుతున్న జనాలు



**హైదరాబాద్-నవభూమి:**తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో మాంసం ప్రియులకు ఊహించని షాక్ తగిలింది. గత కొద్ది రోజులుగా చికెన్ ధరలు ఒక్కసారిగా పెరిగాయి. గత వారంతో పోలిస్తే కిలో చికెన్ ధర సుమారు 20-30 రూపాయల వరకు పెరిగినట్లు వ్యాపారులు, వినియోగదారులు చెబుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, వరంగల్, విశాఖపట్నం వంటి ప్రధాన నగరాల్లో కిలో చికెన్ ధర రూ. 260 నుంచి రూ. 280 వరకు విక్రయించబడుతోంది. కొన్ని ప్రాంతాల్లో.. ముఖ్యంగా డిమాండ్ అధికంగా ఉన్న చోట్ల, ఈ ధరలు మరింత పెరిగినట్లు సమాచారం. ఈ ధరల పెరుగుదల వినియోగదారులపై గణనీయమైన ఆర్థిక భారాన్ని మోపుతోంది.ఈ ధరల పెరుగుదలకు అనేక కారణాలు ఉన్నప్పటికీ.. ముఖ్యంగా కోవిడ్-19 పాజిటివ్ కేసులు మళ్లీ నమోదవుతుండటం ఒక ప్రధాన అంశంగా భావిస్తున్నారు. కోవిడ్ వ్యాప్తి నేపథ్యంలో, శరీరాన్ని బలపరచుకోవడానికి, రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి ప్రోటీన్ ఫుడ్‌గా చికెన్, గుడ్లకు ఆదరణ గణనీయంగా పెరిగింది. కరోనా నుంచి త్వరగా కోలుకోవడానికి చాలా మంది చికెన్, గుడ్లు అధికంగా తీసుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ పెరిగిన డిమాండ్‌ను అదనుగా చేసుకుని దుకాణదారులు ధరలను పెంచినట్లు తెలుస్తోంది. అయినా ప్రజలు చికెన్ కొనేందుకు దుకాణాల ముందు బారులు తీరారు. నేడు ఆదివారం కావడంతో.. పలు షాపుల ఎదుట భారీ క్యూలు కనిపించాయి.కోవిడ్ సమయంలో చికెన్ ధరలు అనూహ్యంగా పడిపోయిన పరిస్థితిని గుర్తుచేసుకుంటే.. ప్రస్తుత పెరుగుదల వినియోగదారులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. బ్రాయిలర్ కోళ్ళ ఉత్పత్తి వ్యయం, దాణా ధరలు, రవాణా ఖర్చులు వంటివి కూడా ఈ ధరల పెరుగుదలకు కారణం కావచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. నాన్‌వెజ్ ధరలు పెరగడంతో.. రోజువారీ వినియోగంలో చికెన్‌ను ఒక భాగంగా చేసుకున్న మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఈ పరిస్థితి ఎప్పటివరకు కొనసాగుతుందో వేచి చూడాలి. ప్రభుత్వం ఈ ధరల పెరుగుదలను నియంత్రించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కొందరు వినియోగదారులు కోరుతున్నారు. మరికొందరు మాత్రం ధరలతో సంబంధం లేకుండా కొనుగోలు చేస్తున్నారు.

# హుజూర్‌నగర్ ఎస్‌బీఐ ఏటీఎం చోరీ



**హుజూర్‌నగర్-నవభూమి:** సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో భారీ చోరీ జరిగింది. లింగగిరి రోడ్డులో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంలో శుక్రవారం తెల్లవారుజామున దొంగతనం జరిగింది. గుర్తు తెలియని దుండగులు ఏటీఎంను ధ్వంసం చేసి, దాదాపు రూ. 20 లక్షల నగదును అపహరించారు. దొంగతనం అనంతరం ఏటీఎం యంత్రాన్ని తగలబెట్టి పారిపోవడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాత్రి 2:40 గంటల ప్రాంతంలో ఓ ఫార్చ్యూనర్ కారులో వచ్చిన దుండగులు ఏటీఎం కేంద్రంలోకి ప్రవేశించారు. సీసీటీవీ ఫుటేజీల ప్రకారం.. ఇద్దరు వ్యక్తులు ఏటీఎంలోకి ప్రవేశించి ఒకరు కటింగ్ మిషన్‌తో ఏటీఎంను కోస్తుండగా.. మరొకరు స్ప్రే బాటిల్, లైటర్‌తో యంత్రానికి నిప్పుపెట్టినట్లు స్పష్టంగా రికార్డయ్యింది. కేవలం 15 నిమిషాల్లోనే ఈ దొంగతనాన్ని పూర్తి చేసి నగదును దొంగిలించిన తర్వాత షట్టర్‌ను కిందికి వేసి నిప్పంటించి పారిపోయారు.రెండు రోజుల క్రితమే ఏటీఎంలో రూ. 20 లక్షలు నింపినట్లు ఏటీఎం నిర్వాహకులు తెలిపారు. అర్ధరాత్రి సమయంలో మంటలను గమనించిన కొందరు స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో.. సీఐ చరమంద రాజు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించి దుండగుల ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. లగ్జరీ ఫార్చ్యూనర్ కారులో వచ్చిన దుండగులు ఏటీఎంలో చోరీ చేయటం స్థానికంగా కలకలం రేపింది. దొంగతనాల్లోనే ఇది నెక్స్ట్ లెవల్ అని.. చోరీ తర్వాత ఆధారాలు దొరక్కుండా పూర్తిగా తగలబెట్టినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు.కాగా, తెలంగాణలో ఇటీవల ఏటీఎం చోరీలు ఇటీవల పెరిగాయి. గ్యాస్ కట్టర్లు, ఇతర ఆధునిక పరికరాలతో ఏటీఎంలను ధ్వంసం చేసి నగదు అపహరించడం గత కొన్ని నెలలుగా కొనసాగుతోంది. ఈ ఏడాది మార్చిలో రంగారెడ్డి జిల్లాలోని ఓ %హదీ×% ఏటీఎంలో నలుగురు దుండుగలు ప్రవేశించి గ్యాస్ కట్టర్‌తో రూ. 30 లక్షలు దోచుకున్నారు. ఈ ఘటన కేవలం 4 నిమిషాల్లోనే జరిగినట్లు సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డయ్యింది. గత నెల తిరుమలగిరిలోని ఏటీఎం ఏటీఎంలో టేప్‌ను ఉపయోగించి నగదును అపహరించిన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. వీరు ఏటీఎం డిస్పెన్సింగ్ స్లాట్‌పై టేప్ వేసి, వినియోగదారులు డబ్బు రావడం లేదనుకుని వెళ్లిపోగానే.. ఆ టేప్‌ను తీసి నగదును దొంగిలించేవారు. ఇలా చాలా చోట్ల ఏటీఎంలలో దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు.

# రష్యాను చావుదెబ్బ కొట్టిన ఉక్రెయిన్

**(1వపేజీ తరువాయి)**డ్రోన్లను ప్రయోగించినట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్ సరిహద్దు నుండి వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న రష్యాలోని తూర్పు సైబీరియాలోని ఒక వైమానిక స్థావరంపై డ్రోన్లతో దాడి చేసింది. ఇర్కుట్స్క్ ప్రాంత రష్యన్ గవర్నర్ ఈ దాడిని ధృవీకరించారు కూడా. ఉక్రెయిన్ ప్రయోగించిన రిమోట్-పైలట్ విమానం శ్రీద్ని గ్రామంలోని సైనిక యూనిట్‌పై దాడి చేసిందని తెలిపారు.


రష్యాపై ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీస్ ఎస్బీయూ చేసిన అతి పెద్ద దాడి ఇదేనని భావిస్తున్నారు. ఈ దాడిలో రష్యా వైమానిక స్థావరంలో ఉన్న 40కి పైగా యుద్ధ విమానాలు ధ్వంసమైనట్లు ఉక్రెయిన్ మీడియా తెలిపింది. అలాగే రాయిటర్స్ కూడా దాడుల్లో ఒలెన్యా, బెలాయాలోని వైమానిక స్థావరాలతో సహా నాలుగు రష్యన్ సైనిక వైమానిక స్థావరాలను ఏకకాలంలో తాకాయని వెల్లడించింది. ఈ దాడిలో ధ్వంసమైన విమానాలలో టీయూ-95, టీయూ-22ఎం3 బాంబర్లు, ఓ ఏ-50 విమానం కూడా ఉన్నాయని తెలిపింది. తమపై దాడులు చేస్తున్న శత్రు బాంబర్లను నాశనం చేయడమే ఈ దాడి లక్ష్యమని ఉక్రెయిన్ తెలిపింది.

ఇప్పటికే రష్యా-ఉక్రెయిన్ మధ్యవర్తిత్వం చేసిపెడతానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆఫర్లు ఇస్తూనే ఉన్నారు. ముఖ్యంగా తాను అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు సన్నిహితంగా వ్యవహరిస్తున్న ట్రంప్ ఉక్రెయిన్‌కు కంటగింపుగా మారుతున్నారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ స్వతంత్రంగానే ఈ దాడి చేసిందా అన్న చర్చ జరుగుతోంది.

## పారిస్‌లో ఫుట్‌బాల్ చిచ్చు..

**అల్లర్లలో ఇద్దరు మృతి.. 192 మందికి గాయాలు!**

**పారిస్-నవభూమి:** ఫుట్‌బాల్ ప్రపంచంలో సంతోషంగా మొదలైన ఒక వేడుక పారిస్ వీధుల్లో తీవ్రమైన హింసకు దారితీసింది. ఫుట్‌బాల్ ప్రపంచంలో సంతోషంగా మొదలైన ఒక వేడుక పారిస్ వీధుల్లో తీవ్రమైన హింసకు దారితీసింది. ఫ్రెంచ్ ఛాంపియన్స్ లీగ్‌లో పారిస్ సెయింట్-జర్మైన్ జట్టు ఇంటర్ మిలాన్‌పై విజయం సాధించడంతో వేలాది మంది అభిమానులు సంబరాలు చేసుకున్నారు. అయితే, ప్రత్యర్థి అభిమానులకు, అభిమానులకు మధ్య ఘర్షణలు చెలరేగడంతో పరిస్థితి అదుపు తప్పింది. అంతర్జాతీయ మీడియా నివేదికల ప్రకారం.. ఈ హింసాత్మక ఘర్షణల ఫలితంగా ఇద్దరు వ్యక్తులు మరణించగా, 192 మంది గాయపడ్డారు. వీధుల్లో హింస, ఆస్తి నష్టం పారిస్ వీధుల్లో ప్రారంభమైన ఈ సంబరాలు క్రమంగా తీవ్రమైన అల్లర్ల రూపం తీసుకున్నాయి. సమాచారం అందుకున్న భద్రతా బలగాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఆందోళనకారులను చెదరగొట్టడానికి పోలీసులు భాష్ప వాయువును ప్రయోగించాల్సి వచ్చింది. అల్లర్లలో పాల్గొన్నవారు అనేక వాహనాలకు నిప్పుపెట్టారని, బస్ స్టాప్‌లను ధ్వంసం చేశారని అధికారులు తెలిపారు. వేలాది మంది ప్రజలు దుకాణాలను, గిడ్డంగులను దోచుకున్నారని, వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించిన భద్రతా సిబ్బందిపై కూడా దాడి చేశారని అధికారులు వెల్లడించారు. 559 మంది అరెస్ట్ ఈ దాడులకు ఫుట్‌బాల్ అభిమానుల్లోని అసాంఘిక శక్తులే కారణమని అధికారులు ఆరోపించారు. అల్లర్లను అదుపులోకి తెచ్చే ప్రయత్నంలో పోలీసులు మొత్తం 559 మంది ఆందోళనకారులను అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. సాధారణంగా ఫుట్‌బాల్ విజయాలు పండుగ వాతావరణాన్ని సృష్టిస్తాయి. కానీ, పారిస్‌లో జరిగిన ఈ సంఘటన అభిమానం హద్దులు దాటితే ఎలాంటి తీవ్ర పరిణామాలు జరుగుతాయో చూపించింది. నగరంలో శాంతిభద్రతలను పునరుద్ధరించడానికి అధికారులు తీవ్రంగా కృషి చేస్తున్నారు.



## సోషల్ ఇన్‌ఫ్లుయెన్సర్ శర్మిష్ఠ పనోలీ అరెస్టు

**గురుగ్రామ్/కోల్‌కతా, జూన్ 1నవభూమి:** సోషల్ మీడియా (ఇన్‌స్టాగ్రామ్) ఇన్‌ఫ్లుయెన్సర్ శర్మిష్ఠ పనోలీ(22)ని కోల్‌కతా పోలీసులు అరెస్టుచేశారు. పాకిస్థాన్, దాని ప్రేరిత ఉగ్రవాదులపై భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై నోరువిప్పని బాలీవుడ్ నటులపైన, మహమ్మద్ ప్రవక్తపైన ఆమె గత నెల 14న అనుచితంగా పోస్టు పెట్టారు. పాక్ పట్ల మెతక వైఖరి అవలంబిస్తున్నారని బాలీవుడ్ సెలబ్రిటీలు, యూట్యూబర్ రణవీర్ అల్లాబాదియాపై అందులో దూషించారు. దీనిపై తీవ్ర విమర్శలు రావడంతో ఆ పోస్టుతోపాటు తన ఇన్‌స్టా అకౌంట్‌లోని కంటెంట్ మొత్తాన్నీ మర్నాడే ఆమె డిలీట్ చేశారు. అయినా కోల్‌కతా పోలీసులు ఆమెపై కేసు నమోదుచేశారు. సమాజంలో వివిధ వర్గాల మధ్య శత్రుత్వాన్ని పెంచడం., మత భావనలను రెచ్చగొట్టడం.. ఉద్దేశపూర్వకంగా అవమానించడం.. శాంతికి భంగం కలిగించడం వంటి అభియోగాలు మోపారు. శుక్రవారం రాత్రి హరియాణాలోని గురుగ్రామ్‌లో అరెస్టు చేశారు. ట్రాన్సిట్ రిమాండ్‌పై ఆమెను శనివారం కోల్‌కతా కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం ఆమెకు రెండు వారాలు అంటే జూన్ 13 దాకా జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. పుణే న్యాయ విశ్వవిద్యాలయంలో నాలుగో సంవత్సరం 'లా' విద్యార్థిని అయిన శర్మిష్ఠకు 'ఎక్స్', ఇన్‌స్టాగ్రామ్‌లో 1,75,000 మంది ఫాలోవర్లు ఉన్నారు. ఆమె అరెస్టుపై పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మమతా బెనర్జీ ప్రభుత్వం, కోల్‌కతా పోలీసులపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ ఎంపీ, బాలీవుడ్ నటి కంగనా రనౌత్, బీజేపీ ఐటీ విభాగం ఇన్‌చార్జి అమిత్ మాలవీయ తదితరులు తీవ్ర విమర్శలు చేశారు. అయితే అరెస్టులో తాము చట్టప్రక్రియను పాటించామని కోల్‌కతా పోలీసులు ఆదివారం వివరణ ఇచ్చారు. శర్మిష్ఠకు నోటీసులివ్వడానికి పలు ప్రయత్నాలు చేశామని.. సంబంధిత కోర్టు అరెస్టు వారెంటు జారీచేయడంతో గురుగ్రామ్‌లో చట్టబద్ధంగానే ఆమెను అరెస్టుచేశామని.. అక్కడ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచామని.. న్యాయాధికారి ట్రాన్సిట్ రిమాండ్ మంజూరు చేశారని వివరించారు. శర్మిష్ఠ పనోలీ అరెస్టును పవన్ కల్యాణ్ ఆక్షేపించారు. 'శర్మిష్ఠ తన పోస్టును డిలీట్ చేసినా బెంగాల్ పోలీసులు వేగంగా స్పందించి చర్య తీసుకున్నారు. మరి సనాతన ధర్మాన్ని అవహేళన చేసి కోట్ల మంది మనసులను టీఎంసీ ఎంపీలు గాయపరచినప్పుడు వారు ఏం చేశారు? మన ధర్మాన్ని కలుషిత ధర్మమని (మమతా బెనర్జీ) వ్యాఖ్యానించినప్పుడు ఇంత గగ్గోలు పెట్టలేదేం? వాళ్ల క్షమాపణలేవీ? సత్వర అరెస్టులేవీ' అని నిలదీశారు.

## తెలంగాణ ఆతిథ్యానికి రుణపడి ఉంటా

**(1వపేజీ తరువాయి)** టూరిజాన్ని ప్రమోట్ చేయడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని చెప్పింది. మిస్ వరల్డ్ కావాలన్న తన కల నెరవేరిందని చెప్పింది. హైదరాబాద్ అంటే తనకు ఇష్టమని, తెలంగాణ ఆతిథ్యం బాగుందని చెప్పింది. చౌమహల్లా ప్యాలెస్, పిల్లలమర్రి చాలా బాగున్నాయని.. ఓపల్ ఫర్ హర్ ప్రాజెక్టు కోసం మరింత కృషి చేస్తానని చెప్పుకొచ్చింది.ఈ సందర్భంగా భారీయ చిత్రాలు, నటీనటుల గురించి సైతం థాయ్ సుందరి మాట్లాడింది. భారత్ నుంచి మిస్ వరల్డ్‌గా విజయాన్ని అందుకున్న వారిలో ఎవరంటే ఇష్టం అని మీడియా ప్రశ్నించగా.. ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడం కష్టమేనని చెప్పింది. తనకు ఇష్టమైన మానుషి చిల్లర్‌ను ఫైనల్‌లో కలిశానని.. అలాగే, తనకు ప్రియాంక చోప్రా సైతం ఇష్టమేనని చెప్పింది. ఆమె నుంచే తాను స్ఫూర్తి పొందానని.. తనకు వీలున్న సమయంలో సినిమాలు చూస్తానని తెలిపింది. పలు బాలీవుడ్ సినిమాలు చూస్తానని.. తనకు అలియాభట్ తెలుసునని చెప్పింది. అలియా నటించిన గంగూబాయి కథియావాడి నాకెంతో నచ్చిందని.. అది మూవీ ప్రేక్షకులను ఆలోచింప చేసేలా ఉందని చెప్పింది.అయితే, బాహుబలి మూవీ గురించి విన్నానని.. ఆ మూవీ చూడలేదని పేర్కొంది. పోటీలు పూర్తయ్యాక ఆ మూవీని చూడాలని నాకు నేనే ఒట్టు వేసుకున్నానని.. మళ్లీ ఇక్కడికి వచ్చే నాటికి తప్పకుండా ఆ మూవీపై రివ్యూ ఇస్తానని చెప్పింది. అవకాశం వస్తే బాలీవుడ్ సినిమాలో నటిస్తానని.. అదే నాకు ఓ మంచి అవకాశం అవుతుందని చెప్పుకొచ్చింది. మిస్ వరల్డ్ కిరీటం గెలువడం తన జీవితంలో అద్భుతమైన రోజని.. వ్యక్తిగతంగానే కాకుండా థాయ్‌లాండ్ ప్రజలకు మైలురాయిగా అభివర్ణించింది. ఈ విషయంలో తాను గర్వపడుతున్నానని.. మిస్ వరల్డ్ వేదికపై తమ దేశానికి గుర్తింపు లభించిందని పేర్కొంది.

## పోలీసులకు పురస్కారం

**(1వపేజీ తరువాయి)** రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసు విభాగంలో ఇద్దరికి శౌర్య పతకాలు, ఒకరికి మహోన్నత సేవా పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా పతకాలు, 14 మందికి సాధారణ సేవా పతకాలు లభించాయి. ఎస్‌పిఎఫ్ విభాగంలో ఒకరికి మహోన్నత సేవా పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా పతకాలు, 15 మందికి సాధారణ సేవా పతకాలు లభించాయి. వివిధ ప్రభుత్వ, ప్రముఖ వ్యక్తుల భద్రత కోసం నిరంతరం పనిచేస్తూ ఈ విభాగం చూపిన శ్రద్ధకు ఇది గౌరవ సూచకం. ఈ సంవత్సరం మొత్తంగా 683 మంది పోలీసు ఉద్యోగులకు వివిధ రకాల సేవా పతకాలు ప్రకటించబడ్డాయి. ఇది పోలీసు శాఖలో పనిచేస్తున్నవారికి ఒక గుర్తింపు, ఉత్సాహం, నిబద్ధతకు గుర్తింపు లాంటిదని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

## కవిత మరో లేఖాస్త్రం

**(1వపేజీ తరువాయి)**టెండర్లు పిలిచేవారని గుర్తుచేశారు. ఇప్పుడు తొమ్మిది జోన్‌ల వారీగా మాత్రమే టెండర్లు పిలవడంతో తెలంగాణ కాంట్రాక్టర్లకు నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. అంతేకాకుండా అధికారులు పేర్కొన్న స్పెసిఫికేషన్స్ కూడిన వాహనాల్లో ఒక క్యూబిక్ మీటర్ మెటీరియల్ కూడా తరలించడం సాధ్యం కాదని ఎమ్మెల్సీ కవిత వివరించారు. గతంలో ఇందుకు వినియోగించిన వాహనాల్లో రెండు నుంచి మూడు క్యూబిక్ మీటర్ల మెటీరియల్ తరలించే వారని స్పష్టం చేశారు. 5 అధికారులు ఒక సంస్థకు, రెండు కాంట్రాక్ట్‌ల ఏజెన్సీలకు లబ్ధి చేకూర్చేలా నిబంధనలు మార్చడంతో ఒక్కో ఏడాదికి రూ.5.85 కోట్ల అదనపు భారం పడుతుందని చెప్పారు. ఈ టెండర్లను వెంటనే రద్దు చేసి.. గతంలో మాదిరిగా వార్డుల వారీగా టెండర్లు పిలిస్తే 150 మంది స్థానిక కాంట్రాక్టర్లకు ఉపాధి లభిస్తుందని చెప్పుకొచ్చారు. మున్సిపల్ శాఖను స్వయంగా పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఆ శాఖలో జరుగుతున్న అక్రమాలపై దృష్టి సారించాలని కోరారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు.

## రేషన్ షాపుల పునఃప్రారంభం

**(1వపేజీ తరువాయి)**రేషన్ షాపుల స్థానంలో రేషన్ వాహనాల్ని ప్రారంభించారు. ఇప్పుడు అవి కాస్తా రద్దు కావడంతో తిరిగి లబ్దిదారులు రేషన్ షాపులకు క్యూ కట్టారు. రేషన్ సరకుల్ని ఇవాళ్టి నుచి 15వ తేదీలోపు ఈ షాపుల్లోనే అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఉదయం, సాయంత్రం వేళల్లో రేషన్ షాపుకు వెళ్లి సరకులు తీసుకునేలా ఏర్పాట్లు చేశారు. అలాగే రేషన్ సరకుల లభ్యత, ఇతర వివరాలను లబ్దిదారులకు అందించేందుకు డీలర్లతో వాట్సాప్ గ్రూపుల్ని ఏర్పాటు చేయించారు. వీటి ద్వారా లబ్దిదారులకు అన్ని వివరాలు అందించనున్నారు. రేషన్ దుకాణాలతో పారదర్శక ప్రజా పంపిణీ జరుగుతుందని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఇవాళ ఉదయం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియోజకవర్గం పిఠాపురంలో ఆయన రేషన్ షాపును పునఃప్రారంభించారు. 29,761 రేషన్ షాపుల ద్వారా 1.46 కోట్ల కుటుంబాలకు సరుకుల పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ నుంచైనా రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించామన్నారు. 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగుల ఇళ్ల వద్దకే రేషన్ అందిస్తామన్నారు. రేషన్ దుకాణాల ద్వారా పంపిణీతో ప్రభుత్వానికి రూ.385 కోట్లు ఆదా అవుతుందన్నారు.

## జూన్ 10న మావోయిస్టుల భారత్ బంద్

**(1వపేజీ తరువాయి)**తేయినప్పటికీ ప్రభుత్వాలు స్పందించకపోవడంతో ప్రస్తుతం మావోయిస్టులపై ప్రభుత్వం చేస్తున్న ఆపరేషన్ కు వ్యతిరేకంగా మావోయిస్టు పార్టీ భారత్ బంద్ కు పిలుపునిచ్చింది. జూన్ 11 నుండి మావోయిస్టు అమరవీరుల స్మారక సభలు మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కు వ్యతిరేకంగా కేశవరావుతో పాటు దళ సభ్యుల మృతికి నిరసనగా జూన్ 10వ తేదీన భారత్ బంద్ నిర్వహించాలని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది. అంతేకాదు జూన్ 11వ తేదీ నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు మృతి చెందిన మావోయిస్టు అమరవీరుల స్మారక సభలను నిర్వహించనున్నట్టుగా వెల్లడించింది. ఇప్పటివరకు 540 మందిని పోగొట్టుకున్నాం 2024 నుంచి ఇప్పటివరకు 540 మంది మావోయిస్టులు భద్రతా దళాలు జరిపిన ఎదురు కాల్పుల్లో మృతి చెందారని మావోయిస్టు పార్టీ పేర్కొంది. ఇటీవల తెలంగాణ ఛత్తీస్గడ్ సరిహద్దు జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో మొత్తం 27 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించింది. తాము శాంతి చర్చలు జరపాలని కోరుతున్నామని, అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ఆపడం లేదని మావోయిస్టు పార్టీ పేర్కొంది. మావోయిస్టుల భారత్ బంద్ సక్సెస్ అవుతుందా లేదా? గత రెండు నెలలుగా తాము సంయమనం పాటించామని, కేంద్ర రాష్ట్ర ఫాసిస్ట్ వైఖరికి నిరసనగా ప్రస్తుతం జూన్ 10వ తేదీన భారత్ బంద్ కు పిలుపునిస్తున్నట్లు మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ ఈ మేరకు లేఖను విడుదల చేశారు. మరి మావోయిస్టులు ప్రకటించిన ఈ భారత్ బంద్ సక్సెస్ అవుతుందా?

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ సోమవారం 02 । జూన్ । 2025

## రైలు పట్టాలపై పొడవైన ఐరన్ పైపు.. అప్రమత్తతతో తప్పిన ప్రమాదం



**లక్నో-నవభూమి:** రైలుకు ప్రమాదం కలిగించేందుకు ముష్కరులు ప్రయత్నించారు. రైలు పట్టాలపై పొడవైన ఐరన్ పైపు, సిమ్మెంట్ పైపు ఉంచారు. లోకోపైలట్స్ సకాలంలో గుర్తించి రైలును నిలిపివేశారు. దీంతో రైలు పట్టాలు తప్పే ప్రమాదం తప్పింది. ఉత్తరప్రదేశ్‌లోని షామ్లి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం రాత్రి వేళ బల్వా గ్రామం సమీపంలోని రైలు పట్టాలపై పది అడుగుల పొడవైన ఇనుప పైపు, సిమ్మెంట్ పైపును ముష్కరులు ఉంచారు. సహరాన్‌పూర్ నుంచి ఢిల్లీకి వెళ్తున్న ప్యాసింజర్ రైలు లోకోపైలట్స్ సకాలంలో దీనిని గుర్తించారు. ఎమర్జెన్సీ బ్రేకులు వేసి రైలును నిలిపివేశారు.

కాగా, రైల్వే అధికారులు, పోలీసులకు ఈ సమచారం ఇచ్చారు. దీంతో వారు అక్కడకు చేరుకున్నారు. రైలు పట్టాలపై ఉంచిన పది అడుగుల పొడవైన ఇనుప పైపు, సిమ్మెంట్ గొట్టాన్ని పరిశీలించారు. రైలు డ్రైవర్ అప్రమత్తత వల్ల ప్రమాదం తప్పిందని పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. బాధ్యులైన వారిని అరెస్ట్ చేస్తామని అన్నారు.మరోవైపు ఈ సంఘటన నేపథ్యంలో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలకు కొంతసేపు అంతరాయం ఏర్పడింది. ట్రాక్‌ను క్లియర్ చేసిన తర్వాత రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు. కాగా, ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## వికేంద్రీకరణతో సమ అభివృద్ధి

భారత్‌కు విదేశీ పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయిబీ భారతీయ యువజనులేమో మెరుగైన విద్యకు విదేశాలకు వెళ్లుతున్నారు! ఆ విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత అక్కడే ఉపాధి అవకాశాలు అన్వేషించుకుని స్థిరపడుతున్నారు. ఈ రెండు వాస్తవాలు వర్తమాన భారతీయ సమాజ విచిత్ర వైరుధ్యాలు కావూ?ప్రభవిస్తున్న నవ భారతంలో వాణిజ్య, పారిశ్రామిక, సేవా రంగాలలో భారీ పెట్టుబడులతో విదేశీ సంస్థలు ప్రవేశిస్తుండగా, సరైన ఉపాధి, విద్యావకాశాలు లేక భారతీయ యువత విదేశాలకు వెళ్లుతోంది. నెలకు సగటున 450 కోట్ల డాలర్ల విదేశీ పెట్టుబడులు వస్తున్నాయి. ఇది, నిస్సందేహంగా భారత్ శీఘ్ర పురోగతికి ఒక సూచిక. అయితే నెలకు సగటున రెండు లక్షల మంది ఉపాధి అవకాశాలను వెతుక్కుంటూ విదేశాలకు వెళ్లవలసి రావడం తిరోగమనానికి సంకేతమనేది అవిస్మరణీయం.విదేశీ పెట్టుబడులను అత్యధికంగా సాధించే రాష్ట్రం గుజరాత్. అయితే అక్రమ మార్గాల్లో అమెరికాకు వెళ్లుతున్న వారిలో అత్యధికంగా ఉంటున్నవారు గుజరాతీ యువజనులే అన్నది ఒక కఠోర వాస్తవం. అత్యధిక విదేశీ పెట్టుబడులను పొందే దేశం చైనా. చైనా పౌరులు ఎవరూ ఉపాధి వలసలకు స్వదేశ సరిహద్దులు దాటి వెళ్లరు మరి.

మౌలిక సదుపాయాల వసతులతో పాటు పరిశ్రమలో పని చేయడానికి అవసరమైన మానవ వనరులు కూడ చాలా అవసరమనే విషయాన్ని భారతీయ పాలకులు విస్మరిస్తున్నారు. తమ యువతకు సాఫ్ట్‌వేర్ శిక్షణ ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలు అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ సంస్థలు తమ వద్దకు వచ్చే విధంగా చేసుకోవడంలో సఫలమయ్యాయి. ఈ సాఫల్యతను ఇతర రంగాలలోనూ మరింతగా సాధించవలసిన అవశ్యకత ఉంది.

విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో దక్షిణాదిలో ప్రథమ స్థానం తమిళనాడుదే అని మరి చెప్పనవసరం లేదు. ఐటితో పాటు ఇతర రంగాలను ఆ రాష్ట్రం వ్యూహాత్మకంగా అభివృద్ధి చేస్తోంది. ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ ఉత్పాదక రంగంలో విదేశీ పెట్టుబడులు సింహభాగం ఆ రాష్ట్రానికే వెళతాయి. ఈ రంగాలకు అవసరమైన నైపుణ్యతతో కూడిన మానవ వనరులను అభివృద్ధిపరచి విదేశీ సంస్థలకు అందుబాటులో ఉంచుతుంది. ఈ కారణాన శాంసంగ్‌తో సహా అనేక విదేశీ సంస్థలు తమిళనాడును ఎంచుకుంటున్నాయి. దేశంలో ఉత్పత్తి అయ్యే విద్యుత్ వాహనాలలో దాదాపు సగం వరకు ఒక్క తమిళనాడు నుంచే వస్తున్నాయి. విద్యుత్ వాహనాల ఉత్పత్తిలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వియత్నాం కంపెనీ విన్ ఫాస్ట్ రూ. 16 వేల కోట్ల రూపాయల పెట్టుబడికి తమిళనాడునే ఎంచుకున్నది. ఈ ఒక్క పరిశ్రమతో 20 వేల మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయి. పైగా తమిళనాడులోని విభిన్న ప్రాంతాలలో క్లస్టర్ల ఏర్పాటుతో సమ అభివృద్ధికి ఆస్కారమేర్పడుతుంది.

ఐటి నైపుణ్యత అభివృద్ధి ద్వారా అటు పెట్టుబడులు ఇటు ఉపాధి అవకాశాలను పెంపొందించిన అనుభవంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పుడు చమురు రంగంలో పెట్టుబడులతో పాటు పెట్రో కెమికల్స్ విశ్వవిద్యాలయంపై దృష్టి పెట్టారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే అంతగా అనుకూల పరిస్థితులు లేకున్నా ఉత్తరప్రదేశ్‌కు సైతం విదేశీ పెట్టుబడులు భారీగా రావడం గమనార్హం. తెలంగాణ సైతం విదేశీ పెట్టుబడుల విషయంలో ప్రశంసనీయమైన రీతిలో ముందుకు వెళ్లుతోంది. ఖాళీ ఖజానాతో తాము అధికార బాధ్యతలు స్వీకరించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరుచు ప్రస్తావిస్తుంటారు. ఇది, స్థానిక రాజకీయ కోణంలో అనుకూలిస్తున్నా పెట్టుబడుల దృక్పథంతో పరిశీలిస్తే ప్రతికూలంగా మారే పరిస్థితులు ఉన్నాయి. అయినప్పటికీ తెలంగాణకు విదేశీ పెట్టుబడులు వస్తుండడం హర్షణీయం. గత ప్రభుత్వం తరహా కార్పొరేటీకరణ, ప్రచార అర్భాటం లేకుండా రేవంత్ సర్కార్ ఈ దిశగా వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో తెలంగాణలో అదానీ పెట్టుబడులను ఒక వ్యాపారాత్మక దృష్టితో చూడాలి కానీ రాజకీయ కోణంతో కాదు. కేరళలో వామపక్ష ప్రభుత్వం కూడా అదానీ పెట్టుబడులను స్వాగతించిందనే విషయాన్ని విస్మరించకూడదు.అధికార బాధ్యతలు స్వీకరించిన కొద్ది వారాలకే రేవంత్‌రెడ్డి ప్రపంచ పెట్టుబడుల సదస్సులో పాల్గొనడానికి స్విట్జర్లాండ్ వెళ్లారు. గత ప్రభుత్వ హయాంతో పోల్చితే ఈ సారి 33 శాతం అదనంగా పెట్టుబడులను తెలంగాణ సాధించినట్లుగా కేంద్రం విడుదల చేసిన గణంకాలు వెల్లడించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తెలంగాణకు వచ్చిన రూ. 12,864 కోట్లు హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాలకు రావడం జరిగింది. పెట్టుబడులకు తోడుగా రేవంత్‌రెడ్డి సర్కార్ స్కిల్ యూనివర్శిటీని కూడా శరవేగంగా అభివృద్ధి చేస్తోంది. పెట్టుబడులతో రాష్ట్రానికి వచ్చే పారిశ్రామికవేత్తల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యత కల్గిన యువతను అందించే ఈ విశ్వవిద్యాలయం మదుపుదారులకు అదనపు ఆకర్షణగా ఉంటుందనడంలో సందేహం లేదు, పెట్టుబడులతో పాటు ఈ విశ్వవిద్యాలయ ప్రాంగణాలను హైద్రాబాద్‌ను దాటి ఇతర ప్రాంతాలలోను విస్తరింప చేసే దిశగా అలోచించాలి.పెట్టుబడులను ఆకర్షించడంలో దేశీయంగా తమిళనాడు, అంతర్జాతీయంగా చైనా, సౌదీ అరేబియాలు అనుసరించే విధానాలను ఆదర్శంగా తీసుకోవలిసిన అవసరమున్నది. విదేశీ పెట్టుబడుల ద్వారా తెలంగాణలో ఉత్పన్నమయ్యే అభివృద్ధి, ఉపాధి అవకాశాలను సమరీతిలో వికేంద్రీకరిస్తే ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లవుతుంది.

# విద్యుత్ వాహనాలకు కొత్త విధానం



అన్ని దేశాలు తమ సమస్త వాహనాలను విద్యుద్దీ కరించవలసిన అవసరమున్నది. ఇందుకు మూడు కీలక కారణాలు ఉన్నాయి. అవి: మొదటిది%-% వాతావరణ మార్పు. రవాణా రంగం చమురు%-% పెట్రోల్, డీజిల్ %-% ను భారీ పరిమాణంలో వినియోగించుకుంటున్నది. ప్రపంచ వ్యాప్తంగా వార్షిక కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలలో రవాణా రంగం వాటా ఇంచుమించు 15 శాతంగా ఉన్నది. చమురుకు ప్రత్యామ్నాయంగా విద్యుత్‌ను వినియోగించుకునే జీరో%-%ఎమిషన్ వెహికల్స్ లేదా విద్యుత్ వాహనా(ఈవీ)లను కాలుష్యకారక ఉద్గారాల సమస్యకు పరిష్కారంగా పరిగణిస్తున్నారుబీ రెండు స్థానిక కాలుష్యాన్ని తగ్గించేందుకు పెట్రోల్, డీజిల్ వాహనాల స్థానంలో జీరో%-%ఎమిషన్ వాహనాలను వినియోగించుకోవాలి. ఇది మన నగరాలను కాలుష్యరహితంగా ఉంచేందుకు చాలా ముఖ్యంబీ మూడు%-% వాహనాల విద్యుద్దీకరణ వల్ల చమురు వినియోగం తగ్గిపోయి విలువైన విదేశీమారక ద్రవ్యం ఆదా అవుతుంది. ఈ మూడు కారణాలు సుసంగతమైనవే. అయితే ఇవి మాత్రమే ఆవశ్యక మార్పుకు దోహదం చేయలేవు. విద్యుత్ వాహనాల విషయంలో మనం ఏం చేస్తున్నాం, ఎందుకు చేస్తున్నాం అనేదాన్ని సమీక్షించుకోవాలి. తద్వారా వాహన విద్యుద్దీకరణ ఎజెండాను పటిష్ఠంగా అమలుపరచుకోవడమే కాకుండా తక్షణమే అవసరమైన ప్రయోజనాలను పొందగలుగుతాం. నగరాలలో వాహనాల విద్యుద్దీకరణ వల్ల పలు ప్రయోజనాలు సంయుక్తంగా సమకూరుతాయి. వాయు కాలుష్యం తగ్గుతుంది, విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుందిబీ హరిత గృహ వాయు ఉద్గారాల నివారణతో విశేష లబ్ధి చేకూరుతుంది. 2030 సంవత్సరం నాటికి దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం ఏ స్థాయిలో ఉంటుందో 2019లో నీతి ఆయోగ్ అంచనా వేసింది: ఈవీల విక్రయాలు కొత్త వాణిజ్యకారుల అమ్మకాలలో 70 శాతంబీ ప్రైవేట్ కారులలో 30 శాతం, బస్సుల అమ్మకాలలో 40 శాతం, ద్విచక్ర, త్రిచక్ర వాహనాల అమ్మకాలలో 80 శాతం మేరకు ఉండాలి.2025 సంవత్సర నడిమికాలానికి మనం ఆ లక్ష్య పరిపూర్తికి చాలా దూరంలోనే ఉండిపోయాం. ఒక్క త్రిచక్ర వాహనాల విషయంలో మాత్రమే పురోగతి కనిపిస్తోంది. మనం శ్వాసిస్తున్న విషవాయువులకు కారణం పెద్ద వాహనాలు అన్న వాస్తవాన్ని విస్మరించలేం. ఏ ఏ రకం వాహనాలు%-% బస్సులు, లారీలు, కార్లు మొదలైనవి ఏ స్థాయిలో వాయు కాలుష్యానికి కారణమవుతున్నాయనే విషయాన్ని అటుంచి, రోడ్లపై ఆయా వాహనాల సంఖ్య లెక్కకు మిక్కుటంగా ఉండడంతో రద్దీ విపరీతంగా పెరిగిపోయి వాయు కాలుష్యం విపరీతంగా పెరిగిపోతోంది. ఈ దృష్ట్యా వాయు కాలుష్య నియంత్రణ విధిగా కాలుష్యకారకం కాని వాహనాల వినియోగం పెరుగుదలకు, రోడ్లపై మొత్తంగా వాహనాల సంఖ్య తగ్గుదలకు దోహదం చేయాలి. ఈ శతాబ్ది తొలినాళ్లలో ఢిల్లీలో కంప్రెస్డ్ నేచరల్ గ్యాస్ (సీఎన్‌జీ)తో నడిచే వాహనాలను వినియోగించడం ప్రారంభమయింది. ఏ నగరంలో అయినా బస్సులు, టాక్సీలు, ఆటో రిక్షాలు ప్రయాణం చేసిన దూరం అధికంగా ఉండడం కద్దు. ఇది ఢిల్లీలో మరీ ఎక్కువగా ఉంటుంది. వాహనాలు ప్రయాణం చేసిన దూరం ఎంత ఎక్కువగా ఉంటుందో వాటి నుంచి ఉద్గారాలు కూడా అంత అధికంగా ఉంటాయని నిపుణులు నిర్ధారించారు. ఢిల్లీలో వాయు కాలుష్య నియంత్రణ కథ సవ్యంగా సాగలేదు. సీఎన్‌జీ వాహనాలను ప్రవేశపెట్టిన రెండు దశాబ్దాల తరువాత కూడా రోడ్లపై వాహనాల సంఖ్యను తగ్గించేందుకు వీలుగా ప్రజా రవాణా వ్యవస్థను తగిన విధంగా మెరుగుపరచలేదు. దేశ రాజధాని నగరంలో ప్రతిరోజూ దాదాపు 1800 కొత్త వ్యక్తిగత వాహనాలు రోడ్డెక్కుతున్నాయి. వీటిలో ప్రైవేట్ వాహనాలు 500కు పైగా ఉంటున్నాయి. దేశవ్యాప్తంగా ప్రతిరోజూ 10,000కు పైగా కొత్త ప్రైవేట్ కార్లు రోడ్ల మీదకు వస్తున్నాయి. ఆసేతు హిమాచలం రహదారులపై నానా రకాల వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగిపోతోంది. కొత్త ఫ్లైఓవర్లు, సరికొత్త రోడ్లు ఎన్ని నిర్మించినా వాహనాల రాకపోకలకు తరచు అంతరాయమేర్పడుతూనే ఉంది. ప్రజలు ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకుంటున్నారు.

వాహనాల గమన వేగం తగ్గిపోతోంది. ఈ పరిస్థితుల పర్యవసానాలను సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్‌లోని నా సహచరులు సమగ్రంగా అధ్యయనం చేశారు. ఇందులో భాగంగా రెండు ప్రదేశాల మధ్య ప్రయాణించడానికి ఎంత సమయం పడుతుందో వివరణాత్మక రికార్డు నందించే 'గంటవారీ ప్రయాణ సమయ డేటా' (%ఎశీబతీశ్రీఎ్‌ తీఖజవత్రీ ్‌అఎవ ఏఖ%)ను విశ్లేషించారు. ఢిల్లీలో, వాహనాల సగటు వేగం రోడ్లపై వాహనాల రద్దీ ఉదయం పూట అత్యంత రద్దీగా ఉన్న వేళల్లో వాహనాల సగటు వేగం 41 శాతం తగ్గిపోతుందని, సాయంత్రం పూట రద్దీ తీవ్రంగా ఉన్న సమయంలో 56 శాతం తగ్గుతుందని వెల్లడయింది. నగరాలలో వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం 2019లో ప్రవేశపెట్టిన నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్‌సీఏపీ) కాలుష్యకారక వాయువులను ఉద్గారించని వాహనాల సంఖ్య పెరుగుదలకు, రోడ్లపై రాకపోకలు సాగించే మొత్తం వాహనాల సంఖ్య తగ్గుదలకు తోడ్పడాలి. కొత్త విద్యుత్ వాహనాల సంఖ్యను పెంచడమే కాదు, ట్రాఫిక్‌లో వాటి మోడల్ వాటా (ఇతర రకాల వాహనాలతో పోలిస్తే ఈవీలు అయిన వాహనాల నిష్పత్తిని సూచిస్తుంది) ఇతోధికంగా పెరగవలసి ఉన్నది. ఇందుకు అనుగుణంగా నగరాలలో ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచాలి. ఇది జరిగినప్పుడు మాత్రమే మనం నిర్మలమైన గాలిని శ్వాసించగలుగుతాం. దైనందిన రాకపోకలపై సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోగలుగుతాం. ఆఖరుగా అసలు ప్రశ్న : భారత్‌లో గానీ, మిగతా ప్రపంచ దేశాలలో గానీ ప్రైవేట్ విద్యుత్ వాహనాల అవసరం నిజంగా ఉన్నదా?


## తెలంగాణ మట్టి పరిమళాన్ని తన చేతి రాతల్లో

# పరిమళింప చేస్తున్న డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్



తెలంగాణ మట్టి పరిమళాన్ని తన రచనల్లో ప్రజలకు పంచుతున్న రచయిత, హైదరాబాద్ సిరీఫ్ హమారా అంటూ రచనలో నినదించిన చరిత్రకారులు , తెలంగాణలోని వాడుక పద కోశాలతో రచనలు చేసి చరిత్రకు ఏ క్కని చరిత్రకారుల జీవన గాథలను వారి రచనలను బయటి ప్రపంచానికి తెలియజేస్తున్న చరిత్ర పరిశోధకునిగా ఎన్నో అవార్డులు, పురస్కారాలు, సాహితీ పురస్కారాలు అందుకుంటున్న రచయిత డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్. ఆయన రచనలను సేవలను గుర్తించిన ఆది – హిందూ సోషల్ లీగ్ సర్వీసెస్ సంస్థ భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ కు 2025 సంవత్సరపు సాఫల్య పురస్కారం అందించి గౌరవించారు . తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి 129 వ జయంతి ఉత్సవాల సందర్భంగా డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ కు పురస్కారం అందించారు.

డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లైబ్రేరియన్ గా పనిచేస్తూ చరిత్ర పరిశోధకులుగా మారారు ఆయన పరిశోధించిన అంశాలను రచనలు చేసి రచయితగా మారారు . తెలంగాణ పత్రికారంగం చరిత్ర పరిశోధనలు షబ్నవీస్ నవలను ప్రచురించారు, ఆ తరువాత దస్త్రం, హైదరాబాద్ సిరీఫ్ హమారా , తెలంగాణ సాయుధ పోరాటం, తెలంగాణ సాహిత్య వ్యాసాలను క్రూడీకరించి దుర్భిని , తెలుగు కథత్మ , వట్టి కోట అల్వార్ స్వామి జీవిత చరిత్ర , షోయబుల్లాఖాన్ జీవిత చరిత్ర , జర్నలిస్టుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాత్ర , చరిత్ర కోణంలో దాగిన గాజుల లక్ష్మీనరసింహ శెట్టి రచన, ఇమానం , పెయింటర్ కుమారస్వామి జీవిత చరిత్ర, కొండా లక్ష్మణ్ బాపూజీ , జ్యోతిబాపూలే , సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రలు , ఇంగుళం , ఆధిపత్య కులాల్లో బీసీల పాత్ర, పెరియార్ రామస్వామి ముచ్చట్లు , హైదరాబాద్ కేంద్రంగా పనిచేసిన దళిత ఉద్యమ వేగుచుక్క భాగ్యరెడ్డివర్మ జీవిత చరిత్ర ఇలా సుమారు 40 రచనలు చేశారు. మరో 40 రచనలను తోటి రచయితలు మిత్రులు, సాహితీవేత్తలతో కలిసి తన అభిప్రాయాలను రచనలు పంచుకున్నారు.





**యాదాద్రి జిల్లా నివాసి**

డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ యాదాద్రి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామ నివాసి వారి తల్లిదండ్రులు వజ్రమ్మ స్వామిలు ప్రాథమిక విద్యను స్థానికంగా పూర్తి చేసిన ఆయన ఉస్మానియా యూనివర్సిటీలో ఎంసీజే మాస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం లో చేరారు , అక్కడే ఎం ఎల్ ఐ ఎస్ సి మాస్టర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ పూర్తి చేశారు . అనంతరం ఇటీవల లైబ్రరీ సైన్స్ లో పీహెచ్డీ డాక్టరేట్ పట్టా పొందారు .

**జర్నలిజం – ప్రభుత్వ ఉద్యోగం**

ఉస్మానియా యూనివర్సిటీలో జర్నలిజం పూర్తి అయిన తర్వాత 1990 – 93 వరకు ఉదయం దినపత్రికలో జర్నలిస్టుగా పనిచేశారు . 1993 లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లైబ్రేరియన్ గా ఉద్యోగం పొందారు . ప్రస్తుతం డిగ్రీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ గా సేవలందిస్తున్నారు .

పాఠ్యాంశ గ్రంథ రచన కమిటీ సభ్యులుగా 1- 10 తరగతి వరకు తెలంగాణ పాఠ్య ప్రణాళిక నిర్ణయాక కమిటీలో భాగ్యస్వామ్యంగా ఉన్నారు. తెలుగు అకాడమీలో తెలంగాణ ఆధునిక సాహిత్యం చరిత్ర రచన లో ఉన్నారు, తెలంగాణ సారస్వత పరిషత్ కోసం కథానిక పై రచనలు చేశారు , కొంతకాలం తెలుగు యూనివర్సిటీలో డిప్యూటేషన్ పై కూడా పనిచేశారు







**పురస్కారాలు**

చరిత్ర పరిశోధకులుగా , రచయితగా ఆయన చేసిన రచనలు గుర్తించి రావి చెట్టు రంగారావు స్మారక అవార్డును ప్రధానం చేశారు , విశాల సాహిత్య అకాడమీ అవార్డు నందుకున్నారు , ఉత్తమ సాహితీవేత్తగా 2016 న తెలంగాణ ప్రభుత్వ పురస్కారాన్ని పొందారు , తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం అందుకున్నారు, తాను రచించిన దుర్భిని నవల రచనకు తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ విమర్శ గ్రంథం గా గుర్తించి అవార్డునందించారు , తాజాగా భాగ్యరెడ్డి వర్మ మెమోరియల్ ట్రస్ట్ ఆది – హిందూ సోషల్ లీగ్ సర్వీసెస్ వారు భాగ్యరెడ్డివర్మ స్మారక పురస్కారాన్ని అందించారు మరియు సురవరం ప్రతాపరెడ్డి జయంతోత్సవం సందర్భంగా సాహితీ పురస్కారాలు అందించారు .

తన రచనలో తెలంగాణ మట్టి వాసన ను భాషా పదాలతో కూడిన రచనలను చేశారు. చాలా రచనలు నవలలకు హైదరాబాద్ వాడుక భాషలోనే తెలుగు ఉర్దూ పదాలను కలిపే టైటిల్ లను పెట్టారు ఇది ఒక కొత్త ఒరవడికి నిదర్శనం ఒకవైపు ఉద్యోగం చేస్తూ మరోవైపు చరిత్ర పరిశోధన చేసి చరిత్రకారుల జీవిత విశేషాలు వారి యొక్క సేవలను నేటి సమాజానికి తెలియటం కోసం నిరంతరం డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ కృషి చేస్తున్నారు.

నిజాం స్టేట్ హైదరాబాదులో ప్రజల కోసం పనిచేసిన నాటి నాయకులు చరిత్రకారుల చరిత్రలను వెలికి తీసిన సంగిశెట్టి శ్రీనివాస్. హైదరాబాద్ నిజాం స్టేట్ కు దళితులకు ఎంతో అనుబంధం ఉందని ఆది హిందూ సోషల్ లీగ్ ఉద్యమ నిర్మాత భాగ్యరెడ్డి వర్మ, బిఎస్ వెంకట్రావు, బత్తుల శ్యాంసుందర్ ఇలాంటి నాయకుల చరిత్ర ను వెలికి తీసి ప్రజల ముందు ఉంచారు . దళితో ద్యమ వేగుచుక్క భాగ్యరెడ్డి వర్మ అనే పుస్తకాన్ని ఇంతకుముందే రాశారు . తాజాగా భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతి సందర్భంగా ఆది హిందూ భాగ్యరెడ్డి వర్మ రచనలు ప్రసంగాలు అనే పుస్తకాన్ని రవీంద్ర భారతి లో జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు. ఇలా తెలంగాణ పల్లెల్లో, హైదరాబాద్ మహానగరంలో ని వందేళ్ల పూర్వ చరిత్రను వెలికి తీసి నేటి సమాజానికి ఆ మట్టి పరిమళాన్ని అందిస్తున్న మహోన్నత వ్యక్తి డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ .

అస శ్రీరాములు
సీనియర్ జర్నలిస్ట్
9440037196

భక్తి

# నాగ సాధువులు.. రహస్యాలు



ప్రయాగరాజ్ వేది కగా మహా కుంభమేళ జరుగుతోంది. కోట్లాది మంది భక్తులు ఈ మహా కుంభమేళకు హాజరవుతోన్నారు. అలాగే లక్షలాది మంది నాగ సాధువులు సైతం ఈ మహాకుంభ మేళలకు తరలి వస్తున్నారు. వీరు పొడవాటి జుట్టుతోపాటు భారీ గడ్డం, మీసాలతో ఈ మహా కుంభమేళకు పొటెత్తుతోన్నారు. అయితే నాగ సాధువులు.. తమ జుట్టును కత్తిరించుకోరు ఎందుకు? దీని వెనుక ఏమైనా రహ్యసం ఉందా? అంటే.. వీరు.. జుట్టు కత్తిరించుకోరు. దీంతో వారు ప్రాపంచిక బంధాలు, కోరికలతోపాటు భౌతిక సుఖాలను సైతం వదులుకొన్నారని సూచిస్తుంది. అతని సాధనతోపాటు తపస్సులో భాగం వీటిని పెంచుతారు. హిందూ మత విశ్వాసాల ప్రకారం.. తల, గెడ్డం వెంట్రుకలు పెరగడం.. వారి ఆధ్యాత్మిక శక్తిని సంరక్షించడంలో సహాయ పడుతుంది. ఇది ధ్యానంతోపాటు యోగాలో ప్రయోజనకరంగా పరిగణిస్తారు.


అంతేకాదు.. జుట్టుతోపాటు గడ్డం పెరగడం అనేది ప్రకృతితో వారి మమేకమైన తీరుతోపాటు జీవితం యొక్క సరళతను కూడా సూచిస్తుంది. నాగ సాధువులు తమ జుట్టును దువ్వుకోరు, తలస్నానం చేయరు. నూనె సైతం పెట్టరు. అలా వదిలేస్తారు. దీంతో శివుడి ఎలా అయితే తన జుట్టును వదిలేస్తారో.. అలాగే వీరు సైతం వదిలేస్తారు.

ఇక శివుడిని 'జటాధారి' అని కూడా పిలుస్తుంటారు. కాబట్టి ఇది శివుని పట్ల వారి భక్తితోపాటు సాధనకు సంకేతంగా భావిస్తారు. ఇక నాగ సాధువులు శివుడిని పూజిస్తారు, అందుకే వారు శివుడిని సంతోషంగా ఉంచడానికి ఇలా చేస్తారని కూడా పలువురు బలంగా నమ్ముతారు. కొంతమంది నాగ సాధువులు తమ జుట్టు కత్తిరించుకుంటే దేవుడు తమపై కోపగించుకుంటాడని అంటుంటారు. దీని వల్ల తమ భక్తి అసంపూర్ణంగా మిగిలి పోతుందని భావిస్తారు. దీంతో వారు ఏ తపస్సు చేసినా దాని ఫలం లభించదు. అందుకే నాగాలు ఎప్పుడూ జుట్టు మాత్రం కత్తిరించుకోరు.

నాగ సాధువుగా మారే ప్రక్రియ చాలా సుదీర్ఘమైనది. అంతేకాదు చాలా కష్టాలతో కూడుకున్నది. తొలుత అన్వేషకులు విభాగంలో చేరడానికి సుమారు 6 సంవత్సరాలు పడుతుంది. నాగ సాధువు కావడానికి.. సాధకులు మూడు దశలను దాటాల్సి ఉంది. అందులో తొలి దశ మహా పురుషుడు, రెండవ దశ అవధూతుడు, మూడవ దశ దిగంబరుడు. తుది తీర్మానం తీసుకునే వరకు.. ఇంకా చెప్పాలంటే.. నాగ సాధువులుగా మారే వరకు కొత్త సభ్యులు లుంగీలు మాత్రమే ధరించాల్సి ఉంటుంది. కుంభమేళాలో ఆఖరి ప్రతిజ్ఞ చేసిన అనంతరం.. లుంగిని విడిచిపెట్టి.. తన జీవితాంతం దిగంబరుడిగా ఉండాల్సి వస్తోంది. ఒకరు నాగ సాధువు అయినప్పుడు, అతని జుట్టు మొదటి సారి కత్తిరించబడుతుంది. దీని తర్వాత అతను తన జీవితాంతం జుట్టు కత్తిరించకుండానే ఉంటాడు ప్రయాగలో జరిగిన కుంభమేళ నుంచి ప్రారంభించ బడిన నాగ సాధువు రాజేశ్వర్ అని పిలువబడతాడు. ఎందుకంటే అతను త్యజించిన తర్వాత రాజయోగాన్ని పొందాలని కోరుకుంటాడు. ఉజ్జయిని కుంభమేళ నుంచి దీక్ష తీసుకునే సాధువులను ఖూనీ నాగులంటారు. వారి స్వభావం చాలా దూకుడుగా ఉంటుంది. హరిద్వార్‌లో దీక్ష తీసుకునే నాగ సాధువులను బర్ఫానీలని పిలుస్తారు. వీరు ప్రశాంత స్వభావం కలిగి ఉంటారు. నాసిక్ కుంభంలో దీక్ష తీసుకునే సాధువును ఖిచ్డీ నాగ అంటారు. వీరికి కూడా స్థిరమైన స్వభావం లేదని చెబుతారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 హైదరాబాద్ సోమవారం 02 । జూన్ । 2025





## ఇంట్లోకి చొరబడి.. పాలు, నెయ్యి తాగిన ఎలుగుబంటి



జైపూర్: ఒక ఎలుగుబంటి ఇంట్లోకి చొరబడింది. ఆ ఇంట్లో ఉన్న పాలు, నెయ్యి తాగింది. తాపీగా ఆ ఇంటి నుంచి బయటకు వచ్చింది. రాజస్థాన్‌లోని భరత్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. రణతంబోర్ టైగర్ రిజర్వ్ సమీపంలో ఉన్న బజోలి గ్రామస్తులు క్రూర మృగాల భయంతో జీవిస్తున్నారు. తాజాగా ఒక ఎలుగుబంటి రాత్రివేళ గ్రామంలో తిరుగుతున్నది. ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలు తింటున్నది.కాగా, రాత్రి వేళ తలుపులు, కిటికీలు మూసి ఉన్న ఒక ఇంటిని ఎలుగుబంటి లక్ష్యంగా చేసుకున్నది. డోర్ ధ్వంసం చేసి లోనికి ప్రవేశించింది. ఆ ఇంట్లో ఉన్న పాలు, నెయ్యి తాగింది. పెరుగు ప్యాకెట్‌ను నోట కరుచుకుని ఆ ఇంటి నుంచి బయటకు వచ్చింది.మరోవైపు ఇది చూసి గ్రామస్తులు భయాందోళన చెందారు. అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆ ఎలుగుబంటిని వీలైనంత త్వరగా పట్టుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. కాగా, కొందరు వ్యక్తులు తమ మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిపై.. మహిళా ఎస్ఐ కాల్పులు




**లక్నో-నవభూమి:** బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడు ఒకచోట దాక్కున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో మహిళా ఎస్ఐ తన పోలీస్ బృందంతో కలిసి అక్కడకు వెళ్లారు. నిందితుడు కాల్పులు జరుపడంతో ఆమె ఎదురుకాల్పులు జరిపారు. ఎన్‌కౌంటర్‌లో గాయపడిన నిందితుడ్ని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఈ సంఘటన జరిగింది. నాలుగేళ్ల బాలికపై కమల్ కిషోర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. కేసు నమోదు చేసిన పోలీసులు పరారీలో ఉన్న నిందితుడి కోసం వెతికారు.కాగా, మే 28న మదేగంజ్ ప్రాంతంలో నిందితుడు కమల్ కిషోర్ దాక్కున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఈ కేసు దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ సకీనా ఖాన్ తన సిబ్బందితో కలిసి అక్కడకు వెళ్లారు. పోలీసులను చూడగానే నిందితుడు కమల్ కిషోర్ కాల్పులు జరిపాడు. అయితే ఎస్ఐ సకీనా ఖాన్ వెంటనే స్పందించారు. తన సర్వీస్ పిస్టల్‌తో కాల్పులు జరుపడంతో నిందితుడు గాయపడ్డాడు. కమల్ కిషోర్‌ను అరెస్టు చేసి చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనను డీఎస్పీ ధృవీకరించారు. నిందితుడిపై అనేక క్రిమినల్ కేసులు నమోదయ్యాయని తెలిపారు.

## ఆమె అరెస్ట్ సరికాదు.. విడుదల చేయండి.. ప్రధాని మోదీకి డచ్ ఎంపీ వినతి



పహల్గాం ఉగ్రదాడి కి వ్యతిరేకంగా 'ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సందర్భంగా సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టు పెట్టిందనే కారణంతో 22 ఏళ్ల లా స్టూడెంట్ శర్మిష్ఠ పనోలీ ని కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్టుపై తాజాగా డచ్ ఎంపీ గీర్ట్ వైల్డర్స్ స్పందించారు.సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఆధారంగా పోలీసులు శర్మిష్ఠను అరెస్ట్ చేయడం సరైన చర్య కాదని వైల్డర్స్ అభిప్రాయం వ్యక్తంచేశారు. కోల్‌కతా పోలీసుల చర్య దేశంలోని వాక్ స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ఉందని విమర్శించారు. శర్మిష్ఠను శిక్షించవద్దని కోరారు. ఎంతో ధైర్యవంతురాలైన శర్మిష్ఠను విడుదల చేయాలని, ఆ మేరకు అధికారులను ఆదేశించాలని ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం అందరి దృష్టి శర్మిష్ఠపైనే ఉందంటూ ఆమె ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు.ఆపరేషన్ సింధూర్‌పై స్పందించని బాలీవుడ్ నటులను ఉద్దేశించి శర్మిష్ఠ సోషల్ మీడియా వేదికగా ఇటీవల ఒక వీడియో పోస్టు చేసింది. దీనిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో వెంటనే తొలగించి క్షమాపణలు కోరింది. ఈ క్రమంలోనే ఆమెపై పలు ఫిర్యాదులు నమోదు కావడంతో పోలీసులు అరెస్టు చేశారు. అమెను కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం 14 రోజులపాటు జ్యుడీషియల్ కస్టడీ విధించింది.

## మాక్ డ్రిల్ సమయంలో తేనెటీగల దాడి.. పరుగులు తీసిన అధికారులు



**జైపూర్ -నవభూమి:** రాజస్థాన్ లోని పాకిస్థాన్ సరిహద్దు జిల్లాలతో పాటు, ఆ రాష్ట్రం అంతటా శనివారం 'ఆపరేషన్ షీల్డ్' పేరుతో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సమయంలో పలువురు అధికారులపై తేనెటీగలు దాడి చేశాయి. దీంతో వారంతా పరుగులు తీశారు. ఈ సంఘటన రియల్ మాక్ డ్రిల్‌ను తలపించింది. ఝులావర్‌లోని కాలిసింధ్ డ్యామ్ వద్ద మాక్ డ్రిల్ సందర్భంగా డ్రోన్ దాడి జరుగుతుందన్న పరిస్థితి నెలకొన్నది. అయితే అదే సమయంలో అక్కడున్న కలెక్టర్, ఎస్పీతో సహా చాలా మంది అధికారులు, ఉద్యోగులపై తేనెటీగలు దాడి చేశాయి. దీంతో వారంతా సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు.కాగా, మాక్ డ్రిల్‌లో భాగంగా రాజస్థాన్ అంతటా శనివారం రాత్రి 8 గంటల నుంచి వేర్వేరు సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. వివిధ నగరాల్లో 15 నిమిషాల నుంచి 25 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. బ్లాక్‌అవుట్ సమయంలో, ప్రజలు తమ ఇళ్ళు, షాపులు, కార్యాలయాల్లో లైట్లు ఆర్పివేశారు. రోడ్లపై వాహనాలు కూడా ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. హెడ్‌లైట్‌లను కూడా ఆపివేశారు. జైపూర్‌లోని ఖతిపురా రోడ్డులో ఉన్న ప్రభుత్వ స్కూల్ గ్రౌండ్‌లో డ్రోన్, క్షిపణి దాడులతో రియల్ టైమ్ మాక్ డ్రిల్ నిర్వహించారు.

## యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేరళ టూర్‌కు సీఎం అల్లుడే స్పాన్సర్..!



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత సైన్యానికి చెందిన సున్నితమైన సమాచారాన్ని పాకిస్థాన్ నిఘా సంస్థలకు చేరవేస్తున్నారన్న ఆరోపణలపై యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా ను అరెస్టు చేశారు. ఆమె కేరళ పర్యటనపై ఆ రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు కె సురేంద్రన్ సంచలన ఆరోపణలు చేశారు.కేరళ పర్యాటక శాఖ మంత్రి పీఏ మహమ్మద్ రియాస్ నేతృత్వంలో జ్యోతి మల్హోత్రా పర్యటనకు టూరిజం డిపార్ట్‌మెంట్ స్పాన్సర్ చేసిందని సురేంద్రన్ ఆరోపించారు. మహ్మద్ రియాస్ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ అల్లుడని, ఆయన నేతృత్వంలోని కేరళ పర్యాటక శాఖ పాకిస్థాన్ గూఢచారి జ్యోతి మల్హోత్రా కన్నూర్ ట్రిప్‌కు స్పాన్సర్ చేసిందని చెప్పారు. 'టూర్‌లో ఆమె ఎవరిని కలిసింది? ఎక్కడికి వెళ్లింది? అసలు ఆమె అజెండా ఏంటి? పాక్‌తో సంబంధాలు ఉన్న వ్యక్తికి కేరళలో రెడ్ కార్పెట్ ఎందుకు వేశారు?' అని సురేంద్రన్ ఎక్స్ ద్వారా ప్రశ్నించారు.ట్రావెల్ బ్లాగర్, యూట్యూబర్ అయిన జ్యోతి మల్హోత్రా ట్రావెల్ విత్ జో పేరుతో ఓ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తోంది. 2023లో పాక్‌కు వెళ్లిన సమయంలో ఆమెకు పాక్ హైకమిషన్ ఉద్యోగి అయిన డానిష్‌తో పరిచయమైంది. అనంతరం ఆమె ఆ దేశ గూఢచర్య సంస్థ ప్రతినిధులతో టచ్‌లోకి వెళ్లినట్లు తెలిసింది. ఆపరేషన్ సింధూర్ సమయంలోనూ జ్యోతి.. డానిష్‌తో మాట్లాడినట్లు సమాచారం. అందుకే పోలీసులు ఆమెను అరెస్టు చేశారు.ఎన్ఐఏ, ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు ఆమెను ప్రశ్నించారు. జ్యోతికి ఉగ్రవాదులతో సంబంధం ఉన్నట్లు, ఉగ్ర కార్యకలాపాల్లో పాలుపంచుకున్నట్లు ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు లభించలేదని పోలీసులు తెలిపారు.


# దేశంలో పెరిగిన కరోనా కేసులు




**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్, సింగ్‌పూర్, హాంకాంగ్ సహా ఆసియా దేశాల్లో కరోనా వైరస్ కేసుల మళ్లీ పెరుగుదల ఆందోళనకు గురిచేస్తోంది. ఇక, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజా గణాంకాల ప్రకారం, శనివారం ఉదయం నాటికి దేశంలో కోవిడ్-19 యాక్టివ్ కేసులు 3,395కి చేరాయి. గత వారంతో పోల్చితే దేశంలో కోవిడ్-19 కేసుల్లో 1,200 శాతం పెరుగుదల నమోదయ్యింది. మే నెల మొదటి వారం నుంచి మెల్లగా మొదలైన కోవిడ్ వ్యాప్తి.. మే చివరి నాటికి భారీగా పెరిగింది: మే 22 నాటికి దేశంలో 257 యాక్టివ్ కేసులు ఉండగా.. మే 26 నాటికి ఈ సంఖ్య 1,010కి చేరింది. కానీ, వారంలోనే జూన్ 1 నాటికి దాదాపు శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం వరకు 24 గంటల్లో దేశవ్యాప్తగా 685 కొత్త కేసులు నిర్ధారణ కాగా.. కరోనాతో మరో నలుగురు చనిపోయారు. అత్యధికంగా ప్రభావిత రాష్ట్రాల్లో కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, పశ్చిమ్ బెంగాల్, తమిళనాడు, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి.. కేరళలో అత్యధికంగా 1,336 కేసులు ఉండగా.. తర్వాతి స్థానాల్లో మహారాష్ట్ర( 467), ఢిల్లీ (375), గుజరాత్ (265), కర్ణాటక (234), పశ్చిమ్ బెంగాల్( 205), తమిళనాడు (185), ఉత్తరప్రదేశ్ (117) నిలిచాయి. రాజస్థాన్ ( 60), పుదుచ్చేరి ( 41), ఆంధ్రప్రదేశ్ (17), మధ్యప్రదేశ్ (16) వంటి రాష్ట్రాల్లో కేసులు స్వల్పంగా పెరుగుతున్నాయి.

%×జవీ=% డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహల్ ప్రకారం.. దేశంలో కరోనా కేసుల పెరుగుదలకు కొత్త వేరియంట్ల కారణమని తెలిపారు. దేశంలో కొత్త వేరియంట్లు ఉనికిలో ఉన్నాయని చెప్పారు. జేఎన్ 1, ఎన్బీ 1.8.1ల ప్రస్తుతం ప్రపంచ ఆరోగ్య సంస్థ పర్యవేక్షణలో ఉన్నాయి. ఈ వేరియంట్లు దక్షిణ, పశ్చిమ భారత్‌లో మొదలై ఇప్పుడు ఉత్తరాది వైపు విస్తరిస్తున్నాయని తెలిపారు.అయితే, ప్రస్తుతం కేసుల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కానీ, అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. "'ఈ వేరియంట్లు త్వరగా వ్యాపించినా, స్వల్ప లక్షణాలున్న కేసులే ఎక్కువగా కనిపిస్తున్నాయి.. ప్రస్తుతం ఇన్ఫెక్షన్ల తీవ్ర తక్కువగా ఉన్నందున పెద్దగా ఆందోళన అవసరం లేదు. అయినప్పటికీ, అప్రమత్తంగా ఉండటం ముఖ్యం' అన్నారు.ఇక, %ూఖీ.7, చీదీ%.1.8.1 వేరియంట్లను పర్యవేక్షణలో ఉంచాల్సినవిగా ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించింది. 'ఈ వేరియంట్లు మరింత తీవ్రమైన వ్యాధిని కలిగిస్తున్నాయని ఇప్పటివరకు ఎటువంటి ఆధారాలు లేవు. ప్రస్తుత టీకాలు కూడా ఈ వేరియంట్లపై సమర్థవంతంగా పనిచేస్తున్నాయి' అని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. అయితే, మాస్క్‌లు ధరించడం, చేతులు తరచూ శుభ్రం చేసుకోవడం, వృద్ధులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలున్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలని, లక్షణాలుంటే వెంటనే పరీక్ష చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.ఈసారి కోవిడ్ వ్యాప్తి తీవ్రంగా లేకపోయినా గతంలో కొత్త వేరియంట్ల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని సాధారణ జాగ్రత్తలు పాటించడం కీలకం.. ప్రభుత్వం, ఆరోగ్య వ్యవస్థల ద్వారా పర్యవేక్షణ కొనసాగిస్తున్నాయి.. ప్రజల సహకారం అత్యవసరం... భయపడాల్సిన అవసరం లేదు. కానీ అలసత్వం వద్దు!' అని ఐసీఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ బహల్ అన్నారు.

# బిలియన్ లీటర్ ఐడియా



**గుజరాత్-నవభూమి:** పాలు.. మనకు ఎంతో సులభంగా లభించే పోషకాహారం. పిల్లలు మొదలు పెద్దల వరకు అన్ని వయసుల వారూ పాల తాగడాన్ని ఇష్టపడతారు. పాలు తాగితే బలం వస్తుందనేది నమ్మకం. ఇప్పుడంటే పాలు విరివిగా లభిస్తున్నాయి. సందు చివరనున్న దుకాణానికి వెళ్తే.. పాల ప్యాకెట్ తెచ్చుకోవచ్చు. ఆన్‌లైన్లో ఆర్డర్ చేస్తే మనం లేచే సరికే గుమ్మం ముందు పాల ప్యాకెట్ ఉంటుంది. అయితే ఒకప్పుడు పరిస్థితి ఇలా ఉండేది కాదు. పాల కొరతతో దేశ ప్రజలు అల్లాడిపోయారు. అయితే శ్వేత విప్లవం కారణంగా భారత్‌లో పాల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ఒకప్పుడు పాల తలసరి లభ్యతలో అట్టడుగున ఉన్న భారత్.. నేడు పాల ఉత్పత్తిలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచింది. దీనికి కారణం 'బిలియన్ లీటర్ ఐడియా'. అదేంటో ఇప్పుడు చూద్దాం..వర్గీస్ కురియన్ భారతదేశంలో శ్వేత విప్లవ పితామహుడిగా ప్రసిద్ధి చెందిన సంగతి తెలిసిందే. డైరీ ఇంజినీరింగ్‌లో ఉన్నత విద్యను అభ్యసించిన కురియన్.. 1949లో గుజరాత్‌లోని ఆనంద్‌లో అడుగుపెట్టడం శ్వేత విప్లవానికి నాంది పలికింది. త్రిభువన్ దాస్ పటేల్ అనే గాంధేయవాది రైతుల అభ్యున్నతి కోసం శ్రమిస్తున్న తీరు చూసి ముచ్చటపడిన కురియన్.. మొదట్లో పెద్దగా ఇష్టం లేకపోయినా, ఆ తర్వాత శ్వేత విప్లవానికి కారకుడయ్యారు.పాడి రైతులకు లబ్ధి చేకుర్చేలా కురియన్ ఖేడా జిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘాన్ని ఏర్పాటు చేశారు. తర్వాతి కాలంలో ఇదే ఇప్పుడున్న 'అమూల్'గా మారింది. గ్రామాల్లోని సహకార సంఘాలకు రైతులు పాలను విక్రయించడం ద్వారా.. వారికి గిట్టుబాట ధర లభించేది. ఈ సహకార సంఘాలు తాము సేకరించిన పాలను జిల్లా స్థాయిలోని యూనియన్లకు పంపిస్తే.. అక్కడ పాలను ప్రాసెసింగ్ చేసి, ప్యాక్ చేసి పట్టణాలకు చేర్చేవారు. ఇలా విక్రయించగా వచ్చిన లాభాలను రైతులకు కూడా పంచేవారు. దీంతో పాల ఉత్పత్తి పట్ల రైతులు ఆకర్షితులయ్యారు. దీంతో పాల ఉత్పత్తి బాగా పెరిగింది.ఈ విజయాన్ని చూసిన నాటి ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి దేశవ్యాప్తంగా పాల ఉత్పత్తి పెంచాలని భావించారు. అందుకే 1965లో కురియన్ వ్యవస్థాపక చైర్మన్‌గా నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోరును ఏర్పాటు చేశారు. కురియన్ సారథ్యంలోని ఈ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్.. పాల ఉత్పత్తిని పెంచడం కోసం 'ఆపరేషన్ ఫ్లడ్'ను ప్రారంభించింది. దీన్నే 'బిలియన్ లీటర్ ఐడియా' అని కూడా పిలుస్తారు. అంటే వంద కోట్ల లీటర్ల పాలను ఉత్పత్తి చేయాలనే లక్ష్యం అన్నమాట.

ఆనంద్‌లో విజయవంతమైన సహకార ఫార్ములాను కురియన్ దేశమంతటా అమలు చేశారు. దీంతో ఆపరేషన్ ఫ్లడ్ విజయం సాధించింది. ఫలితంగా దేశంలో పాల ఉత్పత్తి పెరగడంతోపాటు.. లక్షలాది సన్న, చిన్నకారు రైతు కుటుంబాలకు జీవనోపాధి లభించింది.ఆపరేషన్ ఫ్లడ్‌లో భాగంగా.. పాల శీతలీకరణ కోసం, ప్రాసెస్ చేయడానికి, రవాణా కోసం మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశారు. అంతే కాకుండా కృత్రిమ గర్భధారణ ద్వారా ఎక్కువ పాలు ఇచ్చే పశువుల జాతిని అభివృద్ధి చేయడం, పాల దిగుబడి పెంచేందుకు మంచి పశుగ్రాసం అందించడం, పశువుల ఆరోగ్య సంరక్షణ లాంటి పద్ధతులను ప్రోత్సహించారు. దీంతో పాల దిగుబడి గణనీయంగా పెరిగింది.1950ల్లో భారత్‌లో పాల ఉత్పత్తి, తలసరి లభ్యత 124 గ్రాములు ఉండగా.. 1970 నాటికి తలసరి లభ్యత 107 గ్రాములకు తగ్గింది. ప్రపంచంలోనే అత్యధిక పశు సంపద మనదేశంలోనే ఉన్నప్పటికీ.. పాల దిగుబడి మాత్రం చాలా తక్కువగా ఉండేది. కానీ శ్వేత విప్లవంతో పరిస్థితి గణనీయంగా మారింది. 1998 నాటికి భారత్ పాల ఉత్పత్తిలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదిగింది. 2022-23 నాటికి భారత్‌లో తలసరి పాల లభ్యత 459 గ్రాములకు పెరిగింది. దేశ జనాభా భారీగా పెరిగినప్పటికీ.. అంతకు మించి పాల ఉత్పత్తి పెరిగింది. ఇది భారత్ సాధించిన అతిపెద్ద విజయం అని చెప్పొచ్చు.గ్రామీణ ప్రాంతాల్లో లక్షలాది మంది సన్న, చిన్నకారు రైతులు పాడి పశువుల పెంపకం ద్వారా స్థిరమైన ఆదాయాన్ని పొందగలిగారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం తగ్గడంతో, ప్రజలకు పోషహాకారం అందింది. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం లభించింది. కాబట్టి.. బిలియన్ లీటర్ ఐడియా అనేది భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన, దేశ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల్లో ఒకటని కచ్చితంగా చెప్పొచ్చు.

## ఆపరేషన్ సిందూర్‌లో భారత యుద్ధ విమానాల నష్టాలు



ఱఱఱఱఱఱఱఱజజజజఇఇఇఇఇఇఇఇఇఇఇఇఇఇఇఇఇఆ:ఆపరేషన్ సిందూర్‌లో భారత్ యుద్ధ విమానాలు కోల్పోయింది, కానీ.. సీడీఎస్ కీలక వ్యాఖ్యలు ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పాకిస్తాన్‌పై దాడులు చేసిన భారత వైమానిక దళం.. ఉగ్రవాద స్థావరాలతోపాటు, పాక్ ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ చేసిన దాడులకు పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ పనిచేయలేదు. ఇక పాక్ చేసిన దాడులను మాత్రం భారత ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ చిత్తు చేసింది. ఇక పాకిస్తాన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్-16, జేఎఫ్-17 ఫైటర్ జెట్లను భారత్ కూల్చేసింది. అయితే భారత్‌కు చెందిన 6 ఫైటర్ జెట్లను తాము కూల్చేశామని పాకిస్తాన్ ప్రకటించింది. అంతేకాకుండా భారత యుద్ధ విమానాలు కూలిపోయాయంటూ వార్తలు కూడా వచ్చాయి. ఈ వార్తలపై తాజాగా త్రివిధ దళాల అధిపతి, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్.. కీలక విషయాలు వెల్లడించారు.

ఆపరేషన్ సిందూర్‌లో భారత్ వైపు కూడా నష్టం జరిగినట్లు సీడీఎస్ అనిల్ చౌహాన్ ఒప్పుకున్నారు. అయితే 6 భారత ఫైటర్ జెట్లు కూలిపోయాయని పాకిస్తాన్ చేస్తున్న ప్రచారాన్ని మాత్రం ఆయన తిప్పికొట్టారు. బ్లూమ్‌బెర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో జనరల్ అనిల్ చౌహాన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ ఒక భారతీయ జెట్‌ను కూల్చివేసిందా లేదా అంతకంటే ఎక్కువ కూల్చివేసిందా అని అడిగిన ప్రశ్నకు ఆయన స్పందించారు. లండన్‌కు చెందిన థింక్ ట్యాంక్ ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ (ఐఐఎస్ఎస్) నిర్వహించిన వార్షిక షాంగ్రి-లా డైలాగ్‌కు హాజరైన సింగపూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఫైటర్ జెట్ కూలిపోవడం ముఖ్యం కాదని.. అవి ఎందుకు కూలిపోయాయి అనేదే ముఖ్యమని తెలిపారు.

జనరల్ అనిల్ చౌహాన్ చెప్పిన సమాధానానికి ఆశ్చర్యపోయిన బ్లూమ్‌బెర్గ్ టీవీ జర్నలిస్ట్.. ఐఏఎఫ్ ఫైటర్ జెట్లు నిజంగానే కూలిపోయాయా అని మళ్లీ ప్రశ్నించారు. భారత్ ఫైటర్ జెట్లు ఎందుకు కూలిపోయాయనే దాని గురించి తాను మాట్లాడుతున్నానని సీడీఎస్ చెప్పారు. ఇందులో మంచి విషయం ఏంటంటే.. తాము చేసిన వ్యూహాత్మక తప్పిదాన్ని అర్థం చేసుకుని సరిదిద్ది.. రెండు రోజుల తర్వాత మళ్లీ అమలు చేసామని వివరించారు. భారత ఫైటర్ జెట్‌లను మళ్లీ సుదూర లక్ష్యంగా ఉంచి ప్రయోగించినట్లు తెలిపారు.

అయితే ఐఏఎఫ్‌కు చెందిన 6 జెట్లను కూల్చివేసినట్లు పాకిస్తాన్ చేసిన వాదనలు కచ్చితంగా తప్పు అని తేల్చి చెప్పారు. ఎన్ని కూలిపోయాయి అనేది ముఖ్యం కాదని చెప్పిన సీడీఎస్ అనిల్ చౌహాన్.. అవి ఎందుకు కూలిపోయాయి అనేదే తమకు మరింత ముఖ్యమని.. ఆ తర్వాత తాము ఏం చేశామనేది ఇంకా ముఖ్యమని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్‌లో ఐఏఎఫ్‌కు జరిగిన నష్టాన్ని కేంద్రం పూర్తిగా ఖండించనప్పటికీ.. కచ్చితమైన వివరాలను మాత్రమే వెల్లడించలేదు. మే 11వ తేదీన జరిగిన ఒక మీడియా సమావేశంలో ఎయిర్ మార్షల్ ఎ.కె.భారతి ఇలాంటి నష్టాలు యుద్ధంలో భాగమేనని తేల్చి చెప్పారు. ఐఏఎఫ్ విమానాలను కూల్చివేసినట్లు పాకిస్తాన్ చేసిన వాదనపై స్పందించిన ఆయన.. ఐఏఎఫ్ పైలట్లు అందరూ సురక్షితంగా తిరిగి ఇంటికి వచ్చారని స్పష్టం చేశారు. ఇక పాక్ యుద్ధ విమానాలను మాత్రం సరిహద్దులోకి ప్రవేశించకుండా అడ్డుకున్నామని.. వాటిలో కొన్నింటిని కూల్చివేశామని చెప్పారు.

## జగన్నాథుడి రథచక్రాలుగా సుఖోయ్ ఫైటర్ జెట్ టైర్‌లు..!



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత ప్రధాన ఫైటర్ జెట్ అయిన సుఖోయ్-30 కోసం తయారు చేసిన యుద్ధ విమానం టైర్లను జగన్నాథుడి రథచక్రాలుగా వాడనున్నారు. ఈ విషయాన్ని కోల్‌కతా లోని జగన్నాథ మందిరం నిర్వాహక సంస్థ అయిన ఇస్కాన్ వెల్లడించింది. గతంలో ఈ ఆలయంలోని స్వామివారి రథానికి బోయింగ్ విమానం టైర్లు వినియోగించేవారు.అయితే గత 15 ఏళ్లుగా వాటిని కొనుగోలు చేయడం ఇస్కాన్‌కు సాధ్యం కాలేదు. గత ఏడాది ఈ రథం టైర్‌లలో సమస్యలు మొదలయ్యాయి. దాంతో ఇస్కాన్ నిర్వాహకులు సుఖోయ్-30 ఫైటర్ జెట్‌కు వినియోగించే టైర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని కోల్‌కతా ఇస్కాన్ ప్రతినిధి రాధారమన్ దాస్ వెల్లడించారు. తాము ఆ టైర్లకు ఆర్డర్ పెట్టడంతో యుద్ధ విమానం టైర్లతో అవసరం ఏంటని సదరు కంపెనీ కూడా ఆశ్చర్యపోయిందని రాధారమన్ దాస్ చెప్పారు.వారికి రథం సమస్యను వివరించి, ఆలయానికి ఆహ్వానించి పరిశీలించాలని కోరామని తెలిపారు. దాంతో వారు తమకు నాలుగు టైర్లు విక్రయించేందుకు అంగీకరించారని చెప్పారు. తాజాగా వాటిని రథానికి అమరుస్తున్నట్లు వెల్లడించారు. త్వరలోనే స్వామివారు సుఖోయ్ కోసం తయారు చేసిన టైర్లు అమర్చిన వాహనంపై ఊరేగుతారని వెల్లడించారు.

## అమ్మా నాన్నా.. మీరిద్దరే నా ప్రపంచం.. నాకు మీ ప్రేమ కావాలి : తేజ్‌ప్రతాప్ యాదవ్



**న్యూఢిల్లీ-నవభూమి:** వారం రోజుల క్రితం ఆర్జేడీ నుంచి, కుటుంబం నుంచి బహిష్కరణకు గురైన లాలూ ప్రసాద్ యాదవ్ కుమారుడు తేజ్‌ప్రతాప్ యాదవ్ తన తల్లిదండ్రులకు లేఖ రాశారు. ఆ లేఖను ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. 'మీరన్నా, మీరిచ్చే ఆదేశాలన్నా నాకు దేవుడి కంటే ఎక్కువ' అని ఆ లేఖలో పేర్కొన్నారు.'ప్రియమైన అమ్మా నాన్నా.. నా ప్రపంచమంతా మీరిద్దరే. మీరన్నా.. మీరిచ్చే ఎలాంటి ఆదేశాలన్నా నాకు భగవంతుడి కంటే ఎక్కువ. మీరు నా పక్కన ఉంటే నాకు అన్నీ ఉన్నట్టే. నాకు మీ నమ్మకం, మీ ప్రేమ ఉంటే చాలు. ఇంకేమీ అవసరం లేదు.' అని తేజ్ ప్రతాప్ రాసుకొచ్చారు. 'పప్పా.. మీరు లేకుంటే పార్టీ లేదు. నాతో రాజకీయాలు చేస్తున్న జైచంద్ లాంటి నాయకులు లేరు. అమ్మానాన్నా.. మీరు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలి.' అంటూ తన పోస్టును ముగించారు.తాను గత 12 ఏళ్లుగా ఒక మహిళతో రిలేషన్‌షిప్‌లో ఉన్నానని ఇటీవల తేజ్‌ప్రతాప్ యాదవ్ తన ఫేస్‌బుక్‌లో పోస్టుపెట్టడంతో ఆ పోస్టు వైరల్ అయ్యింది. దాంతో ఆ పోస్టు పెట్టింది తాను కాదని, తన ఫేస్‌బుక్ ఖాతాను ఎవరో హ్యాక్ చేశారని తేజ్ ప్రతాప్ వివరణ ఇచ్చారు. అయినా ఆ మరుసటి రోజు లాలూ ప్రసాద్ యాదవ్.. తేజ్‌ప్రతాప్‌ను పార్టీ నుంచి, కుటుంబం నుంచి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు.

## తగ్గిన గ్యాస్ సిలిండర్ ధర.. ఎంతంటే?



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రతీ నెల మాదిరిగానే ఎల్పీజీ సిలిండర్ ధరల్లో మార్పులు చోటుచేసుకు న్నాయి. వాణిజ్య అవసరాలకు వినియో గించే గ్యాస్ సిలిండ్ ధరలు స్వల్పంగా తగ్గా యి. 19 కిలోల సిలిండర్ ధరను రూ.24 మేర తగ్గించినట్లు దేశీయ చమురు కంపె నీలు ప్రకటించాయి. తగ్గిన ధరలు వెంటనే అమల్లోకి వస్తాయని వెల్లడించాయి. దీంతో ఢిల్లీలో సిలిండర్ ధర రూ.1,723.50కు చేరిం ది. అదేవిధంగా కోల్‌కతాలో రూ.1826, ముంబైలో రూ.1674.50, చెన్నైలో రూ.1881గా ఉన్నాయి.అయితే గృహ వినియోగదారులకు మాత్రం మరోసారి నిరాశ తప్పలేదు. గృహావసరాలకు వినియోగించే 14 కిలోల గ్యాస్ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పూ లేదని చమురు కంపెనీలు వెల్లడించాయి. కాగా, కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలు గత నెల రూ.14.50 తగ్గిన విషయం తెలిసిందే. అదేవిధంగా ఏప్రిల్ రూ.41 మేర ధరను తగ్గించాయి.

## భారత్ బంద్‌కు మావోయిస్టుల పిలుపు

**హైదరాబాద్-నవభూమి:** మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు సహా 27 మంది మృతి, ఆపరేషన్ కగార్‌ను నిరసిస్తూ ఆ పార్టీ ఈ నెల 10న దేశవ్యాప్తంగా బంద్ పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. ఈ నెల 11 నుంచి ఆగస్టు 3 వరకు స్మారక సభలు నిర్వహించాలని తెలిపింది. ఛత్తీస్‌గఢ్‌లో 27 మంది మావోయిస్టులు మరణించిన మే 21ను విప్లవ చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించింది. హైదరాబాద్‌లో మార్చిలో హైకోర్టు మాజీన్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ నాయకత్వంలో శాంతిచర్చల కమిటీ ఏర్పడిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులతో చర్చలు జరపాలని సూచించిందని గుర్తు చేసింది.

శాంతి చర్చలకు సిద్ధమేనని తమ పార్టీ కూడా మార్చి 28న పత్రికా ప్రకటన ద్వారా అభిప్రాయం తెలిపిందని పేర్కొంది. ఆ తర్వాత రెండుసార్లు మావోయిస్టు పార్టీ మీడియా కమిటీ ప్రతినిధులు శాంతి చర్చలకు సానుకూల పరిస్థితిని కల్పించాలని కోరినట్టు తెలిపింది. ఆ ప్రకటనలను ఏమాత్రం లెక చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్‌ను కొనసాగిస్తూ.. ఏప్రిల్ నుంచి దాదాపు 85 మందిని హత్య చేసిందని ప్రకటనలో ఆగ్రహం వ్యక్తంచేసింది. నిరుడు జనవరి నుంచి ఈ ఏడాది మే వరకు దాదాపు 540 మంది మావోయిస్టులను, 'జల్ జంగల్ జమీన్' కోసం పోరాడుతున్న సాధారణ ప్రజలను హత్య చేశారని మండిపడింది. పార్టీ ప్రధాన కార్యదర్శిని కోల్పోవడం పార్టీకి భారీ నష్టమేనని, ఈ నష్టం శాశ్వతం కాదని తెలిపింది.


### ఛత్తీస్‌గఢ్‌లో ముగ్గురు నక్సలైట్ల అరెస్ట్

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలో ముగ్గురు నక్సలైట్లను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి ముగ్గురిపై రూ.21 లక్షల రివార్డు ఉన్నట్టు శనివారం తెలిపారు. అరెస్టయిన వారిని దోడి పోడియా (36), దోడి పండు (18), దోడి నందు (28) లుగా గుర్తించారు. జగర్‌గుండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వారి స్వగ్రామం గొండ్‌పల్లిలో సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసులు జరిపిన సంయుక్త ఆపరేషన్‌లో వీరిని అరెస్ట్ చేశారు. వీరిపై స్థానిక శిక్షదూత్ (తాత్కాలిక టీచర్) హత్యతో పాటు పలు నేరాల అభియోగాలు ఉన్నాయి.

వీరిలో పోడియా మావోయిస్టుల ప్లాటూన్ పార్టీ కమిటీ సభ్యుడు కాగా, పాండు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ సభ్యుడు. వీరిద్దరిపై తలా రూ. 8 లక్షలు, నందూపై 5 లక్షల రివార్డు ఉంది.



## భారత్ బంద్‌కు మావోయిస్టుల



**హైదరాబాద్-నవభూమి:** మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు సహా 27 మంది మృతి, ఆపరేషన్ కగార్‌ను నిరసిస్తూ ఆ పార్టీ ఈ నెల 10న దేశవ్యాప్తంగా బంద్ పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. ఈ నెల 11 నుంచి ఆగస్టు 3 వరకు స్మారక సభలు నిర్వహించాలని తెలిపింది. ఛత్తీస్‌గఢ్‌లో 27 మంది మావోయిస్టులు మరణించిన మే 21ను విప్లవ చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించింది. హైదరాబాద్‌లో మార్చిలో హైకోర్టు మాజీన్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ నాయకత్వంలో శాంతిచర్చల కమిటీ ఏర్పడిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులతో చర్చలు జరపాలని సూచించిందని గుర్తు చేసింది.శాంతి చర్చలకు సిద్ధమేనని తమ పార్టీ కూడా మార్చి 28న పత్రికా ప్రకటన ద్వారా అభిప్రాయం తెలిపిందని పేర్కొంది. ఆ తర్వాత రెండుసార్లు మావోయిస్టు పార్టీ మీడియా కమిటీ ప్రతినిధులు శాంతి చర్చలకు సానుకూల పరిస్థితిని కల్పించాలని కోరినట్టు తెలిపింది. ఆ ప్రకటనలను ఏమాత్రం లెక చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్‌ను కొనసాగిస్తూ.. ఏప్రిల్ నుంచి దాదాపు 85 మందిని హత్య చేసిందని ప్రకటనలో ఆగ్రహం వ్యక్తంచేసింది. నిరుడు జనవరి నుంచి ఈ ఏడాది మే వరకు దాదాపు 540 మంది మావోయిస్టులను, 'జల్ జంగల్ జమీన్' కోసం పోరాడుతున్న సాధారణ ప్రజలను హత్య చేశారని మండిపడింది. పార్టీ ప్రధాన కార్యదర్శిని కోల్పోవడం పార్టీకి భారీ నష్టమేనని, ఈ నష్టం శాశ్వతం కాదని తెలిపింది.


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5 | హైదరాబాద్
సోమవారం
02 । జూన్ । 2025


## అసెంబ్లీ ఎన్నికల్లో చిరాగ్ పాశ్వాన్.. పోటీ ఎక్కడినుంచంటే



**పాట్నా-నవభూమి:** నరేంద్ర మోదీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభు త్వంలో కేంద్ర మంత్రిగా ఉన్న లోక్ జనశక్తి పార్టీ అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్ త్వరలో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలున్నాయి. మూడు సార్లు లోక్‌సభకు ఎంపీగా గెలిచిన చిరాగ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనుండటం ఇదే ప్రథమం. చిరాగ్ పాశ్వాన్ రిజర్వ్‌డ్ నియోజకవర్గం నుంచి కాకుండా జనరల్ నియోజకవర్గ నుంచి పోటీ చేయాలని పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి, జాముయి ఎంపీ అరుణ్ భారతి ఆదివారంనాడు ఒక ట్వీట్‌లో కోరారు. దీంతో చిరాగ్ బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం ఖాయమనే సంకేతాలు వెలువడుతున్నాయి.రాష్ట్ర రాజకీయాల్లో అడుగుపెట్టాలనే ఆలోచనను గత వారంలో చిరాగ్ బయటపెట్టారు. హాజీపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశాలున్నాయని సూచనప్రాయంగా తెలిపారు. దీనికి బలం చేకూరుస్తూ అరుణ్ భారతి సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆదివారంనాడు ఒక పోస్ట్ చేశారు. 'బీహార్ ఫస్ట్, బీహారీ ఫస్ట్' అనేది చిరాగ్ ముఖ్యోద్దేశమని, అది నిజం చేయాలంటే బీహార్ రాష్ట్ర రాజకీయాల్లో ఆయన ముందుండి చురుకుగా పాల్గొనాలని అన్నారు. ఒక కమ్యూనిటి మాత్రమే పరిమితం కాకుండా సమాజంలోని అన్నివర్గాలకు ప్రాతినిధ్యం వహించే విధంగా జనరల్ కేటగిరి నుంచి చిరాగ్ పోటీచేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర రాజకీయాలకు పెద్ద పాత్రను పోషించాలని కార్యకర్తలు కోరుకుంటున్నారని, చిరాగ్ ఇవాళ బీహార్‌కు ఒక ప్రతినిధి మాత్రమే కాదని, రాష్ట్ర ఆశాకిరణమని అన్నారు.

## ఇంత త్వరగా పాకిస్థాన్‌తో ఎందుకు ఒప్పందం చేసుకున్నట్లు..




**పాట్నా-నవభూమి:** పాకిస్థాన్‌తో భారత్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇంత త్వరగా ఎందుకు చేసుకుందని ఎన్నికల వ్యూహకర్త, జాన్ సురజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రశాంత్ కిషోర్ సందేహం వ్యక్తం చేశారు. మరికొన్ని రోజుల పాటు పాకిస్థాన్‌తో యుద్ధం చేయాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇలా చేసి ఉంటే.. పాకిస్థాన్ ఇంకా త్వరగా దిగి వచ్చేదన్నారు. అయితే భారత్, పాకిస్థాన్ల మధ్య యుద్ధం తన వల్లే ఆగిందంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన చేయడం పట్ల ఆయన స్పందించారు. ట్రంప్ మాటలు నమ్మదగినవి కావన్నారు. నోబెల్ శాంతి బహుమతి కోసం ట్రంప్ ఈ విధంగా వ్యాఖ్యలు చేసి ఉండవచ్చని ప్రశాంత్ కిషోర్ పేర్కొన్నారు.పాకిస్థాన్ కోరడం వల్ల భారత్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని అంగీకరించిందని భారత విదేశాంగ మంత్రి జై శంకర్ వ్యాఖ్యలు నమ్మాల్సి ఉందని స్పష్టం చేశారు. కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోవాలని పాకిస్థాన్ కోరడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్ర మంత్రి జై శంకర్ చేసిన ప్రకటన విశ్వసించదగిన విధంగా ఉందన్నారు. అంతేకాదు.. జై శంకర్ బాగా పుస్తకాలు చదవిన వ్యక్తి అని గుర్తు చేశారు. అలాగే ఆయన వివేకవంతుడు కూడా అని అభివర్ణించారు.తూర్పు చంపారన్‌లో శనివారం ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌పై భారత్ దాడుల అంశాన్ని ప్రస్తావించారు. భారత్ బలంగా ఉండటంలో.. పాకిస్థాన్ దిగి వచ్చిందన్నారు. మరో రెండు రోజులు దాడులు చేసి ఉంటే.. పాకిస్థాన్ ఇంకాస్త తొందరగా దిగి వచ్చేదన్నారు. ఈ దాడుల ద్వారా పాకిస్థాన్ పాఠం నేర్చుకుందని ఆయన తెలిపారు. కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్న తర్వాత.. ప్రజలకు అవాస్తవాలు ఎందుకు చెబుతున్నారంటూ కేంద్రాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ దాడులకు సంబంధించి.. మీరు చేస్తున్న వ్యాఖ్యలకు.. ఉగ్రవాదుల కాల్పులకు ఏ మాత్రం తేడా లేదని ప్రశాంత్ కిషోర్ స్పష్టం చేశారు.మరోవైపు ప్రధాని మోదీ ఇటీవల రెండు రోజుల పాటు బిహార్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు బహిరంగ సభల్లో ఆయన పాల్గొన్నారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం చోటు చేసుకున్న పరిణామాలను ఆయన ఈ బహిరంగ సభల ద్వారా వివరించారు. ఇంకోవైపు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జాన్ సురజ్ పార్టీ తరఫున ఆయన బరిలో దిగుతున్నారు. గతంలో రాజకీయ పార్టీల నేతలను ఎన్నికల్లో గెలిపించే బాధ్యతలు ఆయన చేపట్టిన సంగతి తెలిసిందే. మరి త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ పార్టీకి ప్రజలు మద్దతు ఇస్తారా? అంటే ఎన్నికల ఫలితాలు వచ్చే వరకు వేచి చూడాల్సిందేననే చర్చ అయితే సాగుతోంది.

## భారత్ పాక్ యుద్ధాన్ని ఆపినందుకు గర్విస్తున్నా..ట్రంప్



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్-పాక్‌ల మధ్య తలెత్తిన ఘర్షణ అణ్వాయుధ యుద్ధంగా మారకుండా 'డీల్' కుదిర్చినందుకు గర్వపడు తున్నానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. బుల్లెట్లను కాకుండా వాణిజ్యాన్ని ఉపయోగించడం ద్వారా యుద్ధాన్ని ఆపినట్టు చెప్పారు. శుక్రవారం రెండు సందర్భాల్లో ఆయన ఈ విషయాన్ని ప్రముఖంగా చెప్పడం గమనార్హం. జాయింట్ బేస్ ఆండ్రూసలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ "భారత్-పాక్‌ల మధ్య కుదిర్చిన డీల్‌కు గర్వపడుతున్నా. దీనిపై ఎవరూ మాట్లాడుకోవడం లేదు గానీ, పాకిస్థాన్- భారత్‌ల మధ్య చాలా అసహ్యకరమైన యుద్ధం నడుస్తోంది. ప్రస్తుతం అంతా బాగుందిగానీ, రెండూ అణ్వాయుధ దేశాలు. పరిస్థితి దారుణంగా ఉండేది" అని వ్యాఖ్యానించారు. భారత్‌తో త్వరలో వాణిజ్య ఒప్పందం కుదురుతుందని ట్రంప్ వెల్లడించారు. "ఇండియాతో త్వరలో డీల్ కుదుర్చుకుంటాం. వచ్చే వారం పాక్ ప్రతినిధులు వాషింగ్టన్ రానున్నారు. రెండు దేశాలు యుద్ధాన్ని కొనసాగించి ఉంటే డీల్ కుదర్చాలన్న ఆసక్తి నాకు ఏమాత్రం ఉండేది కాదు" అని చెప్పారు. అంతకుముందు శ్వేత సౌధంలోని ఓవల్ ఆఫీసులో కూడా ట్రంప్ ఇదే విషయం చెప్పారు.

# భారతదేశ టైగర్ మ్యాన్ కన్నుమూత



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతదేశ ప్రఖ్యాత పులుల సంరక్షణాకారుడు, ఇండియా టైగర్ మ్యాన్‌గా గుర్తింపు పొందిన వాల్మీక్ థాపర్ ఇకలేరు. ప్రస్తుతం 73 ఏళ్ల వయసు కల్గిన ఈయన చాలా ఏళ్లుగా క్యాన్సర్‌తో పోరాడుతున్నారు. ఈ వ్యాధి కారణంగానే శనివారం రోజు ఉదయం ఢిల్లీలోని ఆయన స్వగృహంలో ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈరోజు మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో లోధి ఎలక్ట్రిక్ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. నాలుగు దశాబ్దాలకు పైగా వన్యప్రాణుల సంరక్షణ కోసం ఎంతో కృషి చేసిన ఆయన మృతితో దేశ ప్రజలంతా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

వాల్మీక్ థాపర్ వన్యప్రాణి సంరక్షుడే కాకుండా ఓ రచయిత కూడా. అయితే ఈయన తండ్రి రమేష్ థాపర్ ఓ జర్నలిస్టు. అతడి అత్త చరిత్రకారిణి రోమిలా థాపర్. అలాగే జర్నలిస్ట్ కరణ్ థాపర్ ఈయనే బంధువే. అలాగే ఈయన నటుడు శశి కపూర్ కుమార్తె, థియేటర్ ఆర్టిస్ట్ సంజన కపూర్‌ను వివాహం చేసుకున్నారు. వీరికి ఓ కుమారుడు ఉన్నాడు. ఇదిలా ఉండగా.. భారత దేశ వన్యప్రాణుల సంరక్షణ రంగంలో మహోన్నతమైన వ్యక్తి అయిన థాపర్.. తన జీవితంలో నాలుగు దశాబ్దాలకు పైగా వన్యప్రాణులను సంరక్షించారు. తన జీవితం మొత్తం ఇందుకోసమే అంకితం చేశారు. ముఖ్యంగా వాల్మీక్ థాపర్ పులుల సంరక్షణ కోసం ఎంతగానో కృషి చేశారు.ఢిల్లీ విశ్వవిద్యాలయంలో సెయింట్ స్టీఫెన్స్ కళాశాల నుంచి సోషియాలజీలో గోల్డ్ మెడల్ సాధించిన ఈయన లివింగ్ విత్ టైగర్స్, ది సీక్రెట్ లైఫ్ ఆఫ్ టైగర్స్ వంటి 30కి పైగా పుస్తకాలు రచించారు. 1988లో ఆయన రణథంబోర్ ఫౌండేషన్ అనే ప్రభుత్వేతర సంస్థను స్థాపించారు. ఇది కమ్యూనిటీ ఆధారిత పరిరక్షణ ప్రయత్నాలపై దృష్టి సారించింది. బలమైన వేట నిరోధక చట్టాలు మరియు సహజ పులుల ఆవాసాల సంరక్షణ కోసం ఆయన గట్టిగా వాదించారు.ఇప్పటి వరకు థాపర్ 150కి పైగా ప్రభుత్వ ప్యానెల్‌లు మరియు టాస్క్ ఫోర్సుల్లో పని చేశారు. వాటిలో ప్రధాన మంత్రి నేతృత్వంలోని నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్ కూడా ఉంది. 2005లో సరిస్కా టైగర్ రిజర్వ్ నుంచి పులులు అదృశ్యం కావడంతో.. యూపీఏ సర్కారు ప్రత్యే టైగర్ టాస్క్ ఫోర్స్‌ను నియమించింది. ఇందులో పర్యావరణవేత్త సునీతా నరైన్ అధ్యక్షతన ఉన్న టాస్క్ ఫోర్స్ తుది నివేదిక మానవ-జంతు సహజీవనాన్ని ప్రోత్సహించినప్పటికీ.. థాపర్ ఒక భిన్నాభిప్రాయాన్ని సమర్పించారు. ఇలాంటి అవకాశం ఇస్తే వన్యప్రాణులకు ప్రమాదం కల్గిస్తుందని హెచ్చరించారు. పులుల దీర్ఘకాల మనుగడ, వన్యప్రాణుల కోసం మాత్రమే పెద్ద భూభాగాలను సంరక్షించాల్సిన అవసరం ఉందని వాదించారు.అయితే చాలా ఏళ్లుగా ఈయన క్యాన్సర్‌తో ఇబ్బంది పడుతున్నారు. ఎన్ని ఆస్పత్రులు చుట్టూ తిరిగి, ఎలాంటి ట్రీట్‌మెంట్ చేయించుకున్నా తగ్గలేదు. ఈక్రమంలోనే ఈరోజు ఆయన తన స్వగృహంలోనే ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయం తెలుసుకున్న రాజకీయ ప్రముఖులు సహా ప్రకృతి ప్రేమికులు ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నారు.

## జైల్లో ఉండగానే ఆ ఉగ్రవాది బిడ్డకు తండ్రయ్యాడు

### పాకిస్థాన్‌పై అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ - నవభూమి:** హైదరాబాద్ ఎంపీ, చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ.. పాకిస్థాన్ నిజస్వరూపాన్ని ప్రపంచ దేశాల ముందు బట్టబయలు చేస్తున్నారు. ఆపరేషన్ సిందూర్, పాకిస్థాన్ ఉగ్రవాదం గురించి ప్రపంచానికి తెలియజెప్పేందుకు భారత అఖిలపక్ష పార్లమెంటరీ ప్రతినిధి బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తున్నాయి. ఉగ్రవాదాన్ని దాయాది ఎలా పెంచి పోషిస్తుంది? భారత్‌కు దాని వల్ల ఎదురవుతోన్న సవాళ్ల గురించి తెలియజే స్తున్నాయి. బీజేపీ ఎంపీ వైజయంత్ పాండ నేతృత్వంలోని ఎంపీల బృందం ప్రస్తుతం అల్జీరియాలో పర్యటిస్తోంది. ఇందులో సభ్యుడిగా ఉన్న అసదుద్దీన్ ఒవైసీ.. పాకిస్థాన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ దక్షిణాసియాలో అస్థిరతకు పాక్ కారణమవుతోందని దుయ్యబట్టారు.

అల్జీరియాలో భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగించిన ఒవైసీ.. పాక్ చేస్తున్న తప్పుడు పనులను ఎండగట్టారు. పాకిస్థాన్ జైలులో ఉండగానే ఒక ఉగ్రవాది.. బిడ్డకు జన్మిని చ్చాడని ఆయన అన్నారు. జైలులో ఉగ్రవాది జకీర్ రెహ్మాన్ లఖ్వీని పాకిస్థాన్ ప్రత్యేకంగా చూసుకుంటోందని ఆయన విమర్శించారు. 'జకీర్ రెహ్మాన్ లఖ్వీ అనే ఒక ఉగ్రవాది ఉన్నాడు. ప్రపంచంలో ఏ దేశమూ ఉగ్రవాద ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని (జైలు నుంచి బయటకు రావడానికి) అనుమతించదు. కానీ అతడు జైలులో ఉండగానే ఒక కొడుకుకు తండ్రి అయ్యాడు' అని ఆరోపించారు. అంటే, జైలులో ఉన్న ఉగ్రవాదికి అన్ని సౌకర్యాలు అందుతున్నాయని చెప్పారు.పాకిస్థాన్‌ను తిరిగి ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ గ్రే లిస్ట్‌లో ఉంచితేనే ప్రపంచానికి శాంతి చేకూరుతుందని ఒవైసీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు ఆర్థిక సహాయం చేసే దేశాలపై నిఘా ఉంచే ఎఫ్‌ఏటీఎఫ్.. గ్రే లిస్ట్ లో ఉంచితే ఆ దేశానికి అంతర్జాతీయంగా ఆర్థిక సహాయం అందదు. దీని ద్వారా ఉగ్రవాదానికి సహాయం చేసే దేశాలకు చెక్ పెట్టవచ్చు.భారత్‌కు సహాయం చేయాలని ఈ సందర్భంగా అల్జీరియాను ఒవైసీ కోరారు. 2018లో పాకిస్థాన్‌ను తిరిగి గ్రే లిస్ట్‌లోకి తీసుకువచ్చిన తర్వాత భారతదేశంలో ఉగ్రవాదం తగ్గిందని ఆయన అన్నారు. ఉగ్రవాదం ఎలా పుడుతుందో ఒవైసీ వివరించారు. 'ఉగ్రవాదం రెండు విషయాలపై ఆధారపడి ఉంటుంది. ఒకటి భావజాలం, రెండు డబ్బు. ఈ విషయంలో పాకిస్థాన్ తనకు మతపరమైన అనుమతి ఉందని భావిస్తోంది. కాని ఇది పూర్తిగా తప్పు. ఇస్లాం ఏ వ్యక్తినీ చంపడానికి అనుమతించదు. దురదృష్టవశాత్తు అదే వారి సిద్ధాంతం' అని అన్నారు. ఉగ్రవాదులకు ఒక తప్పుడు భావజాలం ఉంటుందని, దాని ద్వారానే వారు దాడులు చేస్తారని హైదరాబాద్ ఎంపీ పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత.. పాక్‌పై తీవ్రస్థాయిలో ఒవైసీ విరుచుకుపడుతోన్న విషయం తెలిసిందే.

## అందరూ పాక్ వెంటే ఉన్నారు..

### ఎందుకిలా.. కాంగ్రెస్ నేత షామా మొహమ్మద్ ప్రశ్న



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆపరేషన్ సిందూర్ ఆవశ్యకతను, పాక్ దుర్మార్గాన్ని ప్రపంచదేశాల ముందు ఎండగట్టేందుకు భారత్ అఖిల పక్ష నేతలతో కూడిన దౌత్య బృందాలను వివిధ దేశాలకు పంపించింది. ఎంపీ శశిథరూర్ మొదలు అనేక మంది భారతీయ ఎంపీలు ఈ బృందాల్లో ఉన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేత షామా మొహమ్మద్.. పాక్‌కు ప్రపంచదేశాల్లో మద్దతు ఎందుకు లభిస్తోందని ప్రశ్నించారు. పాక్ వెంటే అంతా ఉన్నారని, భారత్‌కు మద్దతు కొరవడిందని షామా మొహమ్మద్ పేర్కొన్నారు. పాక్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ కూడా వాణిజ్య, అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకుంటోందని అన్నారు. ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంపై ట్రంప్ వ్యాఖ్యలను కూడా ఆమె ప్రస్తావించారు. అమెరికా ఇప్పుడు పాక్, భారత్‌ను ఒకేగాటన కడుతోందని అన్నారు. 'కాల్పుల విరమణ ఒప్పందానికి తానే కారకుడినని ట్రంప్ వరుసగా 11 సార్లు చెప్పుకున్నారు. ఈ ఒప్పందం కోసం వాణిజ్యం నిలుపుదల హెచ్చరికలు కూడా చేశామన్నారు. ఇండియా, పాక్‌ను ఒకే గాటన కట్టారు. పాక్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తుంటే భారత బాధిత దేశంగా ఉంది. 26/11 దాడుల తరువాత ప్రపంచం భారత్ వెంట నిలిచింది. ఇప్పుడు మనతో ఎవరున్నారు? పాక్‌కేమో వాణిజ్య ఒప్పందాలు దక్కుతున్నాయి. అంతా పాక్ వెంటే ఎందుకున్నారు.. భారత్ వెంట ఎందుకు లేరు?' అని ఆమె అన్నారు.ఇక పాక్‌తో ఘర్షణల్లో భారత్ యుద్ధ విమానాలు కోల్పోయిన విషయాన్ని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనీల్ చౌహాన్ అంగీకరించారు. అయితే, ఈ విషయంలో యుద్ధ విమానాలను ఎందుకు కోల్పోయామన్నదే ముఖ్య విషయమని స్పష్టం చేశారు. జరిగిన పొరపాట్లు ఎవో తెలుసుకోవడమే ముఖ్యమని అభిప్రాయపడ్డారు. ఈ వ్యూహాత్మక తప్పిదాలను సరిదిద్దుకుని మరో రెండు రోజులకు కొత్త వ్యూహాలను అమలు చేశామని చెప్పారు. మరింత సుదీర్ఘ లక్ష్యాలను ఛేదించామని తెలిపారు.

# చెన్నై వందే భారత్‌లో నో నాన్-వెజ్



**న్యూఢిల్లీ-నవభూమి:** మాంసాహార ప్రియులకు దక్షిణ మధ్య రైల్వే శాఖ చేదు వార్త తెలిపింది. ముఖ్యంగా చెన్నై నుంచి బెంగళూరు, మైసూరు, తిరునెల్వేలి, నాగర్ కోయిల్ వరకు వెళ్లే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో తాజాగా నాన్ వెజిటేరియన్ బ్రేక్‌ఫాస్ట్‌ను మెనూ నుంచి తొలగించింది. ఎలాంటి ముందస్తు సమాచారాం లేకుండా తొలగించడంతో ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇప్పటికీ రైల్వే శాఖ అధికారికంగా దీనిపై ప్రకటన చేయకలేదు. కానీ బుకింగ్ సమయంలో.. మాంసాహార అల్పాహారం లేదని పాప్ అప్ నోటిఫికేషన్ వస్తోంద్. చెప్పింది. ముఖ్యంగా చెన్నై నుంచి బెంగళూరు, మైసూరు, తిరునెల్వేలి, నాగర్ కోయిల్ వరకు వెళ్లే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో తాజాగా నాన్ వెజిటేరియన్ బ్రేక్‌ఫాస్ట్‌ను మెనూ నుంచి తొలగించింది. అయితే దీనిపై ఇప్పటికీ ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడక పోయినప్పటికీ.. మాంసాహార అల్పాహారం అందించకపోవడంతో ప్రయాణికుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది. ముఖ్యంగా టిఫిన్ బుకింగ్ సమయంలో మాంసాహార అల్పాహారం లేదని పాప్ అప్ నోటిఫికేషన్ వస్తోంది. ఆపూర్తి వివరాలు మీకోసం.ప్రయాణికుల సమాచారం మేరకు.. యాప్‌లో టికెట్ బుకింగ్ సమయంలో నాన్ వెజ్ ఆప్షన్ కనిపిస్తోందని.. కానీ ప్రయాణంలో మాత్రం బ్రేక్‌ఫాస్ట్‌గా నాన్ వెజ్ ఐటెమ్స్ అందుబాటులో లేవని చెప్పారు. అదనంగా నాన్ వెజ్ ఆప్షన్ లంచ్ మరియు డిన్నర్‌కి మాత్రమే వర్తించనుంది అనే సందేశం.. పాప్ అప్ నోటిఫికేషన్‌లో చూపిస్తోందని చెప్పుకొచ్చారు. అయితే బ్రేక్‌ఫాస్ట్ విషయంలో స్పష్టత లేకపోవడంతో ప్రయాణికులు అంతా తెగ ఇబ్బంది పడుతున్నారు. ఈ ఆహార మెనూలో మార్పుల గురించి అధికారిక ప్రకటన లేకపోవడం, ఎలాంటి ముందస్తు సమాచారం లేకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఒకవేళ ఆరోగ్య కారణాలు, ప్రజా అభిప్రాయాన్ని దృష్టిలో ఉంచుకుని మార్పులు చేసినా.. కనీసం ప్రయాణికులకు ముందే తెలియజేయాల్సిన బాధ్యత రైల్వే అధికారులకు ఉందని ప్రయాణికులు నిర్మొహమాటంగా చెప్పేస్తున్నారు. ఇదే సమయంలో.. కొంతమంది ప్రయాణికులు రైల్లో అందించబడే ఆహార నాణ్యతపై కూడా ఆవేదన వ్యక్తం చేశారు. ఆహార ఎంపికలో వ్యక్తిగత ప్రాధాన్యతలకు గౌరవం కల్పించకపోవడమే కాకుండా, సరైన సమాచారంలో లోపం వల్ల సమస్యలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ విషయంపై రైల్వే శాఖ, నుండి స్పష్టత రావాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు, ప్రయాణ హక్కుల కార్యకర్తలు కోరుతున్నారు. మరి దీనిపై దక్షిణ మధ్య రైల్వే స్పందిస్తుందా.. స్పందించినా

## రాజ్యాంగంతోనే భారత్ సమైక్యం సుదృఢం



**ప్రయాగ్‌రాజ్-నవభూమి::** ఎటువంటి సంక్షోభం తలెత్తినా భారతదేశం సమైక్యంగా, సుదృఢంగా ఉండేలా రాజ్యాంగం తగిన జాగ్రత్తలను పొందుపరిచిందని సీజేఐ జస్టిస్ గవాయ్ తెలిపారు. శనివారం అలహాబాద్ హైకోర్టు న్యాయవాదుల చాంబర్లతోపాటు బహుళ అంతస్తుల పార్కింగ్ సదుపాయాన్ని జస్టిస్ గవాయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం తర్వాత భారత్ అభివృద్ధిపథంలో కొనసాగిందంటే అది రాజ్యాంగం వల్లనేనన్నారు. మన పొరుగుదేశాల పరిస్థితి ఎలా ఉందో కనిపిస్తూనే ఉందన్నారు. రాజ్యాంగం అమలైన ఏడున్నర దశాబ్దాల కాలంలో దేశంలో సామాజిక, ఆర్థిక సమానత్వాన్ని తీసుకురావటానికి శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలు ఎంతగానో తోడ్పడ్డాయని తెలిపారు. ప్రాథమిక హక్కులకు, ఆదేశిక సూత్రాలకు మధ్య వైరుధ్యం తలెత్తితే ప్రాథమిక హక్కులకే ప్రాధాన్యం ఇవ్వాలని 1973 ముందు వరకూ సుప్రీంకోర్టు భావించేదని జస్టిస్ గవాయ్ తెలిపారు. 1973లో 13 మంది సభ్యుల సుప్రీంకోర్టు ధర్మాసనం.. రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు ఉంటుందని పేర్కొంటూనే.. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు రాజ్యాంగానికి ఆత్మవంటివని ఆ తీర్పులో సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. రాజ్యాంగం అనే బంగారు రథానికి ఇవి రెండు చక్రాల వంటివని, ఏ చక్రాన్ని ఆపినా రథం ఆగిపోతుందని జస్టిస్ గవాయ్ హెచ్చరించారు.

# మనసు మార్చుకున్న ముస్కాన్ రస్తోగి



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రేమించి పెళ్లాడిన నేవీ అధికారి అయిన భర్తను.. ప్రియుడితో కలిసి చంపేసి ఆపై 15 ముక్కలుగా నరికి డ్రమ్ములో పెట్టి సిమెంట్‌తో సీల్ చేసిన ముస్కాన్ రస్తోగి గురించి అందరికీ తెలిసిందే. మొన్నటి వరకు తనను ప్రియుడితో ప్రత్యేక సెల్‌లో ఉంచాలంటూ డిమాండ్ చేసిన ముస్కాన్.. గర్భం దాల్చిన తర్వాత తన మనసు మార్చుకుంటున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఇప్పుడు ఇప్పుడు ఆమె మరో కొత్త డిమాండ్ చేస్తున్నట్లు జైలు అధికారుల తాజా నివేదికలో వెల్లడైంది. ఆమె ఏం డిమాండ్ చేస్తోందంటే..మీరట్ జైలులో ఉన్న ముస్కాన్ రస్తోగి.. తనను వేరుగా ఇతర సెల్‌లో కాకుండా తన ప్రియుడితోనే ఒకే సెల్‌లో ఉంచాలని డిమాండ్ చేసింది. అయితే ఇప్పుడు తన మనసు మార్చుకుని తాను చదువుకుంటానని, తనను చదివించాలని డిమాండ్ చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. తాను న్యాయశాస్త్రం చదువుకుంటానని, ఆ తర్వాత తన కేసును తానే వాదించుకుంటానని అడుగుతున్నట్లు జైలు అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు.

ముస్కాన్ రస్తోగి డిమాండ్‌ను తాము నెరవేరుస్తామని తనని తన ఇష్టప్రకారం చదివిస్తామని జైలు అధికారులు చెబుతున్నారు. అయితే తను ముందుగా సీనియర్ సెకండరీ పూర్తి చేయాలని పేర్కొంటున్నారు.

"ముస్కాన్ రస్తోగి జైలులో ఉన్నప్పటి నుంచి ఆమె కుటుంబం నుంచి తనను చూడటానికి ఎవరూ రాలేదు. సాహిల్ అమ్మమ్మ, సోదరుడు అతన్ని కలుస్తున్నారు. ఇప్పుడు ముస్కాన్ న్యాయ విద్యను అభ్యసిస్తానని కోరింది. తన కోరికను మేము పరిగణనలోకి తీసుకుంటాం. ఆమె చదువుకోవాలనుకుంటే, అందుకు అవసరమైన అన్ని వనరులు కల్పిస్తాం." అని జైలు సూపరింటెండెంట్ వీరేషన్ రాజ్ శర్మ తెలిపారు. ముస్కాన్ రస్తోగి తన ప్రియుడు సాహిల్‌తో కలిసి మర్చంట్ నేవీ ఆఫీసర్ అయిన తన భర్తను అతి కిరాతకంగా చంపింది. ఆపై ముక్కలు చేసి డ్రమ్ములో సిమెంట్‌తో సీల్ వేసింది. ఈ హత్యోదంతంపై మీరట్ పోలీసులు 1000 పేజీల ఛార్జిషీట్ దాఖలు చేశారు. రాజ్‌పుత్‌ను అతని భార్య ముస్కాన్ రస్తోగి, ఆమె ప్రియుడు సాహిల్.. మొదట మత్తుమందు ఇచ్చి, కత్తితో పొడిచి చంపారని ఆరోపించారు. ఆ తర్వాత సాహిల్.. రాజ్‌పుత్ మృతదేహాన్ని ముక్కలుగా నరికి, బ్లూ కలర్ డ్రమ్ములో వేసి పై నుంచి సిమెంట్‌తో సీల్ చేసినట్లు ఛార్జీషీట్‌లో పేర్కొన్నారు. తన తండ్రిని డ్రమ్‌లో ఉన్నాడంటూ రాజ్‌పుత్ ఆరేళ్ల కుమార్తె పొరుగు వారికి చెప్పగా హత్యోదంతం బయటకు వచ్చినట్లు అందులో పేర్కొన్నారు.ప్రస్తుతం జైల్లో ఉన్న ఆమె గర్భం దాల్చినట్లు కూడా ఇప్పటికే జైలు అధికారులు వెల్లడించారు. అయితే ఆ బిడ్డ నేవీ ఆఫీసర్‌కే పుట్టి ఉంటే.. బిడ్డను దత్తత తీసుకోవడానికి తాము సిద్ధం అని సౌరభ్ సోదరుడు బబ్లూ రాజ్ పుత్ పేర్కొన్నారు. చూడాలి మరి ఈమెకు పుట్టబోయే బిడ్డ ఎవరి వద్ద ఉండబోతుందనేది.

## ముడి వంటనూనెలపై సుంకం తగ్గింపు

**న్యూఢిల్లీ-నవభూమి:** విదేశాల నుంచి దిగుమతి చేసుకునే మూడు రకాల ముడి వంటనూనెలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని సగానికి సగం తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. ముడి పామాయిల్, ముడి సోయాబీన్ నూనె, ముడి సన్‌ఫ్లవర్ నూనెలపై 20 శాతం మేర ఉన్న 'బేసిక్' కస్టమ్ డ్యూటీ'ని 10 శాతానికి తగ్గిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇతరత్రా పన్నులను కలుపుకొంటే దిగుమతి చేసుకునే ముడి నూనెపై ప్రస్తుతం ఉన్న 27.5శాతం సుంకం 16.5 శాతానికి తగ్గనుంది. వంట నూనెల రిటెయిల్ ధరలను తగ్గించడం, దేశీయ తయారీదార్లకు రక్షణ కల్పించాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకొంది. దిగుమతి చేసుకునే రిఫైండ్ ఆయిల్‌పై విధించే సుంకాల్లో ఎలాంటి మార్పు చేయలేదు. రిఫైండ్ ఆయిల్‌పై 27.5శాతం బేసిక్ కస్టమ్స్ డ్యూటీ ఉండగా, ఇతరత్రా కలుపుకొంటే దిగుమతిదార్లు మొత్తంగా 35.75 శాతం చెల్లించాల్సి ఉంటుంది. దీంట్లో ఎలాంటి మార్పులు లేవు. ఈ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుంది. దేశ అవసరాల్లో 50 శాతం వంట నూనెలను విదేశాల నుంచే దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. 2023-24 మార్కెట్ సంవత్సరం (నవంబరు-అక్టోబరు నెలల మధ్యకాలం)లో రూ.1.32 లక్షల కోట్లు విలువచేసే 159.6 లక్షల టన్నుల వంట నూనెలను దిగుమతి చేసుకోవాల్సి వచ్చింది.



# వానల్లో హాయ్ హాయ్...

వానల్లో వేసుకునే మేకప్ తడికి చెదిరిపోకుండా ఉండాలి. అందుకోసం మాన్‌సూన్ ప్రూఫ్ మేకప్ ఎంచుకోవాలి. వాన నీటికి చెక్కుచెదరని ఉత్పత్తులు, మెలకువలు పాటించాలి. అవేంటంటే...
ఇలా సిద్ధం చేయాలి.జిడ్డు లేని మాయిశ్చరైజర్‌ను ఎంచుకోవాలి. అప్పుడే తేమతో మేకప్ కరిగిపోకుండా, జారిపోకుండా ఉంటుంది.నీటిని తట్టుకునే ప్రైమర్ ఉపయోగించాలి. ఇది నున్నని బేస్‌గా మారి, మేకప్‌ను ఎక్కువ సమయం పాటు నిలిపి ఉంచుతుందిసన్‌స్క్రీన్ వాడడం ఆపేయకూడదు. అతినీలలోహిత కిరణాల నుంచి రక్షణ కోసం సన్‌స్క్రీన్ వాడడం తప్పనిసరి.
ఫౌండేషన్ ఇలా...తేలికపాటి బిబి క్రీమ్‌ను ఎంచుకోవచ్చు. భారీగా ఉండే, ఫుల్ కవరేజ్ ఫౌండేషన్లు ఈ కాలానికి తగినవి కావు. ఇవి అసౌకర్యంగా ఉండడమే కాకుండా, తేమకు కరిగిపోతాయి.మేకప్ చెదిరిపోకుండా ఉండడం కోసం, మెరుపు నియంత్రించడం కోసం సెట్టింగ్ పౌడర్ ఉపయోగించాలి. మ్యాట్ ఫినిషింగ్ స్ప్రేతో మేకప్ ఎక్కువ సమయం పాటు చెదిరిపోకుండా ఉంటుంది. అలాగే సహజ సిద్ధమైన మెరుపును అందిస్తుంది.
మేకప్:కళ్లను తీర్చిదిద్దడం కోసం, కనురెప్పల చిక్కదనాన్ని పెంచడం కోసం వాటర్‌ప్రూఫ్ ఐలైనర్, మస్కారాలనే ఎంచుకోవాలి.పౌడర్ ఆధారిత ఐ షాడో ఎంచుకుంటే, చెదిరిపోకుండా సహజసిద్ధంగా కనిపిస్తుంది.



# బస్సుతో భరోసా



"మన దేశంలో రొమ్ము క్యాన్సర్ కేసులు త్వరితంగా పెరిగిపోడానికి కారణం అవగాహనా రాహిత్యమే! మరీ ముఖ్యంగా గ్రామీణ మహిళల్లో ఈ వ్యాధి పట్ల అవగాహన చాలా తక్కువ. దాంతో ఎంతో ఆలస్యంగా వైద్యులను ఆశ్రయిస్తూ, వ్యాధి ముదిరిపోయి, మృత్యువాత పడుతున్న సందర్భాలు కోకొల్లలు. ఈ ధోరణికి అడ్డుకట్ట వేయాలనే సంకల్పంతో, వ్యాధి నిర్ధారణ పరీక్షలను మహిళలకు చేరువ చేయడం కోసం 'బ్రెస్ట్ హెల్త్ ఎక్స్‌ప్రెస్' పేరిట ఒక బస్సును ప్రారంభించాను. రొమ్ము క్యాన్సర్ నివారణ వైపు నా ప్రయాణం సాగడం వెనకొక ఆసక్తికరమైన కథ ఉంది. దీనికి కారణం అమ్మ. 2012లో అమ్మకు రొమ్ములో సమస్య తలెత్తింది. దాంతో అమ్మ తనకు క్యాన్సర్ సోకిందేమోనని చాలా భయపడి పోయింది. వైద్యం కోసం ఏ డాక్టర్‌ను కలవాలో కూడా మాకు ఆ రోజుల్లో తెలియదు. దాంతో మేము క్యాన్సర్ వైద్య నిపుణుడిని కలిసాం.
ఆయన కొన్ని పరీక్షలు రాశారు. ఆ పరీక్షలు చేయించుకుంటున్న సమయంలో కూడా విపరీతమైన భయం. ఆ పరిస్థితులు నాపై బలమైన ముద్ర వేశాయి. అమ్మకు క్యాన్సర్ లేదని పరీక్షల్లో తేలిపోయింది. దాంతో అందరం ఊపిరి పీల్చుకున్నాం. నేను వైద్య విద్య చదవాలని.. అది కూడా రొమ్ము క్యాన్సర్‌కు సంబంధించిన స్పెషాలిటీ ఎంచుకోవాలని ఆ సమయంలో నిర్ణయించుకున్నా. అలా అమ్మకొచ్చిన అస్వస్థత నన్ను క్యాన్సర్ వైద్య విద్య వైపు నడిపించింది. చెన్నైలో రామచంద్ర మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పూర్తి అయిన తర్వాత ముంబయిలోని టాటా మెమోరియల్‌లో ఫెలోషిప్ పూర్తి చేసుకున్నా. క్యాన్సర్ రోగులకు రొమ్ము పునర్‌నిర్మాణంలో నైపుణ్యం సాధించటం కోసం యూకేలో ఒక కోర్సు ఉంది. అది పూర్తి చేశాక, హైదరాబాద్ వచ్చి వైద్య వృత్తిని ప్రారంభించాది.
మొదట్లో...నేను వైద్య వృత్తిని ప్రారంభించిన రోజుల్లో రొమ్ము క్యాన్సర్‌పై ప్రజల్లో ఎక్కువ అవగాహన ఉండేది కాదు. క్యాన్సర్‌ను గుర్తించే పద్ధతులు కూడా ఎక్కువ ప్రచారంలో లేవు. దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఎంతో నష్టపోతున్నారని గమనించాం. ఎక్కువ మంది మహిళలు రొమ్ములలో సమస్యలతో డాక్టర్ల దగ్గరకు వెళ్లటానికి ఇబ్బంది పడుతూ ఉంటారు. డాక్టర్ల దగ్గరకు వారు రారు కాబట్టి.. మనమే వాళ్ల దగ్గరకు వెళ్తే బావుంటుందనే ఉద్దేశంతో బ్రెస్ట్ హెల్త్ ఎక్స్‌ప్రెసను ప్రారంభించాం. దీనిలో అన్ని అత్యాధునిక రోగ నిర్ధారణ పద్ధతులు ఉంటాయి. వీటి ద్వారా మహిళలను పరీక్షించి వారికి ఏవైనా సమస్యలు న్నాయా అనే విషయాన్ని నిర్ధారిస్తారు. ఇలా ఇప్పటి దాకా తెలంగాణలోని అనేక జిల్లాలలో వేల సంఖ్యలో మహిళలను పరీక్షించాం. రొమ్ము క్యాన్సర్ ఉన్నవారికి ఉచితంగా చికిత్సను కూడా అందిస్తున్నాం. కేవలం గ్రామీణ ప్రాంతాల్లోని పేద మహిళలకు మాత్రమే కాకుండా- వారితో మమేకమయిపోయిన ఆశా వర్కర్స్‌కు కూడా పరీక్షలు నిర్వహించాం. దీని వల్ల రెండు రకాల లాభాలు ఉంటాయి. ఆశా వర్కర్లకు సరైన వైద్య సదుపాయం లభిస్తుంది.. అంతే కాకుండా వారికి ఈ అంశంపై అవగాహన ఉండటం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఇతరులకు వారు ఈ సమస్య తీవ్రత చెప్పగలుగుతారు. దీని వల్ల మంచి ఫలితాలు లభించాయి.

**ఉచితంగానే...**

రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించే పరీక్షలు కూడా ఒక క్రమ పద్ధతిలో సాగాలి. సాధారణంగా రొమ్ములో గడ్డ అనగానే వైద్యులు మామోగ్రాఫ్ పరీక్షనే సూచిస్తూ ఉంటారు. కానీ 40 ఏళ్ల లోపు మహిళలు మామోగ్రామ్ చేయించుకోవడం సరి కాదు. కాబట్టి మేం భౌతిక పరీక్షలు, ఇతరత్రా పరీక్షలతో వ్యాధిని అంచనా వేసి, అవసరమైన వారికే మామోగ్రామ్ చేపడతాం. పరీక్షలో వ్యాధి నిర్ధారణ అయిన పక్షంలో తదుపరి చికిత్సల గురించి వివరిస్తాం. ఆర్థిక పరిస్థితి సహకరించని వారికి మేమే ఉచితంగా పూర్తి చికిత్సను అందిస్తాం. కొన్ని సందర్భాల్లో రొమ్ముల్లో క్యాన్సర్ కాని గడ్డలు కూడా ఏర్పడుతూ ఉంటాయి. వాటికి సంబంధించిన చికిత్సలను కూడా ఉచితంగా అందిస్తున్నాం. మా దగ్గర చికిత్స పొంది మళ్లీ సాధారణ జీవితం జీవిస్తున్న వారిని చూస్తుంటే చాలా ఆనందంగా ఉంటుంది. ఇంకా మరింత మందికి సాయం చేయాలనే ఉత్సాహం కలుగుతుంది."

**గోగుమళ్ల కవిత**

**మర్చిపోలేని అనుభవం**

కొందరు మహిళలకు గర్భిణిగా ఉన్నప్పుడు, లేదా ప్రసవం తర్వాత ఏడాది లోపు రొమ్ము క్యాన్సర్ సోకవచ్చు. ఒక సారి 29 ఏళ్ల గర్భిణి నన్ను కలిసింది. ఆమెకు రెండు రొమ్ముల్లోను గడ్డలు ఉన్నాయి. మొదట్లో అవి క్యాన్సర్‌కు సంబంధించినవి కావని వైద్యులు నిర్ధారించారు. కానీ నేను పరీక్షలు చేయిస్తే అవి క్యాన్సర్ గడ్డలని తేలింది. అప్పుడు వైద్యం మొదలుపెట్టి.. మళ్లీ ఆమెకు రొమ్ములు పునర్‌నిర్మించటానికి రెండేళ్ల సమయం పట్టింది. ఆ సమయంలో ఆమె తన స్థైర్యం కోల్పోలేదు. శరీరంలోని క్యాన్సర్‌తో పోరాడి గెలిచింది. ఇలాంటి వారు ఎంతో మంది ఉన్నారు. వారందరి గురించి ప్రపంచానికి తెలిస్తే- క్యాన్సర్ బాధితులకు స్ఫూర్తి కలుగుతుంది.

# పదే పదే కడగకూడదా



మన శరీరంలో కొన్ని భాగాలు చాలా సున్నితంగా ఉంటాయి. పరిశుభ్రత పేరుతో వాటిని పదేపదే కడిగితే అనారోగ్య సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు.కొంతమంది... జిడ్డుగా ఉందనో మొటిమలు వస్తున్నాయనో ముఖాన్ని పదే పదే సబ్బుతో రుద్ది కడుగుతూ ఉంటారు. దీనివల్ల ముఖం మీద ఉండే సహజ నూనెలు తొలగిపోయి చర్మం పొడిబారుతుంది. ముఖం మృదుత్వాన్ని కోల్పోతుంది. ముఖాన్ని రోజుకు మూడుసార్ల కంటే ఎక్కువగా కడగకూడదు.
ముక్కులోపలి భాగాన్ని కూడా ఎక్కువగా శుభ్రం చేయకూడదు. ఇక్కడ.... లోపలికి ప్రవేశించే గాలిని శుభ్రపరచి చుట్టూ తేమగా ఉంచే పొర ఉంటుంది. ముక్కును ఎక్కువగా నీళ్లతో శుభ్రం చేస్తూ ఉంటే ఈ పొర దెబ్బతింటుంది. దీంతో దుమ్ము కణాలు శ్వాస నాళాల్లోకి చేరి తుమ్ములు, దగ్గు లాంటి శ్వాసకోశ సమస్యలను కలిగిస్తాయి.కంటి చుట్టూ నల్లని వలయాలు వచ్చాయని, వేళ్ల మధ్య మురికి చేరిందని ఆ ప్రదేశాలను అతిగా రుద్దకూడదు. ఈ భాగాల్లో చర్మం చాలా సున్నితంగా ఉంటుంది. శుభ్రత పేరుతో మాటిమాటికీ సబ్బుతో కడుగుతూ ఉంటే చర్మం పొరలు బలహీనమై ఇన్ఫెక్షన్లు సోకవచ్చు.జననేంద్రియాలను కూడా సబ్బు లేదా షాంపూతో పదేపదే శుభ్రం చేయకూడదు. అలా చేస్తే ఆ భాగాల్లోని పీహెచ్ స్థాయిలు దెబ్బతిని దురద, మంట లాంటి సమస్యలు ఏర్పడవచ్చు. గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకుంటే చాలు.

# సంప్రదాయ నగలు ఎప్పుడూ ప్రత్యేకమే!





ఫ్యాషన్ ప్రపంచంలో భారతదేశానికి చెందిన సంప్రదాయ దుస్తులు, నగలు ఎప్పుడూ ప్రత్యేకమే! మగువల మేనిపై మెరిసిపోయే ఆభరణాలకు మనదేశమే పుట్టినిల్లు. సంక్లిష్టమైన కళానైపుణ్యంతో రూపొందిన జడావు ఆభరణాలకు పూర్వం ఉన్న ఆదరణ అంతా ఇంతా కాదు. రాచరికపు శోభను ఇనుమడింపజేసేలా రాళ్లను పొదిగే ప్రత్యేక నైపుణ్యాన్ని జడావు కళగా పిలిచేవారు. అలా రూపుదిద్దుకున్న ఆభరణాలు జడావు నగలుగా ప్రసిద్ధి. నేటికీ పెండ్లిళ్లు, పండుగలు లాంటి సంప్రదాయ వేడుకల్లో ఈ భారీ నగలను ధరిస్తున్నారు. పట్టుచీర మీదికైనా, లంగావోణీ, గాగ్రా పైకి కూడా ఇవి అందంగా నప్పుతాయి.ఇందులో భారీ కంఠాభరణాలు, చోకర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. కెంపులు, వజ్రాలు, పచ్చలు, వైడూర్యాలు ఇలా విలువైన రత్నాలను ఎలాంటి జిగురు లేకుండా నగల ఆకృతుల్లో పొదగడమే కాకుండా, ఎలాంటి ఎనామిల్ ఫినిషింగ్ లేకుండా రూపొందించడమే జడావు నగల ప్రత్యేకత.
తరాల కిందటి నగలను ఈ తరం మెచ్చే విధంగా రూపొందిస్తున్నారు డిజైనర్లు. రాళ్ల కాంబినేషన్‌లోనూ






వైవిధ్యాన్ని చూపుతూ అతివల మనసు దోచేస్తున్నారు. ఈ తరహా నగలు బంగారంలోనే కాకుండా ఇమిటేషన్ జువెలరీగానూ అందుబాటులోకి వచ్చాయి. వన్‌గ్రామ్ గోల్డ్, ఆక్సిడైజ్డ్ సిల్వర్‌లోనూ ఇవి దొరుకుతున్నాయి. ఎందుకు ఆలస్యం.. మీరూ ఒకసారి ట్రై చేయండి.







# కల్తీ లేని నెయ్యి దొరుకుతుందా?



మంది ఎంత పెరిగినా, బజార్లో దొరికే నేతి మిఠాయిలకు కొదవుండదు. ఇక్కడే నెయ్యి తాజాదనం గురించి తార్కికంగా ఆలోచించాలి. స్వచ్ఛమైన నెయ్యిని పొందడం కోసం కల్తీలను పసిగట్టడంతో పాటు, ఇంట్లో స్వయంగా నేతిని తయారుచేసుకోగలిగే మెలకువల గురించి తెలుసుకోవాలి.

**కల్తీ లేని నెయ్యి దొరుకుతుందా?**

మంది ఎంత పెరిగినా, బజార్లో దొరికే నేతి మిఠాయిలకు కొదవుండదు. ఇక్కడే నెయ్యి తాజాదనం గురించి తార్కికంగా ఆలోచించాలి. స్వచ్ఛమైన నెయ్యిని పొందడం కోసం కల్తీలను పసిగట్టడంతో పాటు, ఇంట్లో స్వయంగా నేతిని తయారుచేసుకోగలిగే మెలకువల గురించి తెలుసుకోవాలి.మనం కూరగాయలు, పండ్లు, పూల మొక్కలు పెంచుకుంటాం. పప్పుధాన్యాలు పండించుకుంటాం. కోళ్లు, మేకలను పెంచుకుంటాం! తిరగళ్లతో పిండ్లు ఇసురుకుంటాం! కానీ ఘన, ద్రవ రూపాల్లోని కొవ్వులను మాత్రం బయటి నుంచే కొనుక్కుంటూ ఉంటాం! వంటల కోసం, రుచి కోసం ఉపయోగించే నూనెలు, నెయ్యిలను ఇళ్లలో తయారు చేసుకునే సంప్రదాయం క్రమేపీ అడుగంటింది. అవసరం పెరగడం, ఉత్పత్తులు తగ్గడం వల్ల కల్తీలు సర్వత్రా సర్వసామాన్యపోయాయి. నెయ్యిలోని పోషక విలువల గురించి అవగాహన పెరిగిన తర్వాత, తాజా నెయ్యి కోసం వెంపర్లాట ఊపందుకుంది. కానీ కల్తీ లేని నెయ్యి బజార్లో దొరుకుతుందా? నిజానికి ఎంత ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నా, నూరు శాతం స్వచ్ఛమైన నెయ్యి దొరకని పరిస్థితి నెలకొని ఉంది. అయినా పిండి వంటల తయారీ కోసం, భోజనంలో రుచిని పెంచుకోవడం కోసం తరచూ నెయ్యి మీద ఆధారపడక తప్పడం లేదు. దాంతో మార్కెట్లో దొరికే బ్రాండెడ్ ఘీల మీద ఆధార పడుతున్నాం. లేదంటే గ్రామాల్లో గాలించి తెచ్చుకుంటు న్నాం. అయితే ఇలా మనం స్వచ్ఛమైన నెయ్యినే కొంటున్నామా?

**కల్తీ నెయ్యిని ఇలా కనిపెట్టాలి**

నెయ్యి విషయంలో కళ్లు, ముక్కు మనల్ని మోసం చేయలేవు. ఘుమఘుమలాడుతూ, లేత బంగారు రంగులో కనిపించేది మాత్రమే స్వచ్ఛమైన నెయ్యి. రంగు, వాసనలు, గాఢతలో తేడాలు కనిపిస్తే, కొన్ని తేలికపాటి పరీక్షలతో నెయ్యిలో జరిగిన కల్తీని సునాయాసంగా కనిపెట్టవచ్చు.
అదెలాగంటే...పాల అవక్షేప పరీక్ష: తెల్ల పేపర్ లేదా ప్లేటు మీద ఒక స్పూను నెయ్యిని వేసి, కొన్ని గంటల పాటు అలాగే వదిలే యాలి. తర్వాత పేపర్, లేదా ప్లేటు మీద ఏవైనా మలినాలు, అవక్షేపాలు కనిపిస్తే ఆ నెయ్యి కల్తీదని అర్థం చేసుకోవాలి. స్వచ్ఛమైన నెయ్యితో ఎలాంటి మరకలు ఏర్పడవు.
స్పష్టత, ఆకృతి: స్వచ్ఛమైన నెయ్యి పారదర్శకంగా ఉంటుంది. నున్నని టెక్స్‌చర్‌ను కలిగి ఉంటుంది. మసకగా ఉన్నా, కణుపులు కనిపించినా, ముద్దగా ఉన్నా దాన్లో కల్తీ జరిగిందని అర్థం చేసుకోవాలి. స్వచ్ఛమైన నేయి, గది ఉష్ణోగ్రతలో ద్రవ రూపంలో ఉంటుంది.
బర్న్ టెస్ట్: ఒక టీ స్పూను నెయ్యిని ప్యాన్‌లో వేడి చేసి అది కల్తీదో కాదో కనిపెట్టవచ్చు. స్వచ్ఛమైన వేడి తగిలిన వెంటనే ఎలాంటి పొగలు, మాడు వాసనలను వెలువరించకుండా క్షణాల్లో కరిగిపోతుంది. మలినాలు కలిసిన నెయ్యి పొగలు, దుర్వాసనలను వెలువరిస్తుంది.నీళ్ల పరీక్ష: గోరువెచ్చని నీళ్లలో కొద్ది పాటి నెయ్యిని వేయాలి. నెయ్యి స్వచ్ఛమైనదైతే వెంటనే నీళ్లలో కరిగిపోతుంది. నీళ్లు కూడా స్పష్టంగా ఉంటాయి. ఒకవేళ ఏదానా మడ్డి, మలినాలు నెయ్యి నుంచి వేరుపడితే, అది కల్తీదని అర్థం చేసుకోవాలి.ఫ్రిజ్ పరీక్ష: నెయ్యిని కొన్ని గంటల పాటు ఫ్రిజ్‌లో ఉంచాలి. స్వచ్ఛమైన నెయ్యి హెచ్చుతగ్గులు లేకుండా సమంగా గడ్డకడుతుంది. దీన్లో వేర్వేరు పొరలు, స్ఫటికాలూ కనిపించవు. హెచ్చుతగ్గులతో కూడిన పొరలు, స్ఫటికాలూ కనిపిస్తే అది కల్తీ నెయ్యిని అర్థం.రుచి పరీక్ష: స్వచ్ఛమైన నెయ్యి నోట్లో వేసుకున్నప్పుడు వెన్నలా తగులుతుంది. కల్తీ నెయ్యి తేలికగా గొంతులోకి జారకుండా, దంతాలకూ, నాలుకకూ అంటుకుంటుంది.మరక పరీక్ష: స్వచ్ఛమైన నెయ్యి ఎలాంటి మరకలనూ ఏర్పరచదు. వస్త్రం మీద నెయ్యి మరక ఏర్పడినా, ఏవైనా అవక్షేపాలు మిగిలిపోయినా ఆ నెయ్యి కచ్చితంగా కల్తీదే!

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11 హైదరాబాద్ సోమవారం 02 | జూన్ | 2025

## వినియోగదారులకు అలర్ట్.. నేటి నుంచి అమల్లోకి కొత్త రూల్స్




**న్యూఢిల్లీ-నవభూమి:**క్రెడిట్ కార్డ్ వినియోగదారులకు కొన్ని కీలక మార్పులు రానున్నాయి. యుటిలిటీ బిల్లుల (విద్యుత్, నీరు వంటివి) చెల్లింపులకు అదనపు ఛార్జీలు విధించే అవకాశం ఉంది. అలాగే, కొన్ని బ్యాంకులు ఇంధన చెల్లింపులపై (ఉదాహరణకు, కోటక్ మహీంద్రా బ్యాంక్) నెలవారీ పరిమితిని మించి చెల్లిస్తే 1% ఛార్జీని వసూలు చేయవచ్చు. అద్దె, యుటిలిటీ బిల్లులు, బీమా వంటి వాటిపై లభించే రివార్డ్ పాయింట్లపై కూడా పరిమితులు విధించే అవకాశం ఉంది. ఆటో-డెబిట్ చెల్లింపులు విఫలమైతే విధించే జరిమానా 2%కి తగ్గించబడవచ్చు. అంతర్జాతీయ లావాదేవీల రుసుములు, రివార్డ్ పాయింట్లపై కూడా మార్పులు ఉండవచ్చు కాబట్టి, మీ బ్యాంకుతో నిర్ధారించుకోవడం మంచిది.ఉచిత పరిమితికి మించి డబ్బు విత్‌డ్రా చేయడానికి ఛార్జీలు పెరిగే అవకాశం ఉంది. ప్రతి బ్యాంకు తన సొంత నిబంధనలను కలిగి ఉంటుంది, కాబట్టి మీ బ్యాంకు వెబ్‌సైట్ లేదా యాప్‌ను తనిఖీ చేయడం అవసరం. ఇదిలా ఉండగా, ప్రతి నెల 1వ తేదీన దేశీయ %ూా+% సిలిండర్ ధరలు సవరించబడతాయి. చమురు కంపెనీలు మరియు మార్కెట్ పరిస్థితుల ఆధారంగా ధరలు పెరగవచ్చు, తగ్గవచ్చు లేదా మారకుండా ఉండవచ్చు.

## జూన్ నెలలో 12 రోజులు బ్యాంకులు బంద్.. ఈ లిస్ట్ చూశారా..




**న్యూఢిల్లీ-నవభూమి:**మీరు ఈ జూన్ నెలలో ఏదైనా ముఖ్యమైన బ్యాంకు సంబంధిత పని కోసం ప్లాన్ చేస్తున్నారా. అయితే ముందుగా ఈ సెలవుల గురించి తెలుసుకోండి. లేదంటే హాలిడే ఉన్న సమయంలో బ్యాంకులకు వెలితే ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అయితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన బ్యాంకు సెలవుల జాబితా ప్రకారం, జూన్ నెలలో మొత్తం 12 రోజులు బ్యాంకులు బంద్ ఉంటాయి. వీటిలో రెండో, నాలుగో శనివారం, ఆదివారం కలిసి ఉంటాయి. దీంతోపాటు స్థానిక, జాతీయ పండుగలు కూడా ఉన్నాయి. కాబట్టి మీరు బ్యాంకింగ్ సంబంధిత పనులను ముందుగానే ప్లాన్ చేసుకోవడం మంచిది.

జూన్ 2025లో బ్యాంకు సెలవులు

1 జూన్ (ఆదివారం): వారాంతపు సెలవు
6 జూన్ (శుక్రవారం): బక్రీద్ - కేరళలో బ్యాంకులు బంద్ ఉంటాయి
7 జూన్ (శనివారం): బక్రీద్ - దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు, కానీ గుజరాత్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, కేరళలో తెరిచి ఉంటాయి
8 జూన్ (ఆదివారం): వారపు సెలవు
11 జూన్ (బుధవారం): సంత్ కబీర్ జయంతి/సాగా దావా - సిక్కిం, మేఘాలయలో బ్యాంకులు మూసివేయబడతాయి
14 జూన్ (శనివారం): రెండో శనివారం - దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకులకు హాలిడే
15 జూన్ (ఆదివారం): వారాంతపు సెలవు
22 జూన్ (ఆదివారం): వారాంతపు సెలవు
27 జూన్ (శుక్రవారం): రథయాత్ర/కాంగ్ - ఒడిశా, మణిపూర్‌లో బ్యాంకులకు హాలిడే
28 జూన్ (శనివారం): నాలుగో శనివారం - దేశవ్యాప్తంగా బ్యాంకులకు హాలిడే
29 జూన్ (ఆదివారం): వారపు సెలవు
30 జూన్ (సోమవారం): రెమ్నా ని (శాంతి దినం) - మిజోరంలో బ్యాంకులకు సెలవు

కొన్ని సెలవులు ఆయా రాష్ట్రాలను బట్టి మారుతుంటాయి. కాబట్టి మీ స్థానిక పండుగలను చూసుకుని బ్యాంకులకు వెళ్లే రోజును నిర్ణయించుకోవడం మంచిది.

బ్యాంకులు బంద్ ఉన్నప్పటికీ..

బ్యాంకు శాఖలు మూసివేయబడినప్పటికీ నెట్ బ్యాంకింగ్, %ఖూ×%, మొబైల్ బ్యాంకింగ్, %ూువీ% వంటి డిజిటల్ బ్యాంకింగ్ సేవలు యథావిధిగా పనిచేస్తాయి. అయితే, చెక్ క్లియరెన్స్, డిమాండ్ డ్రాఫ్ట్, పాస్‌బుక్ అప్?డేట్ వంటి సేవలు బ్యాంకు శాఖల ద్వారా మాత్రమే సాధ్యమవుతాయి. అందువల్ల, ఈ పనులను సకాలంలో పూర్తి చేసుకోవడం మంచిది.

## స్థిరంగా బంగారం, వెండి ధరలు.. ఎంతకు చేరాయంటే..



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశంలో ఆదివారం (జూన్ 1, 2025) బంగారం, వెండి ధరలు స్థిరంగా ఉన్నాయి. ఈ క్రమంలో గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఈరోజు ఉదయం 6.30 గంటల సమయానికి హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ.97,310గా ఉంది. మరోవైపు 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 89,200 స్థాయిలో ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.97,460కి చేరగా, 22 క్యారెట్ల గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ.89,350కు చేరింది.

నగరాల వారీ బంగారం ధరలు

చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 97,310
ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 97,310
న్యూఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.97,460
కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 97,310
బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 97,310
హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 97,310
కేరళలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 97,320
వడోదరలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 97,360
అహ్మదాబాద్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 97,360


**ఈరోజు వెండి ధరలు**

ఈరోజు వెండి ధరలు కూడా స్థిరంగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.99,900గా ఉండగా, హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.110,900గా కలదు. చెన్నై, మధురై, త్రివేంద్రం ప్రాంతాల్లో మాత్రం వెండి రేట్లు రూ.110,900గా ఉన్నాయి. మరోవైపు ముంబై, బెంగళూరు, పూణే, లక్నో, పాట్నా, అయోధ్య, సూరత్ వంటి ప్రాంతాల్లో కూడా కేజీ వెండి రేటు .99,900 స్థాయిలో ఉంది.

**గోల్డ్ రేట్లలో మార్పు ఎందుకు..**

బంగారం కొనుగోలు విషయంలో ఆభరణాల తయారీ ఖర్చులు, పన్నులు, ఇతర ఛార్జీలు బంగారం ధరలపై ప్రభావం చూపిస్తాయి. బంగారం కొనుగోలు లేదా పెట్టుబడులు పెట్టే ముందు నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. ఈ క్రమంలో మీరు చిన్న ఆభరణం కొనాలనుకున్నా లేదా పెద్ద పెట్టుబడి చేయాలనుకున్నా ముందుగా ఈ ధరల గురించి తెలుసుకుని నిర్ణయం తీసుకోండి. బంగారం ధరలు ఎప్పటికప్పుడు రోజువారీగా మారుతుంటాయి. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, రూపాయి విలువ తగ్గుదల, కేంద్ర ప్రభుత్వ విధానాలు వంటి అనేక అంశాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తాయి.

# కేంద్రం అద్భుత పథకం




**న్యూఢిల్లీ-నవభూమి:** తల్లిదండ్రులు తమ ఆడబిడ్డల భవిష్యత్తు గురించి ఎన్నో కలలు కంటుంటారు. ఉన్నత విద్యను అందించడం, ఉన్నత స్థానంలో నిలబెట్టడం, ఆపై ఘనంగా పెళ్లి చేయడం వంటి బాధ్యతలకు భారీగా నిధులు అవసరం అవుతాయి. ఈ ఆధునిక యుగంలో, ఆడపిల్లల తండ్రులను ఆర్థికంగా ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక అద్భుతమైన పథకాన్ని అమలు చేస్తోంది. అదే సుకన్య సమృద్ధి యోజన (%ూళ్%). ఈ చిన్న పొదుపు పథకం చిన్న మొత్తాల్లో పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలంలో మంచి రాబడి వస్తుంది. ఈ భారీ నిధి మీ కుమార్తె ఉన్నత చదువులకు లేదా ఆమె వివాహ ఖర్చులకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

**సుకన్య సమృద్ధి యోజన అంటే ఏమిటి? ఎలా పనిచేస్తుంది?**

సుకన్య సమృద్ధి యోజన అనేది ఆడపిల్లల విద్య, వివాహం కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఒక చిన్న పొదుపు పథకం. ఇది పోస్టాఫీసులు, బ్యాంకుల ద్వారా నిర్వహించబడుతుంది. ప్రస్తుతం ఈ పథకం వడ్డీ రేటు 8.20 శాతంగా ఉంది. చక్రవడ్డీ వర్తిస్తుంది. వార్షిక ప్రాతిపదికన వడ్డీ లెక్కిస్తారు. ఇక ఆడపిల్ల పదేళ్ల వయసులోపే ఈ పథకంలో చేరేందుకు అవకాశం ఉంటుంది. వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకులు అకౌంట్ తెరవొచ్చు.ఇందులో ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ. 250 కట్టడం ద్వారా అకౌంట్ ఓపెన్ చేయొచ్చు. గరిష్ట పెట్టుబడి రూ. 1.50 లక్షలుగా ఉంది. ఇక దీనిని ఒక ఆర్థిక సంవత్సరంలో ఒకేసారి లేదా ఇన్‌స్టాల్?మెంట్ల రూపంలో ఎన్ని సార్లయినా డిపాజిట్ చేయొచ్చు. నెలనెలా డిపాజిట్ చేయడం ద్వారా కాస్త సులభంగా ఉంటుందని చెప్పొచ్చు.ఇక ఈ పథకానికి 15 సంవత్సరాల లాక్-ఇన్ పీరియడ్ ఉంటుంది. అంటే, 15 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం డిపాజిట్లు చేయాల్సి ఉంటుంది. 15 సంవత్సరాల డిపాజిట్ పూర్తయిన తర్వాత, ఆడపిల్ల 18 సంవత్సరాల వయస్సు లేదా 10వ తరగతి పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత దాదాపు 50 శాతం డబ్బును ఉపసంహరించుకోవచ్చు. ఇక మెచ్యూరిటీ విషయానికి వస్తే అకౌంట్ తెరిచిన తేదీ నుంచి 21 సంవత్సరాలు పూర్తయిన తర్వాత లేదా ఆడపిల్లకు 18 సంవత్సరాలు నిండి వివాహం జరిగే సమయంలో ఖాతాను మూసివేయవచ్చు.

రూ. 70 లక్షల ఫండ్ ఎలా పొందొచ్చు?

మీరు మీ ఆడపిల్ల కోసం రూ. 70 లక్షల నిధిని లక్ష్యంగా పెట్టుకుంటే, నెలకు రూ. 12,500 లేదా ఆర్థిక సంవత్సరంలో రూ. 1,50,000 పెట్టుబడి పెట్టాలి. ఇదే గరిష్ట పెట్టుబడి.

మొత్తం పెట్టుబడి: 15 సంవత్సరాలలో మీ మొత్తం పెట్టుబడి రూ. 22,50,000 అవుతుంది.

వడ్డీ రాబడి: 8.20 శాతం వడ్డీ రేటుతో, మీరు సుమారు రూ. 46,77,578 వడ్డీని పొందుతారు.

మెచ్యూరిటీ మొత్తం: అంటే, మెచ్యూరిటీ నాటికి మీకు మొత్తం రూ. 69,27,578 అందుతుంది. ఇది దాదాపు రూ. 70 లక్షల నిధి అవుతుంది.ఈ పథకం పన్ను ప్రయోజనాలను కూడా అందిస్తుంది. కాబట్టి, ఇది మీ కుమార్తె భవిష్యత్తు కోసం ఆర్థిక ప్రణాళికను రూపొందించడానికి ఒక అద్భుతమైన మార్గం. క్రమబద్ధమైన, చిన్న మొత్తాల పెట్టుబడితో దీర్ఘకాలంలో భారీ మొత్తాన్ని కూడబెట్టుకోవడానికి ఈ పథకం ఎంతగానో సహాయపడుతుంది.

# తక్కువ ధరకే ఫ్లైట్ టికెట్లు



**న్యూఢిల్లీ-నవభూమి:** విమాన ప్రయాణం అంటే చాలా మంది వెనకడుగు వేస్తుంటారు. టికెట్ ధరలు అలా ఉంటాయి మరి. తక్కువ దూరానికైనా వేలల్లో ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇక అంతర్జాతీయ విమానాల్లో వేలు కాదు లక్షల్లో వెచ్చించాల్సి వస్తుంది. అయితే, తరుచూ విమాన ప్రయాణాలు చేసే వారైనా, ఒక్కసారైనా విమానా ఎక్కాలి అనుకునే వారైన ప్రత్యేక సేల్ ద్వారా విమాన టికెట్లపై తగ్గింపు పొందవచ్చు. పరిమిత కాల ఆఫర్ల ద్వారా తక్కువ ధరకే విమాన ప్రయాణం చేయవచ్చు. అయితే, అవి ఎప్పుడు ఉంటాయి అనేది తెలుసుకుంటూ ఉండాలి. దేశీయ దిగ్గజ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా మరోసారి ప్రత్యేక సేల్ తీసుకొచ్చింది. లాస్ట్ మినట్ సేల్ పేరుతో విమాన టికెట్లపై డిస్కౌంట్ ఇస్తోంది. మరి ఆ వివరాలు తెలుసుకుందాం.ఎయిరిండియా తీసుకొచ్చిన లాస్ట్ మినట్ సేల్ ద్వారా టికెట్లు బుకింగ్ చేసుకుంటే విమాన టికెట్లపై 10 శాతం వరకు తగ్గింపు పొందవచ్చు. అయితే, ఎయిరిండియా అధికారిక వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారానే టికెట్లు బుక్ చేసుకోవాలి. ఈ స్పెషల్ సేల్ మే 29వ తేదీనే మొదలైంది. జూన్ 4, 2025 వరకు అందుబాటులో ఉంటుంది. LASTMINUTE కోడ్ ఉపయోగించి డిస్కౌంట్ పొందవచ్చు ఈ ప్రత్యేక సమయంలో టికెట్లు బుక్ చేసుకుని మే 30, 2025 నుంచి జూన్ 5, 2025 మధ్య ఎప్పుడైనా ప్రయాణం చేయవచ్చు. అయితే, ఇది ఎంపిక చేసిన దేశీయ విమాన మార్గాల్లోనే డిస్కౌంట్ లభిస్తుంది.ప్రధానంగా ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్, అమృతసర్, భుజ్, గోవా, జబల్పూర్, వారణాసి, గువాహటి, త్రివేంద్రం, జమ్ము, జోద్‌పూర్, నాగ్‌పూర్, పుణె, ఛండీగఢ్, లెహ్ నగరాల మధ్య నడిచే విమానాల్లో డిస్కౌంట్ వస్తుంది. అలాగే ఇంటర్నేషనల్ రూట్ల విషయానికి వస్తే ఢిల్లీ- సింగపూర్, ఢిల్లీ- హాంకాంగ్, చెన్నై- సింగపూర్, ఫ్రాంక్‌ఫర్ట్- ఢిల్లీ వంటి ప్రధాన మార్గాలు ఉన్నాయి. ఏ విమానాల్లో డిస్కౌంట్ వస్తుందనేది ఎయిరిండియా అధికారిక వెబ్‌సైట్లో స్పెషల్ సేల్ విభాగంలో చెక్ చేసుకోవచ్చు.

ఈ ఆఫర్ జూన్ 4, 2025 అర్ధరాత్రి వరకు అందుబాటులో ఉంటుంది. పరిమిత సీట్లు మాత్రమే ఉంటాయి. ముందు బుకింగ్ చేసుకున్న వారికి అవకాశం లభిస్తుంది. ప్రోమో కోడ్ అనేది టికెట్ బేస్ ఫేర్ పైనే ఉంటుంది. ఇతర ఆఫర్లతో ఈ ఆఫర్ అనేది జత చేయడం కుదరదు. కోడ్ ఉపయోగించి ఆఫర్ పొందవచ్చు. గ్రూప్ బుకింగ్స్ అనేవి అనుమతి ఉండవు. ఎయిరిండియా ఆపరేట్ చేస్తున్న విమానాలకు మాత్రమే వర్తిస్తుంది.

# ఒక్క మాటతో ట్రైన్ టికెట్ బుకింగ్




**న్యూఢిల్లీ-నవభూమి:**తరుచూ రైలు ప్రయాణం చేసే వారికి టికెట్ బుకింగ్, క్యాన్సిల్, ట్రైన్ ట్రాకింగ్ వంటి పనులు చేయండ చాలా కష్టంగా భావిస్తుంటారు. ఆన్‌లైన్‌లో అధికారిక వెబ్‌సైట్లో వెళ్లాల్సిన ఊరు, ట్రైన్ పేరు అంటూ ఎన్నో వివరాలు అందిస్తే టికెట్ బుకింగ్ చేసుకోవచ్చు. బుక్ చేసిన టికెట్‌ను క్యాన్సిల్ చేయాలన్నా సమయం పడుతుంది. అయితే, ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం సంస్థ రైల్వే ప్రయాణికులకు శుభవార్త అందించింది. ఏఐ ఆధారిత వర్చువల్ అసిస్టెంట్ అందుబాటులోకి తెచ్చింది. ఐఆర్‌సీటీసీ సర్వీసులను మరింత సులభంగా అందించేందుకు 'ఆస్క్ దిశా 2.0' పేరుతో ఏఐ అసిస్టెంట్‌ను తీసుకొచ్చింది. దీని ద్వారా నోటి మాటతోనే క్షణాల్లో టికెట్లు బుకింగ్ చేసుకోవచ్చు. ఒక్క క్లిక్‌తో సులువుగా పూర్తి చేయవచ్చు. అది ఎలాగో తెలుసుకుందాం.ఐఆర్‌సీటీసీ అధికారిక వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా ఆస్క్ దిశా 2.0 వర్చువల్ అసిస్టెంట్‌ను యాక్సెస్ చేయవచ్చు. వాయిస్ కమాండ్ల ద్వారానే మీకు కావాల్సిన సమాచారం అందిస్తుంది. హిందీ, ఇంగ్లీష్, గుజరాతీ వంటి భాషల్లో ఈ వాయిస్ కమాండ్ పని చేస్తోంది. పాస్‌వర్డ్ లేకుండానే ఓటీపీ ద్వారానే టికెట్ పొందవచ్చు. క్యాన్సిలేషన్ లేదా ఫెయిల్ ట్రాన్సాక్షన్లు జరిగితే క్విక్ రీఫండ్ పొందేందుకు ఈ ఏఐ చాట్‌బాట్ సాయపడుతుంది. వేగవంతమైన టికెట్ బుకింగ్ సేవల కోసం ఈ కొత్త సాంకేతికతను అందుబాటులోకి తెచ్చినట్లు ఐఆర్‌సీటీసీ తెలిపింది.మీ ఎలక్ట్రానిక్ డివైజ్ బ్రౌజర్‌లో ఆస్క్ దిశా 2.0 అని టైప్ చేయాలి. ఆ వెంటనే మీకు ఓ లింక్ ఓపెన్ అవుతుంది. దానిపై క్లిక్ చేస్తే టికెట్ బుకింగ్ స్క్రీన్ కనిపిస్తుంది. దాని సాయంతో ట్రైన్ టికెట్ బుకింగ్ చేసుకోవచ్చు. కింద సర్చ్ బార్, వాయిస్ కమాండ్స్ ఆప్షన్లు ఉంటాయి. మైక్ ఐకాన్ కనిపిస్తుంది. అక్కడే సెర్చ్ బార్‌లోనే వాయిస్ ఉంటుంది. ఇంకా కిందకు వెళ్తే రీఫండ్ స్టేటస్, క్యాన్సిల్ టికెట్, బుకింగ్ హిస్టరీ, పీఎన్‌ఆర్ స్టేటస్ వంటి చాలా ఆప్షన్లు చూపిస్తుంది. ఒక్క క్లిక్ తో ఈ ఆప్షన్లు యాక్సెస్ చేయవచ్చు.మీరు రీఫండ్ స్టేటస్ చెక్ చేయాలనుకుంటున్నారు అనుకుందాం. అప్పుడు ఆ బటన్‌పై క్లిక్ చేస్తే స్క్రీన్‌పై మూడు ఆప్షన్లు వస్తాయి. టికెట్ క్యాన్సిలేషన్, టికెట్ డిపాజిట్ రిసిప్ట్, ఫెయిల్డ్ ట్రాన్సాక్షన్ వంటివి ఉంటాయి. వీటిలో ఒక దాన్ని ఎంచుకుంటే పీఎన్‌ఆర్ నంబర్ అడుగుతుంది. ఆ పీఎన్‌ఆర్ నంబర్ ఎంటర్ చేసినట్లయితే క్షణాల్లో స్క్రీన్‌పై రీఫండ్ స్టేటస్ కనిపిస్తుంది. ఇలా ఇతర ఆప్షన్లను ఉపయోగించుకోవచ్చు. లేదా మైక్ ద్వారా వాయిస్ కమాండ్స్ ద్వారానే ఆయా ఆప్షన్ల ద్వారా స్టేటస్ తెలుసుకోవచ్చు. ఈ కొత్త ఏఐ చాట్‌బాట్ రైల్వే ప్రయాణికుల సమయాన్ని మరింత ఆదా చేస్తుందని చెప్పవచ్చు.

# బ్యాంకింగ్ టెన్షన్‌కి గుడ్‌బై



**న్యూఢిల్లీ-నవభూమి:**బ్యాంక్ ఖాతాదారులకు కెనరా బ్యాంక్ అదిరిపోయే శుభవార్త చెప్పింది. ఇకపై సేవింగ్స్ బ్యాంక్ ఖాతాల్లో కనీస సగటు బ్యాలెన్స్ నిబంధనను పాటించాల్సిన అవసరం లేదని ప్రకటించింది. ఈ నిర్ణయం ద్వారా కోట్లాది మంది కస్టమర్లకు భారీ ఊరట లభించనుంది, ముఖ్యంగా మినిమమ్ బ్యాలెన్స్ లేకపోవడం వల్ల పడే పెనాల్టీల భారం నుంచి విముక్తి లభిస్తుంది. ఈ నూతన విధానం జూన్ 1, 2025 (అంటే ఈ రోజు) నుంచే అమల్లోకి వస్తుంది. సాధారణంగా, బ్యాంక్ కస్టమర్లు తమ సేవింగ్స్ ఖాతాల్లో ఒక నిర్దిష్ట మొత్తం మినిమం బ్యాలెన్స్ నిర్వహించాల్సి ఉంటుంది. ఒకవేళ ఆ బ్యాలెన్స్ లేకపోతే, బ్యాంకులు పెనాల్టీలు వసూలు చేస్తాయి.కెనరా బ్యాంక్ విషయంలో ఇదివరకు.. పట్టణ, మెట్రో బ్రాంచ్‌లలో రూ. 2,000, సెమీ-అర్బన్ బ్రాంచ్‌లలో రూ. 1,000, గ్రామీణ బ్రాంచ్‌లలో రూ. 500 మినిమం బ్యాలెన్స్ ఉండాలని రూల్ ఉండేది. ఈ బ్యాలెన్స్ లేకపోతే నెలకు రూ. 25 నుంచి రూ. 45 వరకు ఛార్జీలు పడేవి. "జూన్ 1, 2025 నుండి, ఏ కెనరా బ్యాంక్ సేవింగ్స్ ఖాతాదారుడికి కూడా తమ ఖాతాలో కనీస బ్యాలెన్స్ నిర్వహించనందుకు ఎలాంటి జరిమానా ఉండదు. ఇది కస్టమర్లందరికీ అసలైన జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ ఖాతాలను అందించే దిశగా ఒక మార్పును సూచిస్తుంది" అని బ్యాంక్ పత్రికా ప్రకటనలో పేర్కొంది.ఈ నిర్ణయం రెగ్యులర్ సేవింగ్స్ ఖాతాదారులు, సాలరీ ఖాతాదారులు, అలాగే ఎన్నారై సేవింగ్స్ అకౌంట్ హోల్డర్లు అందరికీ వర్తిస్తుంది. అంటే, కెనరా బ్యాంక్‌లో ఏ రకం సేవింగ్స్ ఖాతా ఉన్నా, మినిమమ్ బ్యాలెన్స్ లేదని పెనాల్టీలు పడవు. ఇది వినియోగదారులకు తీపికబురేనని చెప్పొచ్చు. ముఖ్యంగా తక్కువ ఆదాయ వర్గాల వారికి, చిన్న వ్యాపారులకు, ఇంకా ఖాతాలో తక్కువ బ్యాలెన్స్ ఉండే వారికి ఇది ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.

ఇక్కడ ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే, దేశంలోని అతిపెద్ద బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇప్పటికే 2020 నుంచే తమ అన్ని సేవింగ్స్ ఖాతాల్లో మినిమం బ్యాలెన్స్ నిర్వహించాల్సిన అవసరాన్ని తొలగించింది. ఇప్పుడు కెనరా బ్యాంక్ కూడా అదే బాటలో నడవడంతో ఇతర ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులపై కూడా ఈ దిశగా ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది.యావరేజ్ మినిమం బ్యాలెన్స్ నుంచి ఊరటనిచ్చిన కెనరా బ్యాంక్, సేవింగ్స్ ఖాతాలపై 2.7 శాతం నుంచి గరిష్టంగా 4 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తోంది. ఈ రేట్లు మే 19, 2025 నుండి అమల్లో ఉన్నాయి. బ్యాలెన్స్ ఆధారంగా వడ్డీ రేట్లు ఇలా ఉన్నాయి.

## జూన్‌లో వచ్చే ఆర్థిక మార్పులివే..




**న్యూఢిల్లీ-నవభూమి:**జూన్‌లో పీఎఫ్, క్రెడిట్ కార్డులు, ఆధార్ అప్‌డేట్, ట్యాక్స్ చెల్లింపు వంటి ఆర్థిక విధానాల్లో కీలక మార్పులు అమలులోకి రానున్నాయి.క్రెడిట్ కార్డుల లాంజ్ యాక్సెస్ నిబంధనలు, క్లెయిమ్ ప్రక్రియ, ఆధార్ అప్‌డేట్ గడువు, అడ్వాన్స్ ట్యాక్స్ వంటి మార్పులు ప్రధానంగా ఉంటాయి.జూన్‌లో ఫైనాన్షియల్ మార్కెట్లో పలు మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) సొమ్ము ఉపసంహరణ, ఆధార్ ఉచిత అప్‌డేట్స్, క్రెడిట్ కార్డు విధానాలు సహా మరికొన్నింటిలోనూ మార్పులు చేర్పులు అమల్లోకి రానున్నాయి. అవేమిటంటే..

క్రెడిట్ కార్డులు:క్రెడిట్ కార్డుల ద్వారా విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లలోని లాంజ్ సదుపాయాల్ని వినియోగించుకునే విధానాలు ఈ నెల నుంచి మారనున్నాయి.హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్: టాటా న్యూ ఇన్ఫినిటీ, టాటా న్యూ ప్లస్ క్రెడిట్ కార్డు వినియోగదారులు విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లలో లాంజ్ (విశ్రమించే చోటు) సదుపాయాల్ని వినియోగించుకునే విధానంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మార్పులు చేసింది. ఇక నుంచి ఇలా వెళ్లి అలా కార్డు స్వైప్ చేసి లాంజ్ సదుపాయాలు ఉపయోగించుకోవడం కుదరదు.తమ క్రెడిట్ కార్డు ద్వారా గత మూడు నెలల్లో చేసిన ఖర్చుల ఆధారంగా బ్యాంకులు ఇక వోచర్లు ఇస్తాయి. ఆ వోచర్ల ఆధారంగానే ఈ లాంజ్‌ల్లో ప్రవేశం లభిస్తుంది. క్రెడిట్ కార్డుల వినియోగాన్ని పెంచడంతో పాటు ప్రయోజనాల్ని క్రమబద్దం చేసేందుకు ఈ నెల 10 నుంచి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఈ విధానం అమలు చేయనుంది.యాక్సిస్ బ్యాంక్: యాక్సిస్ బ్యాంక్ ఈ నెల 20 నుంచి తన రివార్డ్ క్రెడిట్ కార్డుపై రివార్డులు, ఫీజు మినహాయింపు విధానంలో మార్పులు చేస్తోంది. ఈ కార్డులపై ఇక ఈ ప్రయోజనాలను వివిధ (రెంట్, వ్యాలెట్, ఇంధన ఖర్చులు వంటివి) ఖర్చుల ఆధారంగా నిర్ణయిస్తారు. ఇప్పటి వరకు వీటిని నాలుగు అంకెల మర్చంట్ కోడ్స్ ఆధారంగా నిర్ణయించేవారు.కోటక్ మహీంద్రా బ్యాంక్: ఈ నెల 1 నుంచే కోటక్ మహీంద్రా బ్యాంక్ తన క్రెడిట్ కార్డుల ఫీజు విధి విధానాలను సవరించింది. స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ పాటించడంలో వైఫల్యం, డైనమిక్ కరెన్సీ కన్వర్షన్ (ఇతర దేశాల్లో ప్రయాణించేటప్పుడు కార్డు ద్వారా మన దేశ కరెన్సీలోనే చెల్లించడం), కరెంట్, డీటీహెచ్, గ్యాస్ వంటి యుటిలిటీ బిల్లుల చెల్లింపులు, విద్యకు సంబంధించి చేసే లావాదేవీల చెల్లింపులు, వ్యాలెట్ టాప్ అప్స్, పెట్రోల్, డీజిల్ చెల్లింపులు, నైపుణ్యాల ఆధారిత ఆన్‌లైన్ గేమ్స్ కోసం చేసే చెల్లింపులకు సవరించిన ఈ ఫీజు విధానం వర్తిస్తుంది. దీనికి తోడు కనీస బాకీ మొత్తాన్ని (ఎంఏడీ) లెక్కించే విధానాన్నీ బ్యాంక్ మార్చివేసింది.

**టీడీఎస్ సర్టిఫికెట్**

మీరు ఉద్యోగి అయితే ఈ నెల 15లోగా మీరు పని చేస్తున్న ఆఫీస్ నుంచి ఫారమ్-16, ఫారమ్-16ఏతో పాటు టీడీఎస్ సర్టిఫికెట్ తీసుకోవాలి. తప్పులు లేకుండా ఐటీ రిటర్న్ ఫైల్ చేసేందుకు ఇవి తప్పనిసరి అనే విషయం మర్చిపోకూడదు.

ఆధార్ అప్‌డేట్


ఆధార్ వివరాల ఉచిత అప్‌డేట్ గడువు కూడా ఈ నెల 14తో ముగుస్తోంది. మై ఆధార్ పోర్టల్ ద్వారా ఈ అప్‌డేట్ పూర్తి చేసుకోవాలి. ఆ తర్వాత ఆఫ్‌లైన్‌లో ఆధార్ కేంద్రాల వద్ద అప్‌డేట్ చేయించుకోవాలంటే ఫీజు చెల్లించక తప్పదు.

**అడ్వాన్స్ ట్యాక్స్ చెల్లింపు**

అడ్వాన్స్ ట్యాక్స్ తొలి కిస్తీని కూడా ఈ నెల 15లోగా చెల్లించాలి. జీతంతో పాటు డిపాజిట్లపై వడ్డీ, అద్దెలు, మూలధన లాభాలు ఉండి టీడీఎస్, టీసీఎస్ పోను రూ.10,000 లేదా అంతకంటే ఎక్కువ ఆదాయ పన్ను చెల్లించాల్సిన వ్యక్తులకు ఇది వర్తిస్తుంది. మొత్తం చెల్లించాల్సిన ఆదాయ పన్నులో తొలి కిస్తీ కింద 15 శాతం అడ్వాన్స్ ట్యాక్స్‌గా చెల్లించాలి. ఈ ట్యాక్స్ చెల్లించకపోయినా, ఆలస్యం చేసినా నెలకు ఒక శాతం చొప్పున జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

## కెనరా బ్యాంక్ పొదుపు ఖాతాలకు మినిమం బ్యాలెన్స్ రుసుం రద్దు


**బెంగళూరు-నవభూమి:** ప్రభుత్వ రంగానికి చెందిన కెనరా బ్యాంక్ కీలక నిర్ణయం తీసుకుంది. పొదుపు ఖాతాలు, శాలరీ అకౌంట్లు, ఎన్‌ఆర్‌ఐ సేవింగ్స్ అకౌంట్లకు మినిమం బ్యాలెన్స్ చార్జీని రద్దు చేస్తున్నట్లు, జూన్ ఒకటి నుంచి ఇది అమలులోకి వస్తుందని బ్యాంక్ తెలిపింది. దీంతో బ్యాంక్ ఖాతాదారులు తమ సేవింగ్స్ అకౌంట్లో కనీస నగదును నిర్వహించకపోయినప్పటికీ ఎలాంటి జరిమానా లేదా రుసుము చెల్లించాల్సిన అవసరం ఉండదని కెనరా బ్యాంక్ స్పష్టం చేసింది. ఇంతక్రితం బ్యాంక్ ఖాతాదారులు తమ పొదుపు ఖాతాల్లో కనీస నిల్వను ఉంచాల్సి వచ్చేది. ఖాతాలోని కనీస నిల్వ నెల రోజుల సగటు బ్యాంక్ నిర్దేశిత పరిమితి కంటే తగ్గితే పెనాల్టీ చెల్లించాల్సి వచ్చేది.




# ఓటీటీలోకి సమంత హారర్ థ్రిల్లర్ 'శుభం'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!

త్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై అగ్ర నటి సమంత నిర్మాతగా వ్యవహారించిన తొలి చిత్రం 'శుభం'. హర్షిత్ మల్గిరెడ్డి, శ్రీయ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య పాత్రలు పోషించగా.. సినిమా బండి ఫేం ప్రవీణ్ కండ్రేగుల ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. మే09న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం హారర్ థ్రిల్లర్ జానర్‌లో వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమా తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో ఈ చిత్రం జూన్ 13 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. భీమిలీ(భీమునిపట్నం)కి చెందిన శ్రీను (హర్షిత్ మల్గిరెడ్డి) కేబుల్ టీవీ నెట్‌వర్క్‌ను నడుపుతూ తన స్నేహితుల(గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరి)తో సరదాగా గడుపుతుంటాడు. ఈ క్రమంలోనే అతడికి డిష్ కుమార్ (వంశీధర్ గౌడ్) రూపంలో వ్యాపార పోటీ ఎదురవుతుంది. ఈలోగా బ్యాంక్‌లో పనిచేసే శ్రీవల్లి (శ్రియ కొంతం)తో శ్రీను పెళ్లి జరుగుతుంది. అయితే పెళ్లయిన అనంతరం కొత్త జీవితం మొదలుపెట్టిన శ్రీనుకు తొలి రాత్రే వింత అనుభవం ఎదురవుతుంది. టీవీలో 'జన్మ జన్మాల బంధం' సీరియల్ చూస్తున్నప్పుడు అతని భార్య శ్రీవల్లి వింతగా ప్రవర్తించడం మొదలుపెడుతుంది. శ్రీను స్నేహితుల భార్యలకూ ఇదే పరిస్థితి ఎదురవుతుంది. రాత్రి 9 గంటలవగానే ఆత్మలు ఆవహించినట్టుగా ప్రవర్తిస్తూ, సీరియల్ ఆపేస్తే భర్తలపై దాడులకు దిగుతారు. సీరియల్ అయిపోయాక మళ్ళీ మామూలైపోతారు.





# ట్రోలర్స్‌కు సారా సమాధానమిదే

బాలీవుడ్ స్టార్ హారీఓయిన్ సారా అలీ ఖాన్ తన సినిమాలతో పాటు వ్యక్తిగత విషయాలతోనూ తరచూ వార్తల్లో నిలుస్తూనే ఉంటుంది. బాలీవుడ్ ప్రముఖ నటులు సైఫ్ అలీ ఖాన్, అమృతా సింగ్ ల కుమార్తె నే సారా. తండ్రి ముస్లిం, తల్లి సిక్కు. తల్లిదండ్రులు వేర్వేరు మతాలకు చెందినవారు అయినప్పటికీ, సారా తనకు నచ్చినట్లు లైఫ్ లీడ్ చేస్తోంది. కొన్నిసార్లు ఆమె కేదార్‌నాథ్ ఆలయానికి వెళ్లి శివుడికి పూజలు చేస్తుంటుంది. మరికొన్నిసార్లు ప్రార్థనలు చేయడానికి దర్గాకు వెళుతుంది. ఇక పలు సార్లు గురుద్వారాలోనూ కనిపించింది సారా. దీంతో చాలా మంది ఆమెను చాలాసార్లు ట్రోల్ చేశారు. తాజాగా ఇదే విషయంపై స్పందించిందామె. ముస్లిం అయినప్పటికీ, హిందూ మత స్థలానికి వెళ్లి ప్రార్థనలు చేసినందుకు వచ్చే విమర్శలను ఎలా ఎదుర్కొంటున్నవని సారాను అడిగారు. దీనికి ఆమె మాట్లాడుతూ.. 'మొదట్లో నాకు దాని గురించి ఏమీ అర్థం కాలేదు. కానీ ఒక సందర్భంలో ' నేను ఎవరు?' అని అమ్మను అడగాను. దానికి అమ్మ 'నేను ముందు భారతీయురాలినని, ఆ తర్వాతే ఏదైనా అని సమాధానం ఇచ్చింది"మన దేశం లౌకికమైనది. ఈ భావనలన్నీ, ఈ సరిహద్దులన్నీ వ్యక్తులు సృష్టించినవే. కాబట్టి నేను వారిని అనుసరించను. నేను అలాంటి వాటికి ప్రాధన్యం కూడ ఇవ్వను. ప్రజల ఆలోచనలను మార్చడానికి ప్రయత్నించడం అవివేకం. నేను దాని గురించి మాట్లాడకపోవడానికే ఇష్టపడతాను' అని సారా చెప్పుకొచ్చింది.

# కల్పిక, పబ్ మేనేజ్మెంట్ మధ్య లొల్లి.. పోలీసులు ఏమన్నారంటే?



టాలీవుడ్ నటి కల్పిక రీసెంట్ గా వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. కల్పిక ఇటీవల తన పుట్టినరోజు సందర్భంగా తన ఫ్రెండ్స్ తో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ప్రిజం పబ్ కు వెళ్లగా.. అక్కడ నిర్వాహకులకు, ఆమెకు మధ్య గొడవ జరిగింది. అందుకు సంబంధించిన వీడియోను ఆమెనే స్వయంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. కల్పిక పోస్ట్ చేసిన వీడియో ప్రకారం, తన స్నేహితులతో కలిసి పుట్టినరోజు వేడుకలకు గాను ప్రిజం పబ్ కు వెళ్ళింది. అక్కడ బర్త్ డే కేక్ ను తీసుకురావడం గురించి పబ్ సిబ్బంది, కల్పిక మధ్య వాగ్వాదం జరిగింది. ఆ వీడియోను పోస్ట్ చేసి.. పబ్బ సిబ్బంది తనతో దురుసుగా ప్రవర్తించారని, బుతాలు తిట్టారని ఆమె ఆరోపించింది. ఆ సినిమా కోసం ఫీట్లు ఆ సమయంలో తనను డ్రగ్గిస్ట్ అంటూ అవమానించారని ఆరోపణలు చేసింది కల్పిక. తన గౌరవం దెబ్బతిందని, మానసికంగా సైతం వేదన చెందినట్టు సోషల్ మీడియాలో తెలిపింది. ఆ తర్వాత పబ్ మేనేజ్మెంట్ పై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పిన కల్పిక.. వాళ్లు కూడా అలాగే ప్రవర్తించారని కల్పిక ఆరోపించింది. కానీ పోలీసులు మాత్రం తాము కల్పిక నుంచి ఫిర్యాదు అందుకున్నట్లు, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తానికి కల్పిక, పబ్ మేనేజ్మెంట్ మధ్య ఘర్షణ మాత్రం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఒక్కొక్కరు ఒక్కోలా రెస్పాండ్ అవుతున్నారు. జోరుగా ఆ విషయం కోసం డిస్కస్ చేసుకుంటున్నారు. 2009లో తన యాక్టింగ్ కెరీర్ ను స్టార్ట్ చేసింది. రామ్ చరణ్ ఆరెంజ్ సినిమాలో జెనీలియా స్నేహితురాలిగా నటించి ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చిన అమ్మడు.. ఆ తర్వాత వరుస మూవీ ఛాన్సులు అందుకుని సత్తా చాటింది. ఇప్పటి వరకు ఎన్నో తెలుగు సినిమాల్లో నటించి మెప్పించింది కల్పిక. జులాయి, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, సారొచ్చారు, పడి పడి లేచే మనసు, హిట్ ఫస్ట్ కేస్, యశోద వంటి వివిధ సినిమాల్లో కనిపించింది. కొద్ది రోజులుగా ఆమెకు అవకాశాలు మాత్రం తగ్గాయి. అడపాదడపా సినిమాల్లో మాత్రమే యాక్ట్ చేస్తోంది. ఇప్పుడు పబ్ తో జరిగిన గొడవతో వార్తల్లో నిలిచింది.

# అఖిల్ 'లెనిన్'లో అనన్య పాండే స్పెషల్ సాంగ్?



టాలీవుడ్ యువ హీరో అక్కినేని వారసుడు అఖిల్ తన కెరీర్‌లో ఒక్క బ్లాక్‌బస్టర్ హిట్ అయిన కొట్టాలని ఎంతగానో ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. గత చిత్రం 'ఏజెంట్' ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో, తన తదుపరి సినిమాల విషయంలో అఖిల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాడు. ఈ క్రమంలోనే ఆయన ఒక కొత్త దర్శకుడితో సినిమా చేస్తున్నాడు. అఖిల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ తాజా చిత్రం పేరు 'లెనిన్'. ఈ సినిమాకు మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తుండగా, అఖిల్ సొంత నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్‌తో పాటు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై అక్కినేని నాగార్జున, నాగ వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే నుంచి టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేయగా.. రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ గ్లింప్స్ ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ సినిమాలో ఒక స్పెషల్ సాంగ్ ఉండగా.. ఆ సాంగ్‌ని బాలీవుడ్ నటి అనన్య పాండేతో చేయిస్తే బాగుంటుందని చిత్రబృందం అనుకుంటున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటిస్తుండగా, ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు.

# ఆంధ్రా కింగ్‌తో రఫ్ఫాడించే ప్లాన్..?



ఉస్తాద్ రామ్ మహేష్ కాంబినేషన్ లో వస్తున్న ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా రిలీజ్ కు రెడీ అవుతుంది. ఈమధ్యనే వచ్చిన టీజర్ ఇంప్రెస్ చేయగా రామ్ ఎనర్జీ సినిమాతో పక్కా సూపర్ హిట్ కొట్టేస్తాం అన్నట్టుగా ఉంది. రామ్ డబుల్ ఇస్మార్ట్ తర్వాత పూర్తిగా చేంజ్ ఓవర్ అయ్యి చేస్తున్న సినిమా ఆంధ్రా కింగ్ తాలూకా. టైటిల్ కూడా బాగా బజ్ క్రియేట్ అయ్యేలా చేసింది. ఈ సినిమాలో హీరోయిన్ గా భాగ్య శ్రీ బోర్స్ నటిస్తుంది. ఒక్క హిట్టు కూడా పడకుండానే భాగ్య శ్రీకి అప్పుడే సూపర్ ఫ్యాన్ బేస్ ఏర్పడింది. ఆ సినిమా కోసం ఫీట్లు రామ్, భాగ్య శ్రీ లవ్ స్టోరీ ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలోనే హైలెట్ అయ్యే అంశాల్లో ఒకటని అంటున్నారు. భాగ్య శ్రీ కూడా ఈ సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకుంది. ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో కన్నడ స్టార్ ఉపేంద్ర కూడా నటిస్తున్నాడు. తెలుగులో ఉపేంద్ర నటించే సినిమాలకు ప్రత్యేకమైన క్రేజ్ ఉంటుంది. ఆయన ఎలాంటి సినిమా చేసిన ఆడియన్స్ లో ఒక ఇంట్రెస్ట్ క్రియేట్ అవుతుంది. ఉపేంద్ర తెలుగులో సన్నా సత్యమూర్తి తర్వాత చేస్తున్న సినిమా ఈ ఆంధ్రా కింగ్ తాలూకా. ఐతే ఈ సినిమాలో హీరో క్యారెక్టర్ అదిరిపోయేలా వచ్చిందని టాక్. సినిమా తప్పకుండా రఫ్ఫాడించేలా ఉంటుందని అంటున్నారు. రామ్ ఫ్యాన్స్ కోరుకునే ఎనర్జిటిక్ హిట్ బొమ్మగా ఆంధ్రా కింగ్ తాలూకా అవుతుందని అంటున్నారు. యూత్ ఫుల్ స్టోరీ విత్ లవ్ మిక్స్ చేసి యాక్షన్ ని కూడా దట్టించి వదులుతున్నారట. సో మహేష్ పి ఈసారి రామ్ ఫ్యాన్స్ కి ఫుల్ మీల్స్ పెట్టేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది. రామ్ కూడా ఈ సినిమా అవుట్ పుట్ మీద సూపర్ హ్యాపీగా ఉన్నట్టు తెలుస్తుంది. రాం ఈ సినిమా కోసం పూర్తిస్థాయి మేకోవర్ అయ్యాడు. యంగ్ లుక్ లో రామ్ పదేళ్లు వెనక్కి వెళ్లాడని చెబితే అతిశయోక్తి కాదన్నట్టుగా ఉంటుందట. మరి రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా ఆంధ్రా తెలంగాణా ప్రేక్షకులను ఏమేరకు మెప్పిస్తుందో చూడాలి. రామ్ లాంటి ఎనర్జీ ఉన్న హీరోకి హిట్లు పడితేనే ఇంకా మంచి మంచి స్టోరీస్ చేసే ఛాన్స్ ఉంటుంది. ఆంధ్రా కింగ్ రామ్ కి కొత్త జోష్ ఇస్తుందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు.

# బాలయ్యతో ఈసారి పాన్ ఇండియా మాస్ బొమ్మ..?



టాలీవుడ్‌లో మాస్ సినిమాకు కేరాఫ్ అడ్రస్ అంటే అది నందమూరి నట సింహం బాలకృష్ణ మాత్రమే. తొడకొట్టి బాక్సాఫీస్ ని షేక్ చేసిన రికార్డుల హిస్టరీ ఆయన సొంతం. అలాంటి బాలయ్య ఈమధ్య కొన్ని వెరైటీ కథలతో ఫ్యాన్స్ ని అలరిస్తున్నాడు. టాక్ షో హోస్ట్ గా చేసి తనలోని డిఫరెంట్ యాంగిల్‌ని చూపిస్తూ అలరిస్తున్నారు. బాలకృష్ణ లో ఈ ఫన్ యాంగిల్ ని చూసి ఫ్యాన్స్ మాత్రమే కాదు కామన్ ఆడియన్స్ కూడా సూపర్ అనేస్తున్నారు. అన్ స్టాపబుల్ గా బాలయ్య ఇదే ఫాం కొనసాగించాలని కోరుతున్నారు. ప్రస్తుతం బాలకృష్ణ అఖండ 2 తాండవం సినిమా చేస్తున్నారు. ఆ సినిమా పూర్తి చేసిన వెంటనే నెక్స్ట్ గోపీచంద్ మలినేనితో సినిమా చేయనున్నారు. ఆల్రెడీ గోపీతో వీర సింహా రెడ్డి సినిమా తీసి హిట్ కొట్టారు బాలయ్య. ఐతే ఈసారి మాస్ డైరెక్టర్ తో పాన్ ఇండియా సినిమా చేసే ప్లానింగ్ లో ఉన్నాడని టాక్. ఈమధ్యనే సన్నీ డియోల్ తో జాత్ అనే సినిమా చేసి హిట్ అందుకున్నాడు గోపీచంద్ మలినేని. బాలీవుడ్ లో సన్నీని మాస్ ఎలివేషన్స్ లో చూపించి ఔరా అనిపించాడు గోపీచంద్. అందుకే బాలీవుడ్ ఆడియన్స్ కూడా గోపీచంద్ నెక్స్ట్ సినిమా మీద ఒక కన్నేసి ఉంచారు. బాలయ్యతో గోపీచంద్ చేసే సినిమా కూడా పాన్ ఇండియా అప్పీల్‌తో తెరకెక్కించే ప్లాన్ లో ఉన్నారని తెలుస్తుంది. బాలకృష్ణ నేషనల్ లెవెల్‌లో మాస్ సినిమా తీస్తే ఆ హంగామా ఓ రేంజ్‌లో ఉంటుంది. ఎలాగు జాత్‌తో బాలీవుడ్ ఆడియన్స్‌కి గోపీచంద్ పరిచయమయ్యాడు కాబట్టి అతని డైరెక్షన్ లో వస్తున్న సినిమాగా ఈ ప్రాజెక్ట్ కి మంచి హై వస్తుంది. అఖండ 2 ని కూడా పాన్ ఇండియా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. సో బాలయ్య కూడా మిగతా స్టార్స్‌లా తన పాన్ ఇండియా ప్లానింగ్‌లో ఉన్నారనిపిస్తుంది. గోపీచంద్ సినిమా మాత్రం క్లిక్ అయితే బాలీవుడ్ లో కూడా బాలయ్యకి మంచి మాస్ ఫ్యాన్ బేస్ ఏర్పడే ఛాన్స్ ఉంటుంది. మరి గోపీచంద్ సినిమా ఎప్పుడు మొదలవుతుంది ఆ సినిమా ఎప్పుడు పాన్ ఇండియా రిలీజ్ అవుతుంది అన్నది వేచి చూడాలి.

# నిత్య బృందానికి రజతం



**గుమి-నవభూమి:** ప్రతిష్ఠాత్మక ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిపలో తెలుగమ్మాయి నిత్య గంధె రజత పతకంతో మురిసింది. అయితే మరో తెలుగు అథ్లెట్ జ్యోతి యర్రాజి 200 మీటర్ల పరుగులో నిరాశ పరిచింది. ఇక..శనివారం చివరి రోజు భారత్ 3 రజతాలు, 3 కాంస్యాలతో మొత్తం ఆరు పతకాలు సొంతం చేసుకుంది. మహిళల 4.100 మీటర్ల రిలేలో హైదరాబాద్‌కు చెందిన నిత్య గంధె, అభినయ, స్నేహ, సర్బాని నందతో కూడిన భారత జట్టు 43.86 సెకన్ల టైమింగ్‌తో రేస్‌ను పూర్తి చేసి రజత పతకం కైవసం చేసుకుంది. మహిళల 200 మీటర్ల పరుగు ఫైనల్లో జ్యోతి యర్రాజి 23.47 సెకన్ల టైమింగ్‌తో ఐదో స్థానంతో సరిపెట్టుకుంది. చాంపియన్‌షిపలో ఇంతకుముందు మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో జ్యోతి స్వర్ణ పతకం గెలిచిన సంగతి తెలిసిందే. అయితే 200 మీటర్ల లోనూ పోటీపడిన నిత్య 23.90 సెకన్లతో రేస్‌ను ముగించి ఏడో స్థానంలో నిలిచింది. మహిళల ఐదు వేల మీటర్ల పరుగులో పారుల్ చౌధురి 15 నిమిషాల 15.53 సెకన్ల టైమింగ్‌తో రజత పతకం చేజిక్కించుకుంది. ఇప్పటికే 3వేల మీటర్ల స్టీపుల్ చేజ్‌లోనూ పారుల్ రజతం నెగ్గింది. పురుషుల 200 మీటర్ల పరుగులో అనిమేష్, మహిళల 800 మీటర్ల రేసులో పూజ, మహిళల 400 మీటర్ల హర్డిల్స్‌లో విద్య రామ్‌రాజ్ కాంస్య పతకాలను భారత్ ఖాతాలో చేర్చా రు. జావెలిన్ త్రోలో సచిన్ యాదవ్ 85.16 మీటర్ల దూరంతో రజత పతకం సాధించాడు. పాకిస్థాన్‌కు చెందిన పారిస్ ఒలింపిక్స్ చాంపియన్ అర్షద్ నదీమ్ (86.40 మీ.) స్వర్ణం నెగ్గాడు. ఇక..ఈ చాంపియన్‌షిపను భారత్ మొత్తం 24 పతకాలతో (8 స్వర్ణాలు, 10 రజతాలు, 6 కాంస్యాలు) ఓవరాల్‌గా రెండో స్థానంతో ముగించింది. 19 పసిడి, 9 రజత, 4 కాంస్యా లతో కలిపి మొత్తం 32 పతకాలతో చైనా అగ్రస్థానంలో నిలిచింది. 5 స్వర్ణ, 11 రజత, 12 కాంస్యాలతో ఓవరాల్‌గా 28 పతకాలు సాధించిన జపాన్‌కు రెండోస్థానం దక్కింది.

# కబడ్డీ సంఘంలో కోట్లు గోల్‌మాల్



**న్యూదిల్లీ-నవభూమి:** నిధుల దుర్వినియోగంపై మాజీ సంయుక్త కార్యదర్శి ఫిర్యాదు

జగదీశ్వర్ యాదవ్, శ్రీరాములుపై తీవ్ర ఆరోపణలు

హైదరాబాద్, ఆట ప్రతినిధి: తెలంగాణ కబడ్డీ సంఘంలో అలజడి! కోట్లాది రూపాయలు నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపిస్తూ అసోసియేషన్ మాజీ సంయుక్త కార్యదర్శి, జాతీయ కబడ్డీ ప్లేయర్ తోట సురేశ్ సంచలన విషయాలు వెలుగులోకి తీసుకొచ్చాడు. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్‌యాదవ్, కోశాధికారి కేబీ శ్రీరాములు గత 40 ఏండ్లుగా అక్రమాలు చేస్తున్నారని శనివారం అబిడ్స్ పోలీస్‌స్టేషన్‌లో సురేశ్ ఫిర్యాదు చేశాడు. 2020 నుంచి 2024 వరకు అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా వ్యవహరించిన సురేశ్..గత కొన్నేండ్లుగా కొనసాగుతున్న అవినీతి అక్రమాలను బహిర్గతం చేశాడు. అంతర్‌జిల్లా కబడ్డీ టోర్నీల కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు వారికి చేరకుండా జగదీశ్వర్‌యాదవ్, శ్రీరాములు దుర్వినియోగం చేశారని



# ఫైనల్‌కు ఎవరు? ఇంటికి ఎవరు?



**అహ్మదాబాద్-నవభూమి:** తాజా ఐపీఎల్ సీజన్ ముగింపు దశకు చేరింది. ఆదివారం క్వాలిఫయర్-2లో పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. గెలిచిన జట్టు ఈనెల 3న జరిగే ఫైనల్లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరును ఎదుర్కొంటుంది. ఇక, ఇరుజట్లలోనూ బ్యాటింగ్ విభాగం పటిష్టంగా కనిపిస్తుండడంతో అభిమానులు హెూరాహెూరీ పోరును ఆశిస్తున్నారు. క్వాలిఫయర్1లో ఆర్‌సీబీ చేతిలో ఓడిన పంజాబ్‌కు ఫైనల్ చేరేందుకిది రెండో అవకాశం. ఐపీఎల్‌లో పంజాబ్ 2014లో తుది పోరుకు అర్హత సాధించింది. మళ్లీ 11 ఏళ్ల తర్వాత అదే ఫీట్ సాధించి తొలిసారి కప్‌ను ముద్దాడాలనే ఆశతో ఉంది. అటు ముంబై జట్టు ఎలిమినేటర్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించి ఫైనల్ బెర్త్‌పై కన్నేసింది. ఐదుసార్లు చాంపియన్‌గా నిలిచిన ముంబై.. చివరిసారి 2020లో విజేత కాగలిగింది. లీగ్ దశలో ఈ రెండు జట్ల మధ్య జరిగిన పోరులో పంజాబే నెగ్గడంతో తాజా పోరులో హార్దిక్ సేన ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటోంది.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**